కౌముదీ పరిషత్ప్రచురణము

విజయనగరము

1953



ఈ క్రింది చిరునామాకు ప్రతులువలయువారు వ్రాయవలెను.

బ్రహ్మశ్రీ ఉప్మాక నారాయణమూర్తిగారు, బి. ఏ. వకీలు.

పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లా.

శ్రీ

మాలికా రామాయణము



షట్కవి ప్రణీతము

మూల్యము :♦: రు. 2-0-0

శ్రీ మాలికా రామాయణము

:♦: విషయసూచిక :♦:

	పుట	చరణములు.
1. బాలకాండము :- విద్వత్కవి శ్రీ ఆకుండి వేంకటశాస్త్రిగారు	1	206
2. అయోధ్యాకాండము :- సాహిత్య విద్యా ప్రవీణ, ఉభయ భాషాప్రవీణ, కవిశేఖర శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రిగారు	11	743
3. అరణ్యకాండము :- శ్రీ దేవగుప్తాపు వేంకటరమణ కవిరాజుగారు	43	438
4. కిష్కింధాకాండము :- కవితాకోవిద శ్రీ చింతలపూడి సన్యాసిరావుగారు	63	420
5. సుందరకాండము :- శ్రీ మూలా పేరన్నకవిగారు	81	228
6. యుద్ధకాండము :- ఆత్మానందకవి శ్రీ ఉప్మాక నారాయణమూర్తిగారు, బి.ఏ. ప్లీడరు.	91	1800

సూచన :- పఠనమునకు పూర్వమున గ్రంథాంతమునఁగల తప్పొప్పుల పట్టికప్రకారము గ్రంథమును సవరించుకొని పఠింపఁ బాఠకులకు మనవి.

నివేదన

మాలికారచన మాంధ్రసారస్వతమున విశిష్టస్థానమునాక్రమించినది. విద్వద్రాజశిఖామణియగు శ్రీ కృష్ణదేవరాయల యాస్థానమున గండపెండెరముంగొన్న పెద్దనార్యుఁడు 'పూవమెఱుంగులున్' అనుమాలికారూపమునఁ దెలుఁగుకవితయందలి తీయందనము నాఁటి సదస్యులకురుచిచూపినాఁడు.

ప్రాచీనపద్ధతులతో కవిత్వముచెప్పుట వెనుకబడినయీరోజులలో మరల మాలికారచనమును ప్రోత్సహించుటకోయన మాపరిషత్సభ్యులగు శ్రీమూలా పేరన్నకవిగారు సుందరకాండకథను ప్రథమమున నుత్పలమాలికయందు రచించిరి. ఏతద్రచనమును గాంచి పరిషత్సభ్యులు మిగిలినకాండములనుగూడ మాలికారూపమున రచియింపఁజేసి వాగ్దేవతయగు సరస్వతి కంకితముచేయ నుత్సహించి శ్రీ ఆకుండి వేంకటశాస్త్రిప్రభృతుల నాకార్యభారమువహింప నర్థించిరి. మాకోరికను మన్నించి విద్వత్కవి శ్రీ అకుండి వేంకటశాస్త్రిగారు బాలకాండమును, సాహిత్యవిద్యాప్రవీణ, ఉభయభాషాప్రవీణ, కవిశేఖర శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రిగారు అయోధ్యాకాండమును, శ్రీ దేవగుప్తాపు వేంకటరమణకవిరాజుగారు అరణ్యాకాండమును, కవితాకోవిద శ్రీ చింతలపూడి సన్యాసిరావుగారు కిష్కింధాకాండమును వివిధమాలికలలో రచించిరి. యుద్ధకాండమును తొలుత కవిపాదుషా శ్రీ పువ్వాడ శేషగిరిరావుగారిని రచింపనర్థించితిమి. కాని కొలదిదినములలో వారు విజయనగరస్థాంగ్లకళాశాలనుండి బందరు జాతీయకళాశాలకు వెడలుట సంభవించినందున నేర్పడిన యనవకాశమువలన నా కార్యలాభమును వారినుండిమేముపడయజాలకపోతిమి. ఆ నాఁటి నిర్ణయములప్రకారము 1951 సం॥ అక్టోబరు 7వ తేదీని శారదకు కృతిసమర్పణముఁ గావింపవలసియుండెను-అందుచేత సెప్టెం

బరు 28వ తేదీని మన్మిత్రులగు ఆత్మానందకవి శ్రీ ఉప్పాక నారా
యణమూర్తి గారికడ కేగి యుద్ధకాండమును అక్టోబరు 6వ తేదీలోపున
ననగా సుమారువారముదినములలోపున మాలికగ రచింపఁ బరిషత్ప
క్షమున మనవిచేసితిని. అప్పుడు వారికి శరీరమున స్వాస్థ్యములేకున్నను
మేము కడంగినకార్యమునందు వారికిఁగలగౌరవభావముచేత రచనకు
పక్రమించి యాశుధారగ సహస్ర చరణములనురచించిరి. కాని యం
తలో శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రిగారిశరీరారోగ్యము తప్పు
టచేత కృతిసమర్పణ మనుకొనినప్రకారము అక్టోబరు 7వ తేదీని జరు
పఁజాలకపోయితిమి. అందువలన శ్రీ నారాయణమూర్తి గారికి రచనా
విషయమున మఱికొంతవ్యవధిలభించినది. వీరు భాస్కరరామాయణ
మునందలికథ నాధారముగఁగైకొని ప్రతినాయకునిపాత్రను కడుసమ
ర్థతతోపోషించుచు మృదుమధురమగుశైలిలో పదునెనిమిదివందల
చరణముల మత్తేభవిక్రీడితవృత్తమునందు రామవిజయమును పూర్తి
చేసిరి. అంతియగాక మోక్షార్థియై, సీతారూపముననలరారుశక్తిని
సన్నిధియందిడుకొని రామచంద్రుడను పరమాత్మునిసాధింప రావ
ణుఁడు చేసినయోగమే రామరావణసంగ్రామముయొక్కపరమార్థ
మని యేతద్భావము నంతర్వాహినిపోలెనడిపించుచు వీరు కథను
నిర్వహించిరి. వీరురామరాజ్యముయొక్కవిశిష్టతను సహృదయహృద
యాహ్లాదకరముగ నిరూపించిరి-శ్రీ నారాయణమూర్తి గారు తమ కీ
రచనావిధానమునందుగల మక్కువచేత 'ఆత్మానందమాలికారామా
యణ'మనుపేర బాలకాండము మొదలు మిగిలినయైదుకాండములను
సుమారునాలుగువేలచరణములుగల మత్తేభవిక్రీడితవృత్తమున 'న'
కారప్రాసముతో ప్రత్యేకముగ నింకొకకావ్యమునురచించి యందు
రామాయణముననిబిడీకృతమగు యోగవేదాంతరహస్యములను
సూత్రప్రాయముగ సంఘటించిరి. ఈమాలికారామాయణముద్ర
ణవ్యయమునుకూడ శ్రీ నారాయణమూర్తి గారె వహించి పరిషత్స
భ్యులకృతజ్ఞతకు పాత్రులయిరి.

పాఠకమహాశయులకు ప్రత్యేకవిజ్ఞప్తి : ఇది బహుకవిప్రణీత మగుటవలనను, రచయితలొక్కొక్క రొక్కొక్కప్రదేశమం దుండుటవలనను. ముద్రాపకులకుఁగూడ పద్యగ్రంథముద్రణము నవిశేషానుభవములేకుండుటచేతను గ్రంథమునందు లేఖకముద్రాపకజనిత ప్రమాదము లసంఖ్యాకముగఁ గానవచ్చుచున్నవి. వానినన్నింటిని సంస్కరించి ముద్రించుట కవకాశములేనందున కొన్నిముఖ్యమగు సవరణలనుమాత్రమె తప్పొప్పులపట్టికయందుజేర్చితిమి. మిగిలినస్ఖాలిత్యములను గ్రంథపఠనావసరమున యథార్థముగసవరించుకొన సహృదయులగుపాఠకులకు మనవిచేయుచున్నాను. షట్కవికృతమగు నీ మాలికారామాయణమునందలి మంచినిమాత్రమెగ్రహించి పాఠకులు మమ్ములను ప్రోత్సహింతురుగాక.

మాకోరికనుమన్నించి మాలికారామాయణమునకు పీఠిక రచించిన విజయనగరస్థితసంస్కృతకళాశాలాధ్యక్షులగు శ్రీమాన్ టి.వి. నరసింహాచార్యులు, M.A.,L.T., గారికిని, తమ యమూల్యాభిప్రాయములనొసంగిన కవిశేఖర శ్రీ అడిదము రామారావుపంతులు గారికిని,ఉభయభాషాప్రవీణ శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారికిని కృతిసమర్పణసభానిర్వహణభారమువహించిన త్యాగశీలురు, శ్రీరామభక్తులు నగు శ్రీ కలగర్ల సూర్యనారాయణశ్రేష్ఠిగారికిని పరిషత్పక్షమున కృతజ్ఞతాపూర్వకాభివందనము లర్పించుచున్నాడను. పరమేశ్వరుడు వీరి కాయురారోగ్యైశ్వర్యములను కటాక్షించి రక్షించుఁగాక.

కౌముదీపరిషత్తు
విజయనగరం
తే 6–7–53 ది.

ఇట్లు,
బుధజన విధేయుడు
“ సాహిత్యకోవిద ”
క్రొవ్విడి రామం, B.A., B.L., B,E.D.
కార్యదర్శి.

పీఠిక.

శ్రీ విజయనగర మహారాజ సంస్కృత కళాశాలాధ్యక్షులు,
శ్రీమాన్ తిరుమల నరసింహాచార్యులవారు, M. A., L. T.,



"యదిక్షుణ్ణం పూర్వైరితిజహాతిరామస్య చరితంగుణైరేతైర్న ద్విర్జగతిపునరన్యో జయతికః" అని మురారి వచించియున్నాడు. రామచరితమునకట్టిగౌరవము సంస్కృతభాషయందేగాక సకలహైందవభాషలందును గలదనుటకు సుప్రసిద్ధములగు తులసీదాసరామాయణము, కంబరామాయణము మొదలగునవి నిదర్శనములు. సంస్కృతమున కవితయుద్భవించుటకే రామచరితమాధారమయ్యెను గదా. రామాయణముకంటె ప్రాచీనసంస్కృతకావ్యము మృగ్యమనినుడి.

ఆలంకారికులు కావ్యమునకు ఉత్తమనాయకునియావశ్యకతం గూర్చి యెక్కుడుగా చెప్పియున్నారు.

"కవేరల్పాపివాగ్వృత్తిః విద్వత్కర్ణావతంసతి, నాయకోయది వర్ణ్యేతలోకోత్తరగుణోత్తరః" అని భోజరాజును "ఉదారచరితనిబద్ధ ప్రతిష్ఠా" అని రుద్రభట్టును.

"గుణాలంకారచారుత్వయుక్తమప్యధికోజ్వలమ్, కావ్యమాశ్రయసమ్పత్త్యామేరుణేవామరద్రుమః" అని యుద్భటుఁడును వచించిరి.

ఇట్లే అనేకులు కావ్యమున నాయకుని ముఖ్యముగాగణించికొనినందున రామచరితమును గ్రహించియు నాయకునినిర్మాణము బహు జాగరూకతతోఁ జేయవలసియున్నది. నాయకుని నడువడిలో నేమాత్రములోపమున్నను కావ్యమునకు నికృష్టతకలుగకమానదు కావుననే "అనౌచిత్యాదృతేనాన్యద్రసభఙ్గస్యకారణమ్" అని యానందవర్ధనుఁడు ప్రవచించెను. కావున నూతనముగా నాయకునిగ్రహించిన

చోఁ దన్నిర్మాణము కష్టప్రయాసకారణము. వాల్మీకి రామాయణ
ముఁ గతినైపుణ్యముతోఁ గూర్చి సకలమానవులకు సర్వథా అబాలగో
పాలము హృదయఫలకమున ప్రతిబింబించునట్లు చేసియున్నాఁడు. వాని
యందు దేవత్వము, ఉత్తమమానవత్వము, రెండును జోడించియున్నా
డు. కావుననే రామకథ రాగులకును, విరాగులకును గూడ నుపాస్య
మయ్యెను. అట్లుచక్కఁగ మూర్తీభవించిననాయకుని తీసికొనుట తమ
కావ్యములకు రసవత్తాపాదకమని గ్రహించి యనేకులగు కవులు దాని
నే గ్రహించియున్నారు. ఇట్టిసర్వసంపత్సన్నోత్తమనాయకుని మనమా
లికారామాయణమునఁ గూడ గ్రహించుటచేత నితివృత్తమున కవుల
బాధ్యత తగ్గినది. ఇంక రసాలంకారాదులయందు తమ యసదృశనైపు
ణ్యమునుజూపి పాఠకహృదయాకర్షకముగా నీరామాయణమును వీరు
రచించిరి.

సంస్కృతములోని మహాగ్రంథమగు భారతము ఆంధ్రమున నొ
క్కనిచే రచింపఁబడలేదు, అట్లే భాగవతమును పోతనయు తచ్ఛిష్యు
లును మిత్రులును అనువదించిరి. అట్లేరామాయణమునుగూడ
భాస్కరాదులనేకులాంధ్రీకరించిరి. అతీయననే ప్రథమమాలికాప్రబం
ధమగు నీ మనరామాయణమునుగూడఁ బలువురు రచించుట బాగు
గనేయున్నది.

ఇంతకుమున్ను అనేకవిధములగు ప్రబంధములు ఆంధ్రభాష
యందు వెలసినవి కేవలపద్యములుగను, కేవలగద్యములుగను, చంపు
వులుగను, దృశ్యములుగను, శ్రవ్యములుగను, గేయములుగను, పలు
విధముల నాంధ్రమున గ్రంథములు వెలసినను, అనేకవిషయములందు
విడివిడిమాలికలుల్లసిల్లినను, మాలికాప్రబంధరూపావతారణమునకియ్య
దియే యాద్యమని చెప్పవచ్చును.

ఇంకనీగ్రంథము మృదుమధురమగు శైలిలో పద్యములు చెప్పఁ
కుతాకినంతనే యర్థముహృదయమునుస్పృశించునట్లు రచింపఁబడుట
మిగులఁగొనియాడఁదగును. కావ్యమునకు ప్రసాదముముఖ్యగుణము.

చిన్న చిన్న పదములతో చల్లనియేకపదములవలె భాసించు చిన్న చిన్న సమాస
ములతో ఆబాలగోపాలము సుప్రసిద్ధములగు సంస్కృతాంధ్రపదము
లతోఁ గూర్చబడియుంట నీప్రబంధమెంతచదివినను విసువుజనింపదు.
ఒక్కొకపట్టు భావుకులహృదయమును హత్తుకొనిపోవునట్లున్నది.
రాముఁడు కైకతో తన యరణ్యవాససందర్భమునఁ జెప్పినవాక్యము
లెంతయుఁ బాత్రోచితములైయున్నవి-

"తల్లీ! మా తండ్రియనుజ్ఞమీరను, జటాకృష్ణాజినాదుల్ త
పస్విపుంగుల్గాని కానకేగెద, సదాచార్యుండు ధర్మాత్ముఁడు, స్నే
మాంత్రంబు వచింపకున్కి హృదయంబెంతే నెతంజెందు, నయ్యో!
మా భ్రాతకు నప్రచోదితుఁడనయ్యున్ సర్వమీనేస్తు, రాజైమా తండ్రి
విధింప, నీకునుప్రియంబైయుండ, నత్యల్ప మీ భూమీరాజ్యమునిచ్చు
టెంత, నతిపంప్రం జెప్పి దూతల్ మహీస్వామికి మహాభరతేంద్రుఁడో
డుకొనరా శాసింపు, బాష్పాకులుండౌ మానాయనను నూరడింపుము"

ఇందు రామునప్రసంగమెంతమనోహరము! రామునికి తండ్రి
యేమాత్రంబువచింపకున్కి హృదయంబెంతే నెతంజెందునట. అంతియ
గాని కానకేగుట యాతనికి వెతగాదు. వారుచెప్పకపోయినను దమ్ము
నికిసమస్తైశ్వర్యములు దానెయిచ్చువాఁడట. అట్టితరి తల్లికిష్టమట,
తండ్రివిధించెనట, పితాజ్ఞయుగాక రాజైవిధించుట-అందును తాను
భరతునకీయఁబోవునదిమహారాజ్యమత్యల్పమట-"అమ్మా! నీకు సంశ
యముక్కరలేదు. రాజ్యమునువీడి యరణ్యమునకేగెదను," అని
రాముఁడెంతచక్కనియుక్తియుక్తముగా వచించెను! ఇట్లే యీరామా
యణమంతయు మనోహరశైలిలో నడిచినను కొన్నిస్థలములందు వాల్మీ
కిరామాయణములోనివాక్యములనుమనస్సునందుఉంచుకొనినట్లునుగా
నపచ్చును. "శ్రీరామేంద్రుండు కశాహతంబగుహయేంద్రంబట్టులు"
ఇయ్యది "కశయేవాహతో వాజీవసంగంతుంకృతత్వరః" అను వాల్మీకి
వాక్యమును స్మరింపజేయుచున్నది. కాని యీగ్రంథమంతయు రచన
యందు స్వతంత్రమేగాని యాంధ్రీకరణముగాని, సంస్కృతగ్రంథమునా

ధారయుగా దేవేశ్వరునిగాని, కాదు. నాలుగవది పాత్రోచితముగా కథ
సముచితముగ ప్రధానముఖ్యసంకల్పము- వర్ణనలయందు పదసమూలను
లవారి ...గాదు - కథ పాత్రోచితముగ నడిపించుట పాత్రసృష్టి
మనస్త్రైలోక్యమునకు ప్రత్యేకముగ గమనింపనగు.

........" వేల్పులార! కా.

లమెంగ పెక్కారణమ్ములను సకలమ్ములను కడుపుగిరాకయున్న మై
త్ర్యపుపదపంపజాల వినుడయ్యది వారికి జేగువయ్యె దు
ర్దముల నవారిమ్రింపగ నరత్వముగొని యిలగోసలాఖ్యదే
శమున నయోధ్యయన్నగరసత్తము నేలుచు రాజు ... ఖ్యుడై
యుపవరదశరథుడై దశరథానకిభ్రాతనాదనుండనై
మిముమనుపందలంచితి." (బాలకాండము)

కొన్నిపట్టులం జక్కసంసృతపదప్రయోగము స్ఫూర్తిదా
కర్ణకటువుగనున్నది చూడుడు.

"ఆరాకేందుముఖిన్ మృగేంద్రతనుమధ్యన్ చంద్రికాహాసినిన్
చారుస్వర్ణశరీర షట్చరణకేశిన్ చంపకఘ్రాణ జం
బీరశ్రీఫలస్తనిన్ అపరలక్ష్మిన్ జానకీదేవినిన్"

(అరణ్యకాండము)

కిష్కింధాకాండకర్తలకు సంస్కృతదీర్ఘసమాసప్రయోగమునం
గుతూహలము గానవచ్చుచున్నది.

........."జలజమిత్రపక్షోన్నతకూటకోటికాం
తారవిహారసన్మణివితానవిరాజిత మభ్రవాహినీ
సారసహారసంగ్రహణసత్వరఘూపరికల్పితాంచిత
దారనవీనమంజులసుధామధుకోశవిరాజమానపు
ష్పోత్కరహారాజభాసితసువిస్తృతసానువు, నమ్మహేంద్రమున్"

ఇందు మూడుపాదములొకే సమాసము.

సుందరకాండకర్త రసానుగుణముగురీతిని కావ్యమునడిపించి రసపోష
ణమును శ్రద్ధగనొసరించెను. రౌద్రరసానుగుణమగునీరచనం దిలకింపుడు

"రథికాశ్వహస్తిభటదుర్గమదేహంకృతోరుజస్ఫూర్తిల్లగా మాంగతి
దాక్షిణం గుపితమానసుడై పదత్రాడిఖో (గకృణ్ణాంగమర్లు లేచి"

ఇట్లు ప్రబంధమంతయు సరసముగనున్న దనుటకు సందియము లేదు.

ఇందలికథ (యితివృత్తము) మొదటియైదుకాండములందును ప్రబంధరీతినే వర్ణింపబడినది- యుద్ధకాండము మాత్రము యోగశాస్త్రమును మనమునందుంచుకొని రామకథను యోగశాస్త్రమునకును జోడింపు-కవి-తలంచి రచించుచు చమత్కారిగానున్న దనుటకు సందియము లేదు. ఈ యుద్ధకాండవిర్మాతలు వేరుగా రామాయణము ఆరుకాండములును మాలికగా నొకప్రాసమున నొకేవృత్తమున రచించియున్నారు. అట్లుపూర్వగ్రంథముగ నీమాలికారామాయణము ఏకకవిచేత రచింపబడుటకును మనకౌముదీపరిషత్తే మార్గదర్శక మనవచ్చును.

మాలికగా ప్రబంధమును నిర్మించుటలో కవులకెక్కుడు నిర్బంధము గలదనుట నిర్వివాదము. సందర్భానుసారముగా వృత్తమును మార్చుకొనుటగాని, ప్రాసమును మార్చుకొనుటగాని చేయువీలుగాక యొకేప్రాసమున నొకేవృత్తమున ప్రబంధము నడిపించుట కవుల నిరుపమానదక్షతం జాటును.

బాలాయోధ్యాయుద్ధకాండములొకేప్రాసమున నొకేవృత్తమున నారంభము మొదలంతమువరకును నడచినవి (అరణ్యకిష్కింధా కాండములుమాత్రము పీఠికాభాగమంతయు కందాదిపద్యములతో నుండి కథారంభమునుండి మాలికగా రచింపబడినవి- సుందరకాండమందలి వృత్తముత్పలమాలయేయయ్యును కథావిషయమునకు సంబంధింపతి యాద్యంతపద్యములుమాత్రము భిన్నప్రాసమున రచింపబడినవి. అయినను రామాయణకథాభాగమంతయు మాలికగనేయున్నది.

ఇందు బాలాయోధ్యకాండములను రచించిన కవులు శ్రీ ఆకుండి వేంకటశాస్త్రిగారును శ్రీ పంతుల లక్ష్మీనారాయణశాస్త్రిగారును, మా కళాశాలోపాధ్యాయులేయగుటచే వారిసంబంధమున నాకును

నిశ్చావ్యమునకును సన్నిహితసంబంధముగలదనుటకు సంతసించు చున్నాను.

కౌముదీకరిమత్తువా రిట్టిచక్కనిప్రబంధమును సిగ్గ్రింపఁజేసి ప్రచురించుటమిగులప్రశంసార్హము — ఇందలికార్యానిర్వాహకులు సర్వకాలసారస్వతమార్గసంచారులగుట నిట్టిగ్రంథములమున్ముందనేక ములనుప్రకటింతురని విశ్వసించుచున్నవాఁడను.

కాళిదాసాదిమహాకవులకావ్యములందే కొన్నిదోషములుగల వని పెద్దలయభిప్రాయమగుచుండ దోషలేశములులేనికావ్యములు దుర్లభములనుటనిక్కము "కావున నెచ్చుచో నిందను దోషలేశము లుపోడగట్టకపోవు" మద్చనకు "కేకకాకకదంబలోకాలాలిప్రతినాద సంకులము" అనునిచట 'కీ' యని దీర్ఘముండుటచింత్యము. ఇక్ష్వా దారాపుత్రి (అరణ్యకాం, కిష్కింధ) మున్నగుప్రయోగములును. ఇట్టి ప్రమాదములచ్చటచ్చటనున్నను వానినంతగామనముపరిగణింపక కావ్యమాధుర్యమునేమాస్వాదించుటయుక్తము. నిరంకుశాఃకవయ యనుసూక్తియిచటస్మరణీయము.

నామిత్రులునన్ను పీఠికవ్రాయనియమింప నే నంగీకరింపకతప్పి నదికాదు, కాని అత్యల్పకాలములో ననగా 9,10దినములలో కళా శాలాకార్యములనునిర్వహించుకొనుచు అవకాశముచూచుకొని ప్ర బంధమచ్చటచ్చటమాత్రమేచూడగల్గితిని. అందుచే విశదముగాసార స్వతవిషయములను పెక్కింటెంజర్చింపనీలుగలుగనందున సంగ్రహ ముగా నాయభిప్రాయములను తెలియపరచినందులకు ప్రతాశకులు మన్నింతురనినమ్ముచున్నాడ. శ్రీరామచంద్రునుగ్రహమున నీప్ర బంధము సహృదయహృదయాహ్లాదియై ప్రవర్తిల్లుచుఁ గళాశాలలందుఁ బాఠ్యగ్రంథముగ వెలయుగాతమని భగవానుసబ్రార్థించుచున్నవాఁ డను—— శ్రీః.

తిరుమల నరసింహాచార్యుఁడు,
10-10-1958.

Kavisekhara Sri Adidam Rama Rau Garu.

Retd. Sen, Tel, Pandit, M. R. College & Ex-Member Board of studies in telugu, Andhra university.

శ్రీరస్తు

అభిప్రాయము

ఈ మాలికా రామాయణ మాంధ్రభారతికి శోభాయనమాన మగు నూత్నాలంకారము. భాషాసేవకులగు విజయనగరస్థితకౌముదీ పరిషత్తువారు దీనినిప్రకటించినధన్యులు. దీనికర్తృత్వ మొకేవ్యక్తికిఁ జెందక పలువురకుఁజెందినదై విలసిల్లుచున్నది. ఇయ్యది, ప్రాచీనకాల మం దొకేవంశమునకుఁజెందిన యాఱుగురుకవులురచించిన 'కవుల షష్టము'ను స్మరణకుఁదెచ్చుచున్నది. దీనినిరచించిన కవులందరు నొకేవిద్యాసంస్థకుఁ జెందినసభ్యులు. ఇట్టి పరమపూతమగుగ్రంథము నాంధ్రలోకమునకు సమర్పించిన 'కౌముదీపరిషత్తు' వారెంతయు ప్రశసార్హులు.

మాలికాకవిత్వము కృష్ణయభూపాలుని కాలమునకు ముందు న్నదో లేదోగాని, యాకాలమున రచింపఁబడిన మూర్తికవియుత్పల మాలికయొకటియు, నల్లసాని పెద్దనమహాకవిరచించిన 'పూతమెఱుంగులుఁ' యను నింకొక యుత్పలమాలికయు నాంధ్రసారస్వతచరిత్రమున ప్రసిద్ధిఁగాంచి యున్నవి. ఇంక, గతశతాబ్దమున సంగీత సాహిత్యవిద్యానిధియు, విద్వత్కవివరేణ్యుఁడును నగు శ్రీశిష్టుకృష్ణ మూర్తి శాస్త్రిగారాశువుగా, గోదావరీమండలములోని జమీందారులపైఁ జెప్పిన మాలికలు జనరంజకములై ప్రసిద్ధిఁగాంచి వెలయుచున్నవి. కీ॥ శే. శ్రీగురుజాడ శ్రీరామమూర్తిపంతులుగారు తమ 'కవి జీవితములు'లో నీ మాలికలనుదాహరించియున్నారు. ఇంక నిప్పు

డట్టి మాలికరచనము గ్రంథరూపమున వెలయుట యెంతయు మోదావహము. దీనిని రచించిన యాగురుకవులు నాకుఁ బాల్యమిత్రులు. కౌముదీపరిషత్తుకార్యనిర్వాహకులసత్సంకల్పమునకు దైవానుకూల్యము సమకూరినదని సంతోషించుచున్నాను. కవులందరును కవితాకళయందుదక్షులు. దానికి వారు వారు రచించిన భాగములే ప్రత్యక్షనిదర్శనములు. ఏకాండముఁ జదివినను నయ్యది రసవత్తరమును హృదయావర్జనమునగు శైలిలో నలరి యెంతయు కర్ణపేయముగనున్నది రచనము మృదుమంజులపదఘటితమై, ద్రాక్షాపాకమున నలరుచున్నది. భక్తవత్సలుండగు శ్రీరామచంద్రుని కరుణాకటాక్షముచే నీమాలికారామాయణ మాంధ్రసీమయందెల్లెడల ప్రచారముఁగాంచి జనాదరణముఁ బొందుఁగాక యని మిక్కిలిగఁ గోరుచున్నవాఁడను.



ఉభయభాషాప్రవీణ,

శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మగారు, బాపట్ల.

శ్రీయుత కొవ్విడి రామంగారికి వందనములు.

ఆర్యా! ఆదరభావముతో మీరు పంపినమాలికారామాయణమును, నంతకంటె సమాదరభావముతో మీరు వ్రాసినయుత్తరమును నందుకొంటిని. సమకాలీననారీగౌరవమును సంభావించినందులకు మీ రెంతయుస్తుతిపాత్రులు.

మీ కౌముదీపరిషత్తువారిపూనిక సర్వోత్తమమైనది ఆంధ్రదేశమున ననేకసాహిత్యసంస్థలున్నవి, కాని యం దొక్కటియు నాచరణప్రధానమగుసంస్థ కానరాదు. అట్టియెడ మీ దర్శకత్వముననడచు నీ సంస్థలో నిట్టి యుత్తమకావ్యము నిర్మింపఁబడుట నిజముగ శ్లాఘింపఁదగినదె.

మాలికారామాయణము నాసాంతము ప్రత్యక్షరమును చదివితిని. ఆరుగురుపండితకవులచే నారుకాండములురచియింపఁజేయుట క్రొత్తవిషయము (నేఁటికాలమునకు)గాకున్నను నిర్వాహణముమాత్ర మసామాన్యముగనున్నందున నపూర్వమె.

ఇందు పాల్గొనినపండితులందఱును ప్రజ్ఞాశాలురు, ప్రతిభావంతులునని కావ్యమే చెప్పక చెప్పుచున్నది. యతిప్రాసములు, పూర్వ ఛందోలక్షణములును భావుకునకు భావావిష్కరణమున నసహజములగుప్రతిబంధకములని వాదించువారి కెక్కువపలుకుబడిగల యీ కాలమునఁగూడ దుష్కరనియమములతో, ప్రాచీనభాషలో, నిర్దుష్టముగఁ గావ్యరచనచేయుట ప్రజ్ఞావంతులపట్ల ప్రతిబంధకకార్యముగాదని యీ రామాయణకాండషట్కకర్తలగుకవులును, వారినిప్రోత్సహించిన మీరును మీ కాలంబమైనసంస్థద్వారా నిరూపణచేసినారు. ఇట్టి సదుద్యమమున నిర్లోయింకను మిమ్ముఁ బరమేశ్వరుఁడాశీర్వదించి యింకను మంచికావ్యములను మీసంస్థపక్షమున వెలువరింపఁజేయవలెనని యభిలషింతును.

ఓం నమో భగవతే శ్రీరమణాయ

శ్రీ భారతీ దేవ్యై నమః



★ సమర్పణము. ★

శ్రీరామాయణ మాలికన్ కవి-కృతి, కీర్తిపట్, తి, రసాప్రసన్నా
త్రాగిరూపప్రియమృత్త-స్ఫూర్తి లలితా,స్థామోద-సగాత్రప్రసగా
నారామాకృతిపాళికన్. పిలిచి-నీకర్పించుచున్నాము, త
ల్లీ! రామాకృతి. సన్ను-సత్సదపదన్ , శ్రీనాదవీణాస్యసన్,
ధారాసారకవిత్వపూరఘటనాధారోల్ల సద్వాఙ్మయా
కారన్; నిత్యనవీనసుందర శుచికాంతిపరిచారన్; జగత్
సారన్; ధీరకుమార భాషిత కళాసారూవ్యాఖ్యార్థ సం
స్కారవ్యంజిత భావవన్నవరసస్వాత్మన్, గుణోపేత; నే
మారాధింపఁగఁగూర్చినారమిది- రాకాబ్జాస్య! వాగ్దేవి! వి
ద్యారూపంబగు నీగళమ్మునకు నిత్య, స్తుత్య, స, త్ప్రత్యక్షరా
కారంబై ధృతసారమై, తగునలంకారంబుగాఁదాల్చి-నీ
కారుణ్యామృత పూరమంజులకటాక్షజ్యోత్స్న వెల్గింపవే

రామస్వామిచరిత్రగా- సనాతనంబూని- సీతాపతియై-
భూమిక ముందుగ భారతావనిని సంభావించినావు, మా
తా! మా భాగ్యమె భాగ్యము- ఆకృతి-విచిత్రస్థాన- ఘనాత్మకరం
బామోదోత్తర, మక్షరంబు- మధురంబౌదివ్యనామంబునా
నామాంగల్యపవిత్రభూమిగ మదిన్భావించి సేవించినా
మీమాలాకృతి, దీనిదోసములు తల్లీ! రామనామంబుతో
తామెల్లక నశియింపకున్నె? త్రిజగద్వైచిత్రి- "నామాద్యమై
భూమాంతంబగు 'రామ' రూపముగ" సంబోధించుసుత్రాంత; మా
హా! మాహాత్మ్యలమాశ్రుతుల్, స్మృతులు, వేరా, వాణి! నీకంటె-నీ
నామోపాసన- ఓముపాసన, కళానాదంబు, విజ్ఞానమున్,
నీమూలంబునగల్గె సాధకులకున్,-నీరూపు నామరూప. మా
రాముండెవ్వఁడు? శ్రీమాతెవ్వఁడు? పరబ్రహ్మస్వరూపంబవో
రామా! నీవువినా పరుల్ గలరె? ధర్మం, బర్థమున్, కామమున్,
శ్రీమోక్షంబును, నీయుపాసకులకున్ సిద్ధించు. వాగ్రూప, మీ
నామంబంతయు,- నామభక్తులకు వాఙ్మయపుణ్యముక్ గూర్చె, ఏ
నామంబుక నియమించునీప్రకృతి, నీనామంబులూహింపలే,
వో మాయామయదివ్యసుందరి! కళాజ్యోతిర్మయీ! నిశ్చలం
బై, ముక్తంబయి, సత్యమై, లలితమై, ఆనందమై, అక్షరం
బై, నామాఖ్యంబయి, ముఖ్యమై మెఱయు నీయాత్మంబ్రసాదించి-ఈ
మేమేనీవయి- నీవె మేమగుసమున్మేషంబుఁగల్గింపవే!॥

ఓమ్-తత్-సత్

ఇట్లు విన్నవించునది
కౌముదీ కవిపట్టము,

రచయితి:
సంగుల లక్ష్మీనారాయణశాస్త్రి.



శ్రీ మాలికారామాయణ బాలకాండము.

రచయిత :

పండిత ఆకుండి వేంకటశాస్త్రి,

రిటైర్డు ప్రధానాంధ్రోపన్యాసకులు,

సంస్కృత కళాశాల, విజయనగరము.

చ॥ నమదమరాళి సంస్తుతినినాదమనోజ్ఞ పదాంబుజ ద్వయుం;
డ మలిన నైజనామ మహిమాతిశయేరితభక్త కిల్బిష
క్రిముఁడు; మదీయవంశజ నిరంతర వర్ణిత స్వీయసత్కథో
త్తమ సుమగంధ పూర్ణకవితా విశదీకృత సచ్చరిత్రుఁ డా
ర్త ముని మనోవ్యథామిహిరదారణ భాస్కరమూర్తి; జానకీ
రమణుఁడు; రామచంద్రుఁడు, పరాకువహింపక కౌముదీసభా
ప్రముఖులనేలుఁగావుత; సరస్వతి మాకృతినొంద, మాలికా
ఖ్య మహితమైన రామకథ యావిధు తారక ముండుఁగాత; ము
న్నమరులోకప్పుడా సురకృతాఖిల బాధల నోర్వలేక, సం
ఘముగఁ బ్రయాణమై కమలగర్భుని మున్నిడుకొంచు నేఁగి శ్రీ
కమల పదంబులొత్తఁగ సుఖమ్మునఁ జిల్వలరేని సెజ్జపై
ని ముదమిూఱ, యోగమయ నిద్రవహించి మహోదయుఁ జగం
బు మనుచు విష్ణునిం, బరమపూరుషుఁ జేరి నమస్కరించి, దే
వ! ముని మనోవిహార! హరవర్ణిత! తావక సత్కృపాకటా

క్షములై మహమ్ముద్దయు న్మనుపఁగా, సుఖమ్ముండుమి యున్ని నాఁగు లో
కమలదళాక్ష! నేఁడు దశకంఠుఁడు, వంకనినత్రశస్త్ర భా
హుబలద మహారమ్మై మునుల హోమములం జెడఁజేయుచుం డెగా
క మము నిజాంఘ్రిదాసజన కల్పులఁగా నొసరించి కల్పభూ
జముఖ సమస్తవస్తుల వశమ్ములఁగఁ జేయుచు నొంచెదమ్ము; మా
శ్రిమము లడంచి, మమ్మేపుడు సాకెడు వేల్పవు నీవెకాట; ఘో
రమదుల రాక్షసాధముల రాపిడి మాకిఁక దోసిమమ్ములఁ గా
వ్రము పమేక; యంచు సురపుంగవులెల్లరుఁ జేయువేఁడికో
లు మది గరంప సంతసిలి, లోలతనిట్లను; వేల్పులార! కా
లమెగద కారణమ్ము సకలమ్మును; కయ్యది రాకయున్నఁ ద
త్యమద మడంపఁ జాల; వినుఁడయ్య వారికిఁ జేరునయ్యె; దు ౧౫
ర్గములగు వారిఁదున్మింపఁగ నరత్వముతో నిలఁగోసలాఖ్య దే
శమున నయోధ్యయన్ నగరసత్తమ మేలుచు రాజసాత్త్వి
యమలచరిత్రుఁడౌ దశరథావనిభర్తకు నందనుండనై
మిము మనుపం దలంచితి; నమేయగుణాంబుధులార; పొండటం
చు మరలఁ జేయ నంతఁ ద్రిదశుల్ ప్రమోదముగాంచి యేగిరం
త మధునిషూదనుండు వసుధం, దగు కోసలరాజపుత్రి గ
ర్భము చెలువొందఁగాఁ బొడమి రామసమాఖ్య వహించి కైకయీ
పత్రిమదకుఁ బుత్రుఁడౌ భరత భవ్యసమాఖ్యసుమిత్రకుం బ్రమో
ద మొసఁగు పుత్రులైన గుణధాముల లక్ష్మణ వైరిహంతలన్,
విమల మనంబుతోఁ గలిసి వేడుక బాల్యముసాఁగగా వసి
ష్ఠమునికి వారు శిష్యులయి శాస్త్రము లాయుధ విద్యలన్ సమా
గ్రముగ గ్రహించుచున్ దృఢపరాక్రములై విలసిల్లుచు స్సనా
జ్ఞ మృదుల భాషణమ్ములు వికాస విభాసుగ భవ్యమందహా
సములు; జితేందుమండల లసద్వదనంబునఁ గల్గు సోగు మీా
సములును; నూత్న యౌవనము చాయలఁ దెల్పుచునుండెఁ బద్మభూ
సములగు పౌరవిప్రులును; జంద్ర దివాకర వంశ్యు లాచు వి

క్రమ జిత సర్వశత్రులగు క్షత్రియవీరులు; లెక్కలేని ద్ర
వ్యములను సేకరించుచు ధనాధిపుఁ జుల్కఁగఁ జూచు వైశ్య ర
త్నములుఁ గృషిప్రవృద్ధన సధాన్యపురాశులఁ బ్రోవు సేయు శూ
ద్రవరులుఁ దన్నుఁ గాంచి "గుణధాముఁడు సర్వజనాభిరాముఁడు
త్తమ చరితుండు రాముఁడల దాశరథావన కార్యముల్ సమ
స్తము సృపుమించి చేయఁగల దార్ఢ్యము ధైర్యముఁ గౌశలమ్ముఁ గ
ల్గి మిగుల నొప్పుచుండె;" నని కేవలభక్తియు నాంతరంగిక
ప్రమదము నొందుచుండ; నొకపట్టునఁ గౌశికమౌని వచ్చె; శాం
తము ఘన తేజముం దనువుదాల్చి యయోధ్యకు వచ్చెనేమొ యన్
భ్రమగలిగించుచు న్నగరరాజ పథమ్మును ద్రొక్కి పౌరవ
ర్గమునకు భీతియున్ నెమ్మిగల్గఁగ దాశరథాంతికమ్ముఁ జే
రి, మధురభాషణమ్ముల "నరిందమ! సంక్రరథావనీశ! తే
స్త్వమిత శుభాని తేస్తుసకలావని పాలశిరఃకిరీట ర
త్నమణిఘృణిప్రసక్తి" యను ధన్యతమోక్తులు మీఱఁ, దన్మనః
కమలమురంజిలం బలుకఁగా నతఁ "డో ముని రాజ! తావకా
గమనము మత్కులమ్మునకుఁ గలెడు భావిభవద్భవిష్య ద
ర్థములకు సూచకమ్మగుచుఁ దార్కొనె, నన్ను ననుగ్రహింప న
ర్ఘ్యమిదే! సుపాద్యమియ్యదె కరమ్ముదయం గొనుఁడంచుఁ బల్కి త
త్సముచిత రత్నసంఘటిత దర్భమయాసన మొసఁగు తత్సమీ
పమున నతాఖిలాంగుఁడయి భక్తి దలిర్పఁగ నుంచి "మహానినా
థ: మముఁ గృతార్థ జీవులుగఁ దా మొనరించితిరంట సేసరు
క్త్యమగునుగాదె; నాపలనఁ గల్గెడు కార్యముఁ గాంచఁగాన భ
స్మమెగదా; మహాత్మ! మరిచొప్పదియో? తమరాక కన్న ప్ర
శ్నము బహుసాహసాస్పద" మనం గుశికాత్మజుఁ, "డార్య! రాజవ
ర్య; మితము, సత్యముం బ్రియములాడుదురెప్పుడు మీరు; సత్యదూ
రములు వచింప రిందులకు రాఁబనియేమని పల్కితీవు య
జ్ఞమొకటి చేయఁబూని నినుఁ గాంచఁగ వచ్చితి; దద్క్రతు క్రియా

క్రమము నడంపఁబూని దలరక్కసులీ మఖరక్షగూర్ప వి
క్రమ ఘనుఁడైన రాఘవుఁడెగా సుసహాయుఁడు. గాన నేఁడు నీ
కొమరునిఁబంపు; మాయదియె కోరిక, దీనిని దీర్పుమన్న మౌ
నముగొని మాఋనల్కకు మనంబునఁ జింతిలు రాజుఁగాంచి కో
పమొదవఁ గౌశికుండరసి" భావ్యమె? నీకిది "మీకు రాఁగఁ గా
ర్యమొకటి గల్గు నేయని సమాదృతిఁబల్కియు నిప్పుడిట్లు మౌ
నముగొని యూరకుంట జననాయక" యంచు వచింపఁగా వసి 75
ష్ఠమునివరేణ్యుఁ డిట్లనియె; సందియమందకుమోయి! నీసుతుం
డమరులఁబ్రోవఁగా జనసమందిన విష్ణువుగాని రామునొ
క్క మనుజమాత్రుఁగా దలఁపఁగాదుసుమీ! హరి మాయనల్క కీ
క్కమలభవోపమానుఁ గుశికప్రవరున్ గడు గౌరవించి పం
పుమనుఁడు; నెట్టకేలకుఁ దపోధనునానతి మీరకుంట, స
త్యము విడనాడకుంటయు నెదం దలపోయుచు లక్ష్మణద్వితీ
యమయిన రామచంద్ర పరమాత్మను గౌశికమౌనివెంటఁ బం
ప మహీతలేశుఁడొప్పుటయు; బాహుబలాఢ్యులు రామలక్ష్మణుల్
సమదసురారులం దునుమఁజాలిన కోలలు విండ్లుపూని నుం
త్రిము వెనువెంటఁ బావనపదప్రకరమ్ము మహోర్ధముల్లు యా
నమలరఁ జేయుచుం గుశికనందన వర్ణిత సత్కథాప్రసం
గములఁ బ్రయాణ కష్టమును గానక మాతృవియోగ జాత దుః
ఖమెదఁదలంపకేగుతరిఁ, గౌశిక మౌనివరుండు సత్ప్రయో
గము లుపసంహృతుల్ తెలియఁగా నుపదేశ మొసంగెఁ దద్బలా
ఖ్య మతి బలాఖ్యముల్; గుణగణాంబుధి రాముఁడు; కౌశికుఁడౌ మునిసత్తమో
త్తమ తమ విద్యలంబడసి తద్దయుఁ దేజముగాంచెఁ; బిమ్మటన్,
శమదమ శక్తిసంయుతుల సత్త్వగుణాఢ్యుల మౌనులందదా
శ్రమములనిల్వనీక; బహుశాంతముగాగడి యించుతత్తపో
ర్ధముల హరించుచున్నెలఁగు తాటకపేరిటి దైత్యకాంత క్రూ
రమగు నిజాకృతింగనెడు ప్రాణులు సాధ్వసమంద మార్గమ

ధ్యమునఁజరింపఁగాంచి మునితల్లజుఁడిట్లనె; రామ! దీనిస
శ్రమముగ నొక్కబాణమునఁ జంపుము; కాంతయవధ్యయంట ని
క్కమగుననుగాని దీనియెడఁగాదది నీవిఁక జాగుసేయఁబో
కుమనుమఁ దప్పురాక్తి కనుకూలముగా వధియించె దాని; నం
తమఖ మొనర్చు స్వాశ్రమపదమ్మును జేరిరివారు; సన్మహా 100
త్రమునఁ గ్రతుక్రియల్ జరుపుదద్ద్విజులు ఋత్విజులాచరించు హో
మములనుగాంచి బాహుబల మత్తసుబాహుముఖాసురారివ
ర్గము బహుభీకరాకృతి విరావములంగనుపట్టి యంతరి
క్షమునఁజరించుచున్మఖము సాగెడు త్రోవున రక్తమాంస వ
ర్షము గురిపింప నంత రఘురాముఁడు తీవ్రశరమ్మునేసి త
ద్వ్యము పురికన్పవారిఁ, దదనంతర మా కుశికాత్మజుం డవి
ఘ్నముగ సుఖంబు సాగుటకుఁ గల్గిన మోదపువారిపూరటఁ జి
త్తము మొలకెత్త రాముమకుఁ దద్ధరణీసుతఁ బెండ్లిసేయు కా
ర్యముఁ దలపెట్టి యేగునెడ రాముపదాబ్జరజః కణాళిసం
గమమున మున్ను శాపహతిఁగల్గుట రాయిగ మాఱియున్న గౌ
తమసతి కాంతయై బహువిధంబులనిట్లనుతించెఁ; " నీమహ
త్త్వముఁ గొనియాడ శంభునకుఁ దత్పరమేష్ఠికి సహానిపాళి క
ష్యమరులకే నశక్యము రమాధిప! కేవలరూపి వీవు; లో
కము గనుపెట్టి సజ్జనులఁ గావఁగ దుర్జనులన్వధింప నీ
వు మహిని గోసలాత్మజకుఁ బుత్రుఁడవైతివిగాని, దేవ! ఒ
క్క మనుజ మాత్రరూపుఁడవా? కాంతను మూఢను తావకీనరూ
పము దరిసింపఁ బుణ్యపరిపాకములేక లభింపనేరదో
కమలదళాక్ష! నన్నుఁ గృపఁగాచితి వింతియగాని నాకు శ
క్యమగునె; నిన్నుతింప మునికల్పతరూత్తమ; " యంచు భక్తి మ్రొ
క్కి మఱలి నాథుఁగూడ నరిగెన్ముని పత్నియహల్య; వారలుం
గ్రమముగ నేఁగియేఁగి, వృషరాజ్యరమానిలయమ్ము, రాజయో
గ మధుపిపాసు భృంగజనకక్షితినాయక పాలితమ్ము; వి

ప్రముఖ విశుద్ధవర్తన విరాజిత వర్ణచతుష్టయంబు ర
మ్యమణి మయోన్నతాగ్ర్య పరిభాసిత రాజతమేరు శృంగ హ
ర్మ్యమయి సమస్త సంపదలపెంజెలు తేజరిల్లుచు; న్నిజా 125
గమనము ద్వారపాలుర ముఖాన నెఱుంగఁగఁ జేయఁగాంచి, త
న్నిమికుల చక్రవర్తియు, వినీతియుతంబుగ వారి కగ్ర్యపా
ద్యమువిడి పూర్వసీమల సమున్నతపీఠసన్వసింప వేఁడె; నం
త; మునినరేంద్రుఁడా జనకభామిని నాథునితో స్మితాస్య పూ
ర్వమృదుతమోక్తులం దనదురాక నెఱుంగఁగఁ జేసి రాజ! చూ
పుము శివుచాప మీ నృపతిపుంగవుఁడీ వొసరించినట్టి యీ
సమయము నిర్వహింపఁదగు శక్తి గలాఁడు భవన్మనోరథా
ఖ్య మహీజమింక నీ రఘుకులాగ్రణిచే ఫలియించు" నంచుఁ బ
ల్క ముదితుఁడై యతండు కడులావుగలట్టి భటాళినంపెఁ జా
పముగొని తేర వారును స్వబాహుబలంబులజూపి తత్సమీ
పమున నిడంగఁ జూచి మునివల్లభు "డో రఘురామ! నీపరా
క్రమమున కీప్రయోనము కాదొకదుష్కర" మంచు స్వాభిలా
ష మెఱుఁగఁ జేయునంత నిజశక్తి బయల్పడ లేచి తానసం
భ్రమముగఁ జాపముంగొనుచు రాఘవుఁ డెక్కిడునంతమాత్ర భ
గ్నమగుచు మ్రోగె; నద్దెసల నాదము పిక్కటిలంగఁ బుష్ప వ
ర్షముగురిసెన్నభంబున సురల్ నుతియించిరి; కిన్నరాళి గా
నములొనరింప నచ్చరలు నాట్యముసల్పిరి; పౌరులాత్మలం
దమిమిగులంగ "మా జనకనందనకుం దగువాఁడితండె యం
దముగలవాఁడు; సత్కులుఁడుదారుఁడు విక్రమశాలి సీత నో
ము మిగులఁబండె; నేసుకృతముంబొనరించెనొ; పూర్వమా మెయం
చు మఱి మనోహరాకృతి సుశోభితుఁడౌ రఘురాముఁగాంచి రా
సమయము జానకీసతికి సంతసముంగలిగింపసాగె; నం
త మిథిలనెల్ల మ్రోగె శుభనాదము; లాజనకుండు సన్మహో
త్తము నతయించి సీత నల రామునకిచ్చుటెగాక యూర్మిళా

ప్రమదకు లక్ష్మణుఁ భరతరాట్సుతు మాండవికిన్ రిపుఘ్నుఁ గే 150
కీ మధురకంఠియైన శ్రుతకీర్తికిఁ గూర్చఁ దలంచి వారు భ
వ్యమిథిలకుఁ స్వబంధు జనవర్గముతోఁ జనుదేర వారలం
పి మఱియుఁబత్త్రనంబు కడుఁ బేశలరీతినలంకరింప స్వా
భి మతమటంచు భృత్యులను బ్రేరణచేసి వివాహకార్య య
త్నములొనరించె; నా దశరథక్షితిపాలకుఁడున్ స్వబంధు మి
త్రి మదగజాశ్వ వీరభటదాససఖీ పరివారుఁడౌచు వే
గముగ శుభావలోకనముగల్గు నటంచు చనుదెంచె; దద్వివా
హములు యథావిధానముగ నందఱకుం గనుపండువౌచు మో
దముగలిగించె; బుణ్యవనితాజనమారతులీఁదొడంగె; భూ
మ్యమరులు వేదవాక్కుల శుభాస్పదమాగతిఁ బల్కి; రంత నా
నిమిరఘువంశ మేళనము నీతిపరాక్రమ సంగమంబుగాఁ
గ మెఱయుచుండె; నంత జనకక్షితిపాలుఁడుబంధులఁ సువ
స్త్రమణి మయూదిభూషల విరాజిలఁ జేయుచు వారివారిక
ర్హములగు యానవాహనపరంపరలఁ సమకూర్చి వారి దే
శములకునంపకంబిడియె; సమ్మదమొప్పఁగ నైజదేశయా
నము నొనరింపనెంచి రఘునందను లందఱు నేగుచుండ మా
ర్గమునఁ గనంబడెం బరశురాముఁడు వారికి; వారునయ్యెడన్
సముచితరీతి నాతనికి సత్క్రియగా వినయోక్తి మ్రొక్కుచుఁ
నమితశిరస్కులై నిలిచినం గనియాతఁడు కోపదీప్తుఁడై
సమదముగా వచించెనిటు క్షత్రియడింభకులార; రాజవం
శములునశింప నిర్వదొకమాఱులు శస్త్రముపట్టినాఁడ; నిం
క మిగిలిరే; నృపార్భకులు; త్ర్యంబకలమం దదిగాక పెక్కుగ
ర్వమడర మద్గురు ప్రభునవార్య శరాసనమెక్కువెట్టి భం
గమునొనరించెనంట; వినఁగాఁ బరమాద్భుతమయ్యె మాకు క్షా
త్రముగల వీరసమాజమున రాముఁడెవండొ యెఱుంగఁ జేయుఁడం
చు మిడిసిపాటునం బలుకుచుం గనువెఱ్ఱఁగఁ జేసి ప్రీతచా

పమగుట భగ్నమయ్యెనది; పాటవముంగలవాఁడనేమవే
నిమరల కీవునాయెదుట నిల్చిమదీయశరాసనమ్మునం
చు మనఁగ రాఘవుండు నిజచాపులలోఁదనకిచ్చిచాపి యో
యి; మహీసురుండవైవనుచు నెంతయు శాంతముఁబూనిపల్కెఁ గ్రో
ధమాటలుచాపుచే లగునో? తప్పొ? గ్రహింపుము నెమ్మనీడుచా
పమునుచుఁ జేతఁబట్టుకొని వంచి శరమ్మునమర్చి గామిసే
యుమనెదో? తెల్పుమింక నిటులూరకయుండుటగాదు నాదుబా
ణము ఫలహీనమై చనదనన్వినియాతఁడగర్వుఁడౌచు రా
మ; మఱియింకేల? నీశరముమాన్పఁగరానిదయేని నేనుస్వ
ర్గమునకుఁబోవ మార్గముఁగట్టిన మెట్టులఁదుంపుమంచు నా
త్మమహిత తేజమొక్కపరిఁదద్రఘునందను తేజమందుఁ గూ
ర్చి మరలెజామదగ్న్యుఁడట సీతయుఁ బంక్తిరథావనీశుఁడుర్వ
దమభయముల్ దలంగఁగ ముదానఁబ్రయాణముఁ జేసి యల్పకా
లమున కయోధ్యఁ జేరిరి; కళత్రములంగొని వచ్చుచున్న రా
కొమరుల మంగళార్థముగఁ గూర్చిరితోరణ మెల్ల రాజమా
ర్గములు సుగంధబంధురముగాఁగనుపట్టెను; పౌరకాంత లా
సుమశరరూపులైన రఘుసూనులఁ జక్కనిచక్కనైనవా
రిమగువలం గనుంగొనుచు దృష్టులుగల్గిన లాభమయ్యె నం
చుమఱియుఁజూచుచు న్మిగులఁజొక్కిరి; లాజలుచల్లుచుండిసౌ
ధములను నిల్చితన్నగరతామర సాక్షులుచూడఁబుష్పవ
ర్షముగురిపించు సౌరజలజాత దళాక్షులొనాఁగనొప్పి; రా
సమయము సర్వపౌరజన సమ్మదహేతువుగాఁగ వారదం
భమధురవృత్తి సూనిజన మానితమానసమానసాబ్జహం
సములయి నాల్గుజంటలును సౌఖ్యమలందిరి; రామబాలకాం
డముకథనెల్ల సత్కవిజనప్రియమానటులొక్కనాఁడె ప్రా
సమున మకారమొక్కటియెసాగఁగఁ జంపక మాలికాఖ్య వృ
త్తమిటులు రెండునండలపదంబుల్పై మరియాలువ్రాసి త్రి

త్క్రమఘటిత స్రజమ్మును వచోవిభవప్రదమైన భారతీ
కమలదళాక్షి కంకితముగాఁగ నొసంగితి మిత్రులార! స
త్యమిది మదీయమైన కవితంగల మంచి గ్రహించిచూడుఁడీ॥

ఇది శ్రీరామచంద్ర కరుణా సమాదిత సంస్కృతాంధ్రోభయ
కవితా నిపుణ, శ్రీమదాత్రేయసగోత్ర పవిత్ర శ్రీ తత్త్వ
సంగ్రహ రామాయణ కర్త్ర వేంకటకవిపౌత్ర రామజోగి
శాస్త్రిపుత్ర, సంస్కృతాంధ్రోభయలక్ష్యలక్షణ సాహితీ
కళత్ర పండితాకుండి వేంకటశాస్త్రి ప్రణీతంబగు
శ్రీ మాలికారామాయణ బాలకాండము.

ఓం తత్సత్



శ్రీమాలికారామాయణ-అయోధ్యాకాండము

రచయిత:
సాహిత్య విద్యాప్రవీణ, ఉభయ భాషాప్రవీణ,
కవిశేఖర
పంచాగ్నుల లక్ష్మీనారాయణశాస్త్రి.
శ్రీ మహారాజ సంస్కృత కళాశాలా పండితుఁడు
విజయనగరము.

—: తొలిపలుకు :—

శా॥ శ్రీమత్ కోసలలాస్యమై, నిజమనస్సింహాసనోపాస్యమై,
భూమానందవిహారమై, ప్రియకథా పుష్పాసవాహారమై,
కామక్రోధ నిరాసమై, త్రిజగతీ కల్యాణ సంవాసమై
రామబ్రహ్మ పదంబుఁగోరి కృతిమాలన్ వాణికర్పించెదన్.
స్వామీ! కోకిలనా? వసిష్ఠమునినా? సౌమిత్రినా? సీతనా?
నీ మాయాకృతి పాడఁగా, తెలియఁగా, నిత్యంబు సేవింపఁగా,
ప్రేమారామములో-కళామధు పవిత్రస్రోతలలో నీఁదఁగా,
ఏమాత్రానుభవంబు గాంచితిని తండ్రీ! రామచంద్రప్రభూ!
సామర్థ్యంబుగలాడఁగా, నయిన నీ శాస్త్రానువృత్తంబు నీ
'శ్రీమన్నామమె' శిక్ష సేయుననుచుం జింతించి, శాంతించి, శ్రీ
రామా! రామ! జగన్మనోరమ! రమారామా! పరంధామ! నే
నీ మా 'పాసము' నాశ్రయించితిని తండ్రీ! రామభద్రప్రభూ.

శ్రీమత్ - కౌముది - శీతలోజ్జ్వలకళా సింహాసనాసీన, శ్రీ
రామాఖ్యానము మాలికాకృతిగఁ గూర్చెన్, దాని శ్రీధాత్రీ
రామా కంఠమునం దలంకృతిగఁ జేర్చెన్, సన్నుతి భాసింపఁగా
జైమేఖానని కూర్పఁబడెనిది నయోధ్యాపుష్పకాండంబు, భా
షా మాతృప్రతిభాగళంబున విభూషాహారమై చేయఁగన్
శ్రీమద్ వేంకటశాస్త్రి సంస్కృత శ్రీ బాలకాండాఖ్యముల్
శ్రీమచ్చంపక మాలికాంచితముల్ శీలించి; సంతసంబం
దామోదంబునఁ దాల్చినా, విపుడయోధ్యాపుష్పకాండంబు స
త్ప్రేమ మత్సంగ్రథితంబుఁ గైకొనుము తల్లీ! వాక్సరోజాసనా!
ఆ మాంగళ్యము ఆ కళాకలన, మాయాలాప, మాదిన్య భా
వామోదోల్బణ, మా గభీరకథనం, - బాతస్మయానంద, మా
సామర్థ్యంబు, మనీషికాదికవికే సాధ్యంబు, రామాయణం
బా? మేమా రచియించి నీకొసఁగుటంబా! రామనామామృత
శ్రీ మాధుర్యవశం వదుండనయి కూర్మిన్ నేర్చినట్లాసదన్
నామీఁదన్ గరుణించి దీని వినవే నాతల్లి! వాగ్దేవతా!
ఏమమ్మా! యిటులన్ విధించితివి! మా స్వేచ్ఛా విరోధంబుగా
గామేత్యాది విభాసితంబులగు ఏకప్రాస సూత్రాంగసం
దామాలన్నియుఁ గూర్పగావలయు స్వాతంత్ర్యంబు త్రుంగన్, కళా
శ్రీ మాధుర్యము నీ యధీనమిఁక కాళీ! భార్గవీ! భారతీ.
ఓ మాయమ్మ! మనోజ్ఞమై, మధురమై, ఓంకారగూఢార్థమై
శ్రీమంతంబయి, ధర్మ్యమై, విమలమై, సిద్ధాంతమై, కాంతమై
భామంతంబగు భావ రాగ వచన - ప్రావీణ్యముంజూపి, యీ
రామాఖ్యానము నీవె వ్రాసి - విని నన్ రక్షింపు భాషాసతీ!
ఆ మార్తాండుఁడు - నేటికిన్ నిజకుల ప్రాదుర్భవుండైన గో
రాముండేలిన ధాత్రి మోజపడి, స్వర్ణశ్రీలసత్ కాంతి గే
ఖానాలన్ వసుధాగళమ్మున కలంకారమ్ముఁ గావించునో,
యీ ముల్లోకములందు నెట్టిదురితంబే, నేని నామామృత

శ్రీ మాధుర్యములోఁ గరంగి చెలఁగ, నా శ్రీరాముఁడా విష్ణు, వా
రామాఖ్యానము నాలకింపవె! సుధీరస్వాంతవై భారతీ!

—: కథా ప్రారంభము :—

శ్రీమంతుండు, సుకాంతుఁడా దశరథోర్వీశుండు, విద్యాతపో
ధాముల్, మంత్రులు, భూసతుల్, ప్రజలు, దోర్బల్ గొల్వ
సింహాసన

శ్రీమర్యాద — వికాసమొంద — సభకుం జేమోడ్చి — గంభీర
శ్రీమేఘధ్వనిఁ బ్రతిధ్వని — విహరింపంగ "ఓ యార్యులా
రా! మాపూర్వులు రాఘవుల్ సుతునకున్ రాజ్యమ్ము నొప్పించినా
రే? మీకుం జెపనేల? మీ కెఱుక — నేనోనాయధౌరేయక
స్త్రీమాయా శ్రీసమగ్ర ధర్మములఁ గంటిన్ హానిలేకుండ నే
టన్ మీసాయముచేత — పాండుర శుభచ్ఛత్రాతపత్రాశ్రిత
శ్రీపచ్ఛాయలక్రింద జర్జరితమై శేషించెనీనాటికి
న్ శ్రీసమే, సర్వాదివేలపత్రములు పోయెన్ మద్వయఃకావ్యమున్,
దామోదించి, క్షమించి, విశ్రమమునీయన్ మిమ్ము నర్థింతునే,
నీమీ రాజ్యము, సమ్మతుండెవఁడో, మీ రెవ్వానికిమ్మందురో?
రాముండీ క్షితికిన్ బ్రభుండగుట కర్హత్వంబు విజ్ఞానమున్
సామర్థ్యమ్మును గల్గువాఁడనియె విశ్వాసమ్ము నా, కైనమీ
యామోదమ్మె ప్రధానమంచు" బలుకన్ హర్షించి — మేఘోనయ
శ్రీమాంగళ్యముఁ గోరుచుండినమయూరింబోలె నర్తించి "ఓ
హో! మాభాగ్యముసంతసించు సభ — నాదుద్ఘుష్ట సన్నాదమై
జో మేల్మేలనిపల్కె, బ్రాహ్మణులు, విద్యాపారగుల్, వృద్ధులా
సామంతుల్ ప్రజలొక్క చోఁ గలసి, దీక్షన్ జర్చఁ గావించి, ఓ
భూమీభాగ్రణి! సౌమ్యమూర్తియగు రాముం జేస్తుపైనెక్క వి
శ్వామోదమ్ముగఁ బాండురోజ్జ్వల చలచ్ఛత్రమ్ము క్రిందన్ సము
ద్ధామం బైతగు శ్రీవిశో వెలయ సందర్శింప మావాంఛ, దే
వా! మీచిత్తమె మామతం" బనమదిన్ హర్షించి, జిజ్ఞాసువై

రామనామప్రయుక్త బలికేక బ్రిజాధిపతి " మీ చేసాంధవమూర్తి, రచి శ్రీ
రాముం బ్రహ్మము ప్రసేంచితి నారాయణకీ, యక్ష గోపాలసే
నోపన్నించి వచింపుడీ " యనంగ చేతులెత్తినార్ప్ర విశ్వామిత్రా !
సమాలోకము కొన్న వారలమా ? మీరాయిహ్మానును సన్ను వి
శ్రాన్తింబయందలంచి పల్కితిమి; నారాయణాదిన్, కీర్తన్,
శౌనకరోక్తిధనిరాసుండై త్రిజగతీ కళ్యాణకేళీలనన్
సామర్థ్యమ్ము లట్టి రాముని భుజాస్కంధమ్ములన్ సిద్ధమీ
భూమీభారము, శాంతింపనికొనుచు నీవున్: తత్త్వనిద్యాసప
శ్రీమాధుర్యరసమ్ము గ్రోలుము; తటిదేవీఖాభిరామ జానకీ
రామారత్నముతో ప్రమోదమువలెక, రాముండునమస్మోలంగా
ఆమాధుర్యముతో గరంగెదము, మేనామాసు, రాకేందు రే
ఖా మాంగల్యములో వసించెదము, సౌఖ్యానందడోలావిహా
రామోదమ్మున సంభ్రమింతుము, గరుర్పాటమ్యోగివాటులో
నే మా దేహము విస్మరించితిమితండ్రీ !, మాయభీష్టమ్ములనీ
వే ? మా ప్రన్నమచందమామను, విశాలేక్షుణ, శివభాగ్యలతా
రామును, రాముని మాకు ? నాతసిగుణవార్తమ్ము వర్ణింపంగా
సామర్థ్యమ్ముగలారమా ! ప్రభుమనస్సంతుష్టికై పల్కుచు
న్నా మీవిన్నపమాలకింపుమనరేందార్రీ ? వేదవేదాంగ వి
ద్యామార్తాండుడు రాఘవుండు, కరుణాధాముండు, సర్వప్రజా
క్షేమక్షేమకరుండు రాముడు, కళాసిద్ధుండు రాముండు, సు
త్రామాభీల పరాక్రమక్రమనిరాతంకుండు రాముండు, సం
గ్రామకుద్ధ సురాసురాప్రతిహతప్రఖ్యాతసారుండు, సే
నామూర్ధన్యుడు దుర్వచస్కుడు, ప్రజానందస్వభావుండు, సత్
కామాశ్రోజ్వల ధర్మతత్త్వవిదుడాత్మజ్ఞుం, డదృష్టుండుగ
ర్వామర్షాది నిరాశ్రయుండు, స్మితపూర్వాలాపుడు, డశాంతదీ
క్షామజ్జన్మతిభాసురుండు, మధురాకారుండు, ధీరుండ డహో
స్వామీ ! తామికజాగరూకతలసత్సంభారసన్నాహమ్మై

శ్రీమాంగళ్యము సంఘటింపు" మని యర్థింపఁ బ్రఫుల్ల ప్రస
న్నానంద ప్రమదప్రభాన్వితముఖుండై, మీ కృపా లేశవ
వ్యాసగ్గమ్మున నాకు సభావనకళల్ వచ్చెఁ, గృతార్థుండ న
య్యే మీయాజ్ఞ ఘటింతు నంచు శుభదృష్టిన్ బిల్చి "ఓయీ సుమం
త్రా! మా రాముకృతాభ్యుదయోద్యుకొని శ్రీఘసర్వార్తి ర"వ్వించునా
సామంతోద్రిక్త సమాగతుండయి మహోత్సవ్యాఁడు, చంద్రానా
రాముండాయత బాహుఁడున్నత గజేంద్రాసీనుఁడై వెల్గు శ్రీ
ధామున్ వింతగ నెంతచూచియును తృప్తాత్ముండుగాఁడయ్యె నా
భూమీశుండపు; డంత రాముఁడు గజంబుఁ డిగ్గి- కేళోన్మద్భి-త
న్నామంబుఁ వినిపించి- మొక్కి- నతుఁడైనఁ బూపుఁడాలింగన
శ్రీ మాధుర్యముగాం చె- పీఠిక సమాసీనుంచుగా. నా సభా
ధామంబుజ్వల తారకాగ్రిహ పరీతాబ్జోదయంబౌ వియ
ద్ధామంబట్లు వెలింగె, నంత విభుఁడద్దంబందు సంభావితం
బై మోదావహమైన యాత్మవలె, నా యాత్మోద్భవుంజూచి పూ
ర్ణామోదుండయి పుత్త్రవత్సలుండౌ నా మహారాజు సు
తాత్మున్ గన్గొని కాశ్యపుండు పలె వత్సన్ జూచి యిట్లాడె "పు
త్రా! మా భాగ్యమునం జనించితివి! ధైర్య స్థైర్య విద్యాపరి
శ్రీవ శ్రీహిత సద్గుణమ్ముల ప్రజఁ రంజించినా వెందు నీ
నామంబే వినిపించుచున్నయది, నాన్నా! రాజ్యలక్ష్మీ మధు
ప్రేమాపాంగ తరంగభంగిక విహారించెఁ భవన్మూర్తిపై
రాముఁ మా యువరాజుఁ జేయుమని సర్వక్షోణి పాలప్రజా
స్తోమంబంతయుఁ గోరుచున్నయది, పృథ్వుంపఁ ధరిత్రీభరం
బే మోయంగలవాఁడగా నగుట తండ్రీ! పుష్యయోగంబునన్
ధీమత్పండిత నిర్ణయంబున నిసున్ శ్రీయావరాజ్యంబునన్
సీమింపం బనిఁ గొంటి- నీవు వినయాన్వీతుండవైననఁ పిత్ర
ప్రేమన్ నీకు హితంబుఁ జెప్పెదను తండ్రీ! నీతియుక్తుండవై-
కామక్రోధ సముద్ధముల్ వ్యసనముల్ ఖండించి- సర్వ ప్రజా

సౌముఖ్యమ్ముగ నేల యేలుమని ఆశాశించి 'జేజేలు' భే
రీ మాంగల్య రవంబులున్ నిగుడ చాలించెన్ సభాకార్యముల్॥

:: మంథరా కైకేయుల మంత్రాలోచనము ::

భాసంతంబయి చంద్రికాసదృశనా ప్రాసాదకీర్ణంబులం
దామధ్యాహ్నము నిల్చి-పుష్పలలితంబై, సిక్త నానాపథం
బై, మాంగల్య నినాదిమై, ముదితలోకాకీర్ణమై, ఆగమ
శ్రీమన్నాద మనోజ్ఞమైన పురలక్ష్మిం జూచుచున్, మంథరా
నామంబూనిన యొక్క కుబ్జ యొక కాంతం జూచి ప్రశ్నింపఁగన్
“ఏమే! యుత్సవకారణం బెఱుఁగుదే యీపన్న” “ఓయక్క శ్రీ
రాముం డెల్లి విభుండగున్, మనకు కల్యాణమ్ము సంధిల్లు” నాఁ
ఆమాటన్ విని? మేడడిగ్గి యథికైశ్వర్యంబూని-కైకేయి త
ద్ధామంబందు పరుండ, మేల్కొలిపి ఘూర్ణస్వాంతయై “మూఢవై
యేమే నిద్దురఁ బాయకుంటివిటు లిస్సీ! లేవవేమే? సభం
జే మీఁదన్ బడుచుండ నీవెఱుగవేమే! చంచలాకార శ్రీ
రామారత్నము నిన్ త్యజించినది, యేలా నీవు గుర్తింప, న
బ్బా! మేల్కొ”మ్మనుచున్ గళారి ఫణేషిన్ భాషింప, ‘శ్రీవసుంధరా
క్షేమంబేగదయెల్లవారలకు? దుఃఖింపంగ నే’లన్న ధీ
ఘామర్షమ్ము, విషాదముం గలిపి వక్కాణించె, “ దేవీ! మహో
ద్దామంబైన వినాశనస్థితి ప్రవృత్తంబయ్యె నీకు - ఇప్పుడా
రామున్ దా యువరాజుఁ జేయు మతితో రాజేంద్రుఁడున్నాఁడు రే
పే మాంగళ్య ముహూర్తముంచిరఁట తల్లీ! శ్రీవశిష్ఠాదులా
భూమీదేవులు; ఘోరవహ్నిదహనంబున్ గాంచి శోకార్తనై
యీమాటన్ వినిపింప వచ్చితిని నీవింకేమి కావింతువో!
ఓ మాయమ్మ! నృపాలనీతిఁ గల మాయోగ్రత్వమూహింపవు
ఆహా! మాయారహితాత్మ నీవు-కపటవ్యాపారుఁడా రాజు, నీ
వీ మోసంబు నెఱుంగవైతి వకటా! యీ పాపి నీచెంత నే

నో మాయావచనంబులాడః శుభముల్ సూచించు కౌసల్యకుఁ
తా మున్నుందుఁ గ సన్యాదేశమునకున్ త్వత్పుత్త్రినంపించి యా
రామున్ రాజ్యానదరింపనెంచెను ఇది యేలా! నీవు గుర్తింపవై
తేనే" యంచు పచింప విస్మయకళాపిప్రీతాత్మయై కైక యా
శ్రీమచ్ఛారద చంద్రరేఖవలె సుందరిన్ జేచి తద్దివ్య ము
క్తామాలాభరణంబు కుబ్జకిడి "అహా! యింత హర్షాకరం
బౌ మాటన్ వినిపించు నీకు నుచితంబౌ వస్తువేమిత్తునే?
రాముంకున్ భరతుండు నొక్కటియె యోలా హర్షలీలానుకూ
లామోదాంబుధిఁ దేలగాఁ దగిన వేళన్ గోపతాపంబు? లో
రామా? చాలును చాలునావుము అన నీమ్యానిర్గళక్రోధయై
ఆ మాలన్ దిగద్రోచి మంథర పిమూఢాచారిణీ! నీకు కీ
డో మేలో పరికించు నేర్పుఁగలదే? ఓ బాలిశా! దుస్తరో
గ్రామాంభోధి నిమగ్న వీవిపుడు సంతాపింతో హర్షింతువో?
నీ మూర్ఖత్వముఁ జూడ సవ్వాదవుచుండెన్ నాకు ఆశీవిష
స్వామిన్ నీ మృదులాంకమందునిచి సంభావించి లాలింపఁగా
తా మేలెంచునె కాటు వేయకది మంత్రిజ్ఞాన హీనాత్మ నో
భామా! యెవ్వతెయైనఁ దాసవతి సౌభాగ్యమ్ము కాంక్షించునే?
రాముండో భరతుండో యేలఁదగునీ రాజ్యంబు తద్భిన్నులీ
భూమిన్నోర్వ నసర్హులు ఇట్లగుట నీ పుత్రున్ దొలగింప శ్రీ
రాముడింక యతించు తజ్జనని నారాధింతమీ వేను నీ
నోమిట్లున్నది అనంగ "ఇట్లననేటుల్ నోరాడెనే నీకు శ్రీ
రాముండెంతంతయు భాతృవత్సలుఁడు, కార్యజ్ఞుండు, కౌసల్య నే
యేమాడ్కిన్ భజియించు నెక్కుడుగ నట్లే నన్ను సేవించు నా
రాముండు ఎందును జ్యేష్ఠపుత్త్రుఁడై తొలిన్ రాజ్యార్హుఁడై యేలునీ
భూమిన్ పిమ్మట నా సుతుండును జగమ్మున్ గీర్తిఁ బాలించును అం
చీమాదిరిన్ వచియింప మంథర ఇసిస్సీ యంచు నిట్టూర్చి దీ
ర్ఘామర్షంబున నీవిధింబలికె "బాలా! నీవా కింకైన కే

ఏనో మేలో పరికింపలేవు భరతుండున్ భూవిభుండౌనె ? శ్రీ
రాముండేలిన వెన్క వానిసుతుండే రాజౌను మున్ముందనన్
నీనెంచిన నన్నె అంగవు అకటా ! నీనంతనున్ శ్రీసద
వ్యామోహంబున నన్యదేశమునకుం బంపించు చంపించు నా
రాముండు-ఈపగిది నీసుతుండేచటకున్ రాకుండుటే శ్రేయము
ఏదేమార్గంబున దండకాటవికి నేడే వానిసంపింపుము ఆ
వైమార్గంబును జాతమిచ్చెవరము గర్వంబూని కౌసల్యనున్
శ్రాముల్ గూర్చితి తొల్లి భర్తృకృత సౌభాగ్యమ్మునన్, నేడు నే
సామర్థ్యమ్మున నామె నీకపకృతిన్ సాధించి బాధించు నో
నీమర్యాద గణించువారెవరు" అనన్ నిట్టూర్పుల్ దిట్టుచున్
సామర్ష జ్వలితాస్యమందలర "నానా తెన్ను నీపలుకాట శ్రీ
రామున్ నట్టడవింజరించుటకు శీఘ్రింబిప్డె పంపింతును ఈ
భూమిన్ వర్ధితుండైన నందనునికిన్ బొందింతు నాకిప్పుడో
లేమా తెల్పు ముపాయ మొక్కటి"
అనన్ బ్రీతాత్మయై నీకిదే
సామాదేయ ముపాయమున్నది-నిరాశంబాసి
ఆలింపుమో రామా !
దైత్యాలకున్ సుపర్వాలకు సంగ్రామంబు సంధిల్ల సు
త్రామాభీష్టమునిర్వహింప, నృపతుల్ తన్నంటిరా, గ్రూరు నా
నామాయాకరుశంబరున్ దునుమ నీ నాథుండు మున్నేగు చో
సామర్థ్యమ్మున నీవు నీ విభునకున్ సారథ్యముం జేయ లే
దా ? మాద్యన్మృగ దండకన్ విలసితంబౌ వైజయంతమ్మునన్
భీమంబైన రణంబొనర్చి స్వభటుల్ విశ్రాంతి నిద్రింప దో
షామధ్యేచరులాక్రమింప కఠినాస్త్రవ్రాత సంతాడిత
శ్రీమద్దేహుండు మూర్ఛితుండయిన ధాత్రీనాథు రక్షింప
మాయామేయాత్మవిలాసలీల ననుర వ్యామోహముం గూర్ప లే
దా ? మోహాంధులనుండి మీ యరదమున్ దప్పించి నప్పించి

సంగ్రామోర్వీస్థలిఁ బాయఁజేసి తిరుగన్ రక్షోనికాయంబు రాఁ
గా, మేల్ప్రాపుల తూపులన్ గలఁచి కైకా! ధీరవై తేరి నె
ట్లో మళ్ళించి సుఖోపచారముల నెట్లో తెల్విఁ దెప్పించి శ్రీ
ధాముల్ జీవితయుక్తుఁ జేసితివి గాదా? ఇవి భోండర్ భవత్
సామర్థ్యోన్నతి నుగ్గడించుచు వరద్వంద్వంబొసంగన్,
"ప్రియస్వామీ! నాకిప్పుడేల?
కావలసినన్ బ్రార్థింతు" నంచున్, కళా
శ్రీమంతంబగు మోమునందు హసిత శ్రీ తోపగాఁ బల్కవే
దా? మూఢాత్మిక వప్పుడే మరచినావా?
నాకు నీవార్త నీ వేమున్ దెల్పఁగ,
నీ శుభోదయము నెంతేఁ గోరి సంధించితిన్
"లేమా! నీ వని కోపకోష్మప్రసు-
తల్లి! దివ్యభూషాంబరస్తోమం బెల్లత్యజించి-
కోపగృహమందుం జేరి భోగక్రియా
వైముఖ్యంబున పాన్పువీడి యిలపైఁ బన్నుండుము
ఏ తెంచు
నీ స్వామిన్ మంజులదృష్టిఁ జూడకుము-
తత్ సౌముఖ్యముం జూపకే! దేమాటాడక యూరకుండుము-
అప్పుడెంతేఁ బ్రీతి లాలించు,
నీ సౌముఖ్యం బెగడింపఁ జూచుసతి
నీ సౌందర్యలీలా కళాసామర్థ్యంబుల నీవెఱుంగవు
భవత్ సక్తుండు వృద్ధుండు
ఎట్లున్ నీ మాటన్ నిరసింప నేరఁడు
నిన్నున్ బ్రీతాత్మఁ గావింపఁ దానేమైనన్ దమినీయఁ గోరును
అపుడొక్కింతైన శంకింపక ఆభూమీంద్రుని గని-
ఓ ప్రభూ! ప్రణయసంపూర్ణుండవై, తావక
శ్రీమత్ పుణ్యఫలంబు సత్యముగు సాక్షిం జేసి

నీ వాట్టుఁగొమ్మ్రు
అవిరాఁడిన్ వరముల్ వచింతువో గనుము
ఆ యిష్టంపు శంకింపఁడు
ఆ కామాంధుండటు చేయుఁ,
గోరుమపుడకా — ! ఆ వరాలు "
అంచు నేమేమో మెల్లఁగఁ జెప్ప దాసివిని
" అట్లే చేయుదానన్ " శెబాస్ !
నీ మాయావిభవంబు గన్యామని దాసిన్ మెచ్చి

—: దశరథమహారాజు కైకను జూడ వచ్చుట :—

తత్ప్రోక్త మాయామార్గంబు సమాశ్రయించి —
విగత ప్రాణాత్మనాకిన్నరీ రామంబోలి,
యిలంబడుండి, భృకుటీ రమ్యాస్యయై యుండ, శ్రీ
రామాత్యంతిక మంగళోదయముఁ జెప్పంగోరి భూనేత హం
సీ ముఖ్యధ్వనిమంజులంబయి, రతోచితాలయోపేతమై
శ్రీమద్ భక్ష్యరసాసవాదియుతమై, చిత్రాసనంబై, ప్రియా
ధామమ్మంగని రాహుపక్త్రిము సుధాధాముండువోలెక, సుఖ
వ్యామోహంబునఁ జొచ్చి పానుపునావామాక్షిఁ గానకుంప, కా
భూమీశుండు నిజాంగనాసఖిని సంబోధించి కైకేయి లే
దేమేయిందనిపల్క — " ఓ ప్రభువా ! హా ! యేమందు నా నీ ప్రియా
ధామమ్ముందు వసించుచున్న " దనసంతాపమ్ము రేకెత్త ఆ
సీమన్, వృద్ధనృపాలుఁడాతరుణి సచ్ఛీలుండు, పాపావృతన్
వైముఖ్యంబు వహించి, నేలపవళింపన్ జూచె, పున్నెంబువో
భూమింజారిన దేవకాంతవలె, నిర్మూలన్ లతన్ బోలె, సం
దామెం గన్గొని, మైస్పృశించి — వ్యథితుండై కోపమేలా సఖీ!
యీ ముల్లోకములందు మృత్యువశుఁడౌ నెవ్వాడు కీడెంచెనో,
కే మూఢుండవమానమున్ సలిపె, తన్వీ ! నీవు కల్యాణి, వా

హా! దారిద్ర్యమ్మున నేలపైఁ బొరలనేలా? వ్యాధియా? వైద్య వి
ద్యామార్తాండులు నాఁడెరింగలరు! సంతాపంబునకేల?
హా! యీ మే నెంత సుకోమలంబు. మధురం, బీరీతి నేలన్ వృథా
భ్రమంబొందుటకర్హమా? చకితనేత్రాలిన్ భయోద్వేగనే
లా? మే లెయ్యది నీకు? వధ్యు నెవనిన్ రక్షింపఁగాంక్షించె, దే
వే మర్త్యున్ వధియింపఁగోరెదు, లతాంగీ! యానతీవే! యనం
గా, మీ నేత్రయుగాంబువుల్ నిగుడఁ శోకాక్రాంతమై భర్తతో
నీ పాదిక్కున్ బలికెన్, పరాభవముగానీ! వ్యాధిగానీ! ప్రభూ!
యీ మీ ప్రియసఖికిన్ ఘటింప, నిప్పుడీవేఁ గోరెదేనిన్ ప్రతి
జ్ఞా మూలంబునఁ జెల్పు, మేనవుడభీష్టార్థంబు భాషించెద, "నాఁ
గా మోహాంధ్యముఁ బ్రిమ్మ నా దశరథక్ష్మానేత శుభ్రస్మితం
బై, ముగ్ధంబగు దేవి నెమ్మొగమునన్ వ్యాపించు నీలాలక
స్తోమంబున్ సవరించుచుం బలికె నెంతో ప్రీతి నీరీతి "ఆ
హా! మూర్ధాత్మక వివేకుంగవు మదీయ ప్రేమపుత్రాగ్రిమున్
రాముం దున్, సతులందు నీవును సదారాధ్యల్ సుమీ నాకు, మీ
కీ ముల్లోకములందు నీఁదగనిదున్నే? నాకు ప్రాణాధికం
బై, ముఖ్యుండయి, దీపమై, ప్రకృతియై, యానందమై, జ్యోతియై,
కామంబై, ధనమై, స్వధర్మమయి, స్వర్గంబై, లసన్మోక్షమై
క్షేమంబై, కనరాని మూర్తముననే క్షిప్రస్థితిన్ మృత్యువై,
ఆ మీ రాముఁడు సాక్షిగా, విహితపుణ్యంబంతయున్ సాక్షిగా
ఆమోదంబున ప్రాణనేత్రి వగు నీ వర్థించు కార్యంబు, మత్
సామర్థ్యమ్మున సంఘటించెద, చెలీ! సంతోషపూర్ణుండనై
నే మర్థించెదొ తెల్పుము అంచు శపథం బీరీతిఁ గావింపఁగా
మోమోటంబు త్యజించి మృత్యుభయదంబుల్ పాపపూర్ణంబులౌ
నీ మాటల్ గొనె కైక ఈ ప్రతిన మీ రీక్షింపుఁడో చంద్రుఁడా!
ఓ మార్తాండుఁడ! ఓ దివంబ! నభమా! ఓ యగ్ని హోత్రుండ! ఓ
భూమీ! నీవిదియాలకింపు, మిపుడే భూమీశుఁ డేమాడెనో

ఈ మీరందరు నాకుసాక్షులు! "ప్రభూ! యీయాత్మజున్-
బున్నెమున్

ప్రమాణ్యంబుగఁజేసిపల్కితివి! ధర్మజ్ఞుండ, వస్మన్మస్
రామా! నీవువినాయొరుల్ గలరెనన్ లాలింపు, మున్నొక్క సం
గ్రామంబందుభవద్రథంబునకు సారథ్యంబుగావింపుచున్
నామాంగల్యముఁగాచుకొన్నప్పు, డటన్ నాకున్ వరద్వంద్వమున్
శ్రీపార్తీ! తమియచ్చియుంటి, వవినిక్షేపించితిన్ నీకడన్,
స్వామీ! నీకదిజ్ఞప్తియున్నదిగదా! సత్యప్రతిజ్ఞుండవౌ
ర్యా! మత్తృష్ణఘటింపు, మీయనిమెడన్ బ్రాణంబుపగ్గింపు," నా
భూమీశుండు వలందవుల్కొను మృగంబున్ బోలెతద్వాగ్వశుం
డై మారాడక, "అట్లెయిచ్చెద" ననన్ హర్షించి "రాజేంద్ర! మీ
రాముంభూవిభుఁజేయఁగూర్చిన సమారంభంబుభంగింప, ను
ఆ సామగ్రిన్ భరతాభిషేకమునకై సంధింపు, ము-ఈలగ్నమం
దేమీ రాముఁడు దండకన్ బదియునాల్గేండ్లుండ కృష్ణాజిన
శ్రీమద్రివ్యాజటాకలాపుఁడయి వేంచేయఁగ శాసింపుమా"
నా, మూర్ఛిల్లి ఒకింత తేరుకొని "హా! నాకెక యిట్[illegible]నా?
యీమాటల్ కలయా? మనోభ్రమణమా? హేదోసుజాయోగమా
రాముండా? భయదాటవీగమనమా? రామా! మనోరామ! యే
దోమాయాస్మృతిగల్గెనా' యని నృపుండూహించుచున్ ఘోరమూ
ర్ఛామగ్నుండయి దీర్ఘకాలమున సంజ్ఞంబొంది "రాజేంద్ర మా
రామున్ భూవిభుఁజేయ గూర్చిన సమారంభంబు భంగింపకు ఆ
సామగ్రిన్ భరతాభిషేకమునకున్ సంధింపు మాలగ్నమం
దే మీరాముఁడు దండకన్ బదియునాల్గేండ్లుండ, చీరాజిన
శ్రీమద్రమ్యజటాకలాపుఁడయి వేంచేయుంగ శాసింపుము అన్
భీమధ్వాన కఠోరవాక్ కులిశముల్ వేధించి ఆత్మశ్రుతి
శ్రీబూర్గంబులఁజొచ్చి హృత్కమలమున్ ఛేదింప నిష్పక్షమై
భూమిన్ గూలిన పక్షివోలె శిథిలాత్ముండై సమీపస్థితన్

భీమవ్యాఘ్రినిఁజూచు లేడివలె తన్నింజూచి కంపించుచుఁ
రామా! యంచును మంత్రిపుద్ధభుజగేంద్రింబట్లు నిట్టూర్పుచున్
భూమిన్ దీనతఁజూచుచుండి వెనునిర్పృంబోలు నేత్రాలచే
భామన్గాల్చునొకో యనంగనుచు కోపస్ఫూర్తిఁ గైకేయిఁబో

నీమూఢత్వన్ బలికెన్ నృశంస! అవినీతీ! నిర్దయా! దుర్మతీ!
రాముండే మొనరించెనే త్వదపకారంబు ఏను నీకెవ్వనే
నేనేలోపము సంఘటించితినె? నీకిట్లాడ నెట్లాడె నోరు?
ఓ మాయావిషసర్పమా! తెలియనయ్యో! రా కొనసాగించు నా

ధామంబందు వసింపఁజేసితిని ధూర్తాచారిణీ! నిన్ను శ్రీ
రాముఁ జీవసమూహమంతయు సమారాధించు పాపాత్మురా
లా! మాతృత్వచిత్తస్ఫూర్తి నిక్కొలుపలేదా రాఘవుంపు? ఆరణ్యా
శ్రమమున్ ప్రాప్తిఁజేయఁగాఁదగునె? నిర్దోషున్ లసద్భాషు నే

నే మాశ్రీన్ ద్యజియింతు లోకులకటా! యేమందు రిన్నింక ఛీ
ఛీ! యన్నింతురె! లోకమూరవివినా జీవింపవచ్చున్ గదా
రామున్ రాముని వీడి జీవితము నిల్పన్ వచ్చునే యేల నీ
కీ మాత్సర్యంబు ఘటిల్లెనిట్లకట! సన్నిద్ధింపనా? రాజ్యల

క్ష్మీ మోహంబుననా? అట్లైన నభిషేకింతుఁ సముత్సాహినై
శ్రీమంతుండయి నీసుతుం డేయిఁక ధాత్రిఁ బ్రోవనిమ్ము యేల శ్రీ
రామున్ కంటకపూర్ణదుర్గమ మహారణ్యాల కంపింప? బా
లా! యుఁ నీవును జ్యేష్ఠపుత్రుఁడు గుణాలంకారుఁడౌ రాముఁడే

శ్రీమద్ భూరమణుండుగాఁదగు 'సుతశ్రేష్ఠుండు'గాఁ బల్కలే
దా? మాధుర్యగుణ ప్రసన్న శుభవిద్యారమ్య నీలాంగుఁడౌ
రాముండున్ భరతుండు నీకొకటిగా రంజిల్లలేదా? సఖీ!
యీ మాయాకపట ప్రవర్తనము నీకేనాతి బోధించె? త

న్వీ! మా రాముని దానవీరుని దయావీరున్ తపస్త్యాగ వి
ద్యామైత్రీ శుచితార్జవాదియుతు భూతాధారు ఘోరాటవీ
సీమంజేర్తువె? సాగరాంత వసుధాసీమన్ సమర్పించి యీ

నామార్థంబు భవత్పదాబ్జములచెంతన్ నిల్పుదున్ సన్నురే
పో మాపో చనువృద్ధుఁగాన్పుము అని యెంతో వేఁడుచున్ శోకమూ
ర్ఛామగ్నుండగు భర్తఁగన్గొనియు రౌద్రాకార కైకేయి యీ
ట్లీమోక్తుల్ వచియించె "ధార్మికుఁడవై విఖ్యాతి వర్తించు నీ
వే! మోహంబున తాపమొందనిఁక నేదీ ధర్మము? ఉర్వీంద్ర యీ
భూమీంద్రుల్ "సతికిచ్చియుండిన వరంబుల్ దీర్చి తేనాగ నీ
వేమం? శైవ్యత్తె సత్యవ్రతున్ నిలిచెనా యీమేను గత్ కాంత కే
నామోదంబున నిచ్చియుండిన వరాలర్థింపనీ నైతి అం
చేమేఁగాక్కెదవే? అలార్కశిఖులర్థీప్సన్ స్వనేత్రంబులి
ష్ఠామిథ్యాత్వము గష్టనీయక ప్రతిష్ఠంబొందె? సాధ్వీధ్రువా
రామున్ రాజుగఁజేసి తజ్జనని నారాధింతువే నిన్ను నీ
శ్రీమత్పాదము చెంత ప్రాణము విసర్జింతున్ ప్రభూ! నాకు శ్రే
యోమార్గంబదియే" అనన్ విని నృపుండా సత్యచింతాయుతుం
డై మంత్రావృతపిప్యుఁడౌ భుజగరాజప్లు దురాచారిణీ!
వామా! మంత్రులు చుట్టముల్ గురులు సంభావించి సాక్షిన్ ప్రతి
ష్ఠామూలంబుగ యౌవరాజ్యపదవిన్ సంధించి యిట్లేల సం
న్నామంత్రి సకలప్రజల్ వెరపులేదే? లజ్జలేకుండ నె
ట్లీమాటల్ వచియింపఁగల్గితివి? సంప్రీతిక్రియాలాప భా
ర్యామర్యాద వెలార్చు దేవి ప్రియపుత్రైశ్వర్య కౌసల్య స
న్నామంచున్ దలఁచున్ విభున్ విడిచి తానెట్లుండు స్వదేహ? శ్రీ
రామారణ్యగమంబు తత్ ప్రియపితృ ప్రాణప్రయాణం బొకం
డౌ మూర్తంబున నేఘటిల్లు నిదిసత్యంబు ఈవు వైధవ్య లీ
లామాంగళ్యముఁబూని నీసుతునితో రాజ్యంబుఁ బాలింతువు ఆ
హా! మూఢుండ విషాప్తి మన్మదిర సల్లాసించితిన్ నిన్ను కాంతా
తా! మోహాంధు డనార్యుఁడీతఁడని రథ్యంబోవు సన్నీ ప్రజా
భూమంబంతయు ధిక్కరింపదె? సురాపున్ బ్రాహ్మణుంబోలి నా
సామంతుల్ కులవృద్ధులున్ బ్రజలు విజ్ఞానుల్ సమీపించి శ్రీ

రాముం డెక్కడ నన్ను నేమనెద ? ఘోరార్తస్వాంత నిన్నుఁ గాఁ సతీ
వ్యామోహంబున మద్గళంబు నధరింపన్ రజ్జువై నీవు భా
మా ! మద్గ్రీవని బంధనంబు నొనరింపంబూనియున్నావు అహో !
కామాంధ్యంబున మృత్యువీవని యెఱుంగన్ జాలనైతిన్ ప్రియుం
డౌ మా రాముఁడు ! వెళ్లెనాయన "కుమారా! కావకుంబో" మన్ననం
గా మా రాజుఁడు ! "తండ్రి ! చిత్త"మను శోకంబొందఁడు

అయ్యో ! మదా

జ్ఞా మర్యాద నతిక్రమించుట మదిష్టంబంచు భావింపఁడు ఆ
హా ! మిథ్యావచన ప్రయుక్త కపటవ్యాపారముల్ లేని సద్
ధీమంతుండితఁడు ఈకులంబున కకీర్తింగూర్చినావు ఆ కళా
ధాముం డాప్రియమూర్తి యాసుజనుఁడా ధన్యాత్ముఁడా కోమలు
శ్రీమద్గేహుఁడు నేడు ఘోరవిపినార్తిన్ గాంచ నన్నెంచెనే ? ధీ
భావుల్ స్వార్థపరాయణుల్ ! శఠలు ! సర్వస్త్రీజనంబందు సద్
భావముల్ లేరసఁజాలను ఈ భరతమాతన్ నిందఁగావింతు స
ర్వామోదుండగు రామునంపిన నమస్త్రంబొంద దే లోకము ?
ఆ రామున్ గన్గొనునంత సహానన సమారంభంబగున్ నాకు మా
ప్రేమల్ తండ్రికి కోమాశ్ళయం చెచటఁ గాన్పింపంగరావు ఇంద్రుఁడీ
భూమిన్ సర్వముఁ గూర్పకున్నను జనంబుల్ జీవముల్ దాల్త్రు శ్రీ
రాముండిచ్చోటుఁ బాయఁజూచిన జనవ్రాతంబు జీవించునే ?
రాముం జేనును లక్ష్మణుండుఁజన నీరాజ్యంబునన్ మద్విత
స్తోమంబున్ బరిమార్చి మదిప్రియులయందున్ బ్రీతులై దుర్నయ
ప్రాముఖ్యంబుగ నీవు నీభరతుఁడున్ బాలింపుఁడీధాత్రి శ్రీ
రామద్రోహ మొనర్చు నీ రసన యేలా ! చీలికల్ గాదు ? దీ
ర్ఘామర్షంబున మండిపోయినను శోకాక్రాంతనైనన్ కటు
వ్యామోహంబున నేలపైఁ బొరలినన్ బాపాత్మురాలా ! యిఁకే
మేమేఁ జేసిన నీ యభీష్టముల నేనీఁజాల నా వంశముల్
నామానంబును ప్రాణమున్ హృదయమున్ ధ్వంసంబుగావించు నీ

మోమున్ జూడఁగనోల్ల నాకొడుకు రాముండింక లేకున్న నా
కామోదంబెటులగ్గలు? పత్నివని నిన్నర్ధింతు నీ పాదముల్
నామూర్ధంబున సంస్పృశింతుఁగృపనన్ రక్షింపుము అంచుర్ విభుం
డౌ మర్త్యేశుఁడనాథుఁడట్లు యితనుం బ్రార్థింప దూరస్థయై
వైముఖ్యంబు వహించె కాంత అతఁడున్ వ్యాధిష్ఠునింబోలి తద్
భూమిన్ మూర్ఛిలెను అంత నా మగలన్ బోధించి "సత్యవ్రత
శ్రీమంతుండవు! మద్వారాలొనఁగి కీర్తింగొమ్ము! అనన్ "నాకున్
రామున్ రామునరణ్యదేశమున కేలాపంప నిందీవర
శ్యామున్ బద్మదళాయతాక్షు వినరత్నాలన్ భవద్వ్రతస్థిరున్
స్వామిర్ జేయుదు సుందరీ! సుదతి! శంపాకాంతి దివ్యాంగి! శ్రీ
లా! మాంగళ్యవతీ! సతీ! యనుచు నాలాపింప లక్ష్యింపకా
హా! మారాడక యుండె, రాజు వ్యథనొంద్దియుండె కేయేగ శ్రీ
రాముం జూడఁదలంచె భూపతి ముహూర్తంబుర్ సమీపించ నం
నా మాలా విమలాపణ ధ్వజసుకీర్ణంబౌ నయోధ్యాపుర
శ్రీమార్గంబున శ్రీ వసిష్ఠుఁడు మహర్షిశ్రేష్ఠుఁడేతెంచి తన్
ధామాభ్యంతరమందుఁ జేరి నిలయద్వారస్థుఁడై సాగ్రహన్
శ్రీమంతుండగు నా సుమంత్రు సచివున్ శీలించి నారాక శ్రీ
భూమీశానునితో వచింపుమని సంబోధింప వాఁడేగి "స్వా
మీ! మేల్కాంచుమ్ము! జయమ్మునీకు శశియున్ మిత్రుండును
దేవేంద్రుఁడున్
శ్రీమచ్ఛక్తులఁగూర్తుగాత"మని జేజేలిచ్చి బోధించి శ్రీ
కామగ్లానుమలోచనుండయిన లోకాధీశునీక్షించుచున్
జేమోదప్పక ఘటియించి భీతిఁగొని కించిద్దూరమందుండ మా
యామంత్రిజ్ఞ లతాంగి యిట్లనె "సుమంత్రా! రామ పట్టాభిషే
కామోదంబున రాత్రి మేలుకొని నిద్రాక్రియత్నుఁడయ్యెన్ ప్రభుం
డేమే శంకవహింపకీవరిగి రాజేంద్రాత్మజుర్ సద్యశః
కామున్ రాముని దోడితె"మ్మన నహో! కళ్యాణమాసంచు నెం

ళో మోదంబున సామజాశ్వసుభటస్తోమాన్వితంబౌపుర
శ్రీమార్గంబును జూచుచుండని మణిశ్రేణీవిరాజన్మహో
జ్జ్వలమాలంకృతమై, శరద్ఘనసుదీప్తంబై, మహేంద్రోల్లసచ్
ధామంబట్లు వెలుంగు రాఘవుని సౌధంబున్ విలోకించి,-తద్
ద్వా మాధ్యంతరమందిరమ్ములని రాజాంకకక్ష్యంబొచ్చి నా
నా మాంగల్యైకథాభిధానకృతి సన్నాహంబునీక్షించి శ్రీ
రాముండున్న వివిక్త కక్ష్యంగని హర్షంబొంది ద్వాఃస్థా
రామాత్యక్షులచే నిజాగమన వార్తం దెల్పి సౌవర్ణశ
య్యామధ్యంబున, సీతతోఁ గొలువ, చిత్రాన్వితుఁడౌ చంద్రు న
ట్లా మోదంబున సంస్థితుండయిన సూర్యాంశుప్రభాజ్యోతిఁ, శ్రీ
రాముఁ జూచి, నమస్కరించి నమ్రుఁడై, రాజేంద్ర! కైకేయితో
భూమీంద్రుండిం భవన్నిరీక్షణసుఖంబుఁ బొందఁగోరెఁ. ప్రభా
రామా! శీఘ్రమరమ్మనన్ పరమహర్షంబొంది "దేవి! శుభాం
గి! మాతల్లియుఁ, దండ్రియుఁ, మదనురక్తింబూని సమకూర్చి దే
దో మంత్రించుచున్న వారు, హితుఁడౌ దూతన్ సుమంత్రున్ లసచ్
ఛామ్యుం, బంపిరి! పోయివత్తునని శ్రేష్ఠా!" అంచునాద్వారమా
రామారత్నము వెంటనంటఁజని శ్రీరాముండు ప్రహ్వాంజలి
శ్రీమంతుండగు లక్ష్మణుంగని సువాజిభ్రాజితంబై, సుఖా
రామంబౌచు, పయోదనాదము విశాలంబౌ రథంబెక్కి లో
కామోదంబగు సూర్యతేజమున నేగన్ తద్రథాంతస్థమా
సీనున్ ఛత్రము చామరంబుఁగొని నిల్చెఁ లక్ష్మణుం, డంత భే
రీముఖ్యధ్వని వందిగానములువర్తించెన్, లతాంగుల్ సుమ
స్తోమంబుంగురిసించి, "రోహిణి సుధాంశుంబోలి శ్రీ సీత మా
రాముంగూడె కృతార్థురాలనుచుఁ" బల్కన్ వించు దివ్యాలయం
బై, ముఖ్యంబగు రాజమార్గమున దీవ్యన్మేఘమాలోపమం
బై, మాణిక్యసమేతమైన పితృగేహంబున్ సమీపించి, తద్
ధామప్రాంతమునందు తేరుడిగి, మర్త్యశ్రేణినిఁ ద్రోల్పి యా

ధీమంతుండు పదాతియై యరిగి, కాంతిబాసి నిస్పృహత్వంబై
యామోదంబుఁదొలంగి, యాసనమునందాసీనుండై యుండు ఆ
శ్రీ మత్తాత పదాభివందనముఁ గూర్మిఁ జల్పి, కైకేయికిన్
చేమోడ్పున్ దమిఁగూర్చి నిల్చినను శ్రీనన్ సవిశ్రాంతిం గనుమనన్
రామా! అంచుపచించి బాష్పసంప్రత్తనేత్రాంభోజుఁడు, హీనుఁడు, దా
పైమాటల్ మరిపల్కలేక, శోకింపంజాలఁడయ్యెన్. భయా
భ్రాంతమంబైన తదీయాననమున పూర్వంబున్ బరికించుచున్
హామునందొక్కనయట్లు రాముఁడును విభ్రాంతిన్ విశీర్ణాంతఃకరణుఁడై
యేమో! నాయన వత్సలత్వమున సన్మించకుండెవ్వో! సద్ఘా
ఘామర్ష జ్వలితాత్ముఁడయ్యెను, నన్ను గన్నతల్లి మాతాత్రిన నెం
తోమన్నించి, కవుగలించి, ముదితాత్ముండై పలుకరింగు, నా
తో మాటాడఁడు దేహదుఃఖమొ? మనోదుఃఖంబొ? సంతాపమే
దో మాతండ్రికిఁ గల్గలేదుగద! అయ్యుండోటునకు మాంద్యమే
దో! మాతా! ప్రియదర్శనుల్ భరతశత్రుఘ్నుల్ 'గిరివ్రజన్ను' ల
త్యామోదంబున నున్నవారుకద! నేనజ్ఞానయుక్తుండనై
యేమేదోసముఁ జేసియుంటినుగదా! యీ సత్యమింతైన, నిం
దీ మాడ్కిన్ వెతఁజెందనేల? పితృసంప్రీతిన్ బ్రసన్నింపకే
భూమీశాజ్ఞఘటింపకొక్కనిముసంబున్ జీవముల్ నిల్ప నా
హా! మున్నెన్నఁడులేని యీ వికృతియేలా తండ్రికిం గల్గెనో?
నామీఁదన్ గరుణించి తెల్పు" మనినన్ గైకేయి నిర్లజ్జయై
యేమాత్రంబును గొంకకిట్లనియె "రాజేంద్రుండొకింతైన నా
కామర్షవ్యసనాది సంగతుఁడుగా వర్తింపనున్నాఁడు నీ
వేమందోయని భీతుఁడై పలుకఁడే యేకోర్కెలీడేర్పఁ బ్రతి
జ్ఞా మూలంబునఁ బల్కెఁదానవి యవశ్యంబీవు గూడ న్ప్రతి
జ్ఞా, మూలంబున సంఘటింతునని దీక్షం గొమ్ము, వాక్రుత్తన్" నా
రాముండున్ వ్యథితాత్ముఁడై పలికె "పితాజ్ఞన్ నిరాసింపఁగా
నేమూర్ఖుండనె? అగ్నిహోత్రమున నేనిం జొచ్చువాఁడన్" విషం

నే మహారాజక తాత్రిపుడున్, పితృహితంబె చేనొనర్తున్, 'పత్రి
స్త్రీ' మహాలంబునఁ జెప్పచుంటి, ననృతాచారుండఁ" గానన్న శ్రీ
రామునిం జూచి" సతీల్యుఁడా విభుని సంగ్రామంబునన్ బ్రోచుచో
ధర్మమిందమ్రింపు ఘటించియుండినవరంబుల్ నేనుయాచించితిన్
గర్వమిగ్, శ్రీభగతాభిషేకమునొనర్పన్, ధీరుఁడా నీవు నే
నే మహారాజక గంసకన్ బదియునార్గింట్లుండు, కృష్ణాజిన
శ్రీనర్పిన్యజటాయుక్తుండవయి నేంచేయుంగ, కానన్సుణ
శ్రీనన్నిన్యుఁడునీవు నీజనకురక్షింపందగున్, సత్యవాక్
పాత్రమాణ్యంబును బాయకుండు" అనిదుర్వాక్యుల్ ప్రసాదింప, శ్రీ
రాముండేమియుశోక మొందక గభీరస్వాంతుఁడై యుండ, శో
కానందిసర్వధితాగిన్యుఁడు యొ్య జనకుం, డా నామహారాజు "తా
త్రీ! నిన్నుండిత్రియనుజ్ఞమీరను, జటాకృష్ణాజినాదుల్ తప
న్నానగుర్లిసి కాన కేగెద మదాచార్యుండు ధర్మాత్ముఁడీ
ప్రమాణ్ంబున చింపకుసిగ్ల హృదయంబెంతే వెతంజెందాన
య్యా! మధ్రిభుకున ప్రచోదితుఁడనయ్యున్ సర్వమీనేస్తు, గా
ప్ప మహాపండిత్రివిధిగింప, నీకునుపిత్రియంబైయుండు నాత్యల్ప మీ
భూమిరాజ్యమునిచ్చుటెంత ? పరిసంపుం దెల్పి, దూతల్ మహీ
స్వామిన్ సింధరతేందాత్రిదోడుకొని రాజాపింపు బాష్పకులం
బు మహాన్యయసమాగడింపు," మన "సత్యాసక్తిశోనున్న నీ
కేనిం రాజ్యంబువిలంబసంబోధవనీ, నిందుండి శీఘ్రంబని
ప్రస్థానింపగనునీవు నీజనకునాశ్వాసింతు, స్నానాదికం
బి మిండింది్రమొనర్పఁ, దీనగరమందీవుండు నందాక," నా
గీము నృవన్ విని మాగ్రితుండయిన యుగ్రీనాథుఁడై కేత్రి శ్రీ
రామేందుంతుం కశాహతంబగు హయేంద్రంబట్టులందుండి ని
ప్రస్థానంబొందఁదలంచి, యిట్లనేధనాసక్తుండఁగా, నీపత్రిజా
స్వామిత్వంబునఁగోర్కెలేదు, భవదిచ్ఛన్ దెల్పి శాసింప త
ల్లీ! మారాజుమనే? వరద్వయముతండ్రింగోరి బాధింపనే

లా! మత్పుత్త్రి గ్రహింపనైతి! ఏకనాలస్యంబుగా వినిన, నే
డే మాతల్లికి సీతకుం దెలిపి నీయిచ్ఛం బ్రవర్తింపు మనన్
" స్వామిత్వంబునవహించి మత్పితకు తాత్పర్యంబుగాఁ జేసి సద
ర్త్య మదాజ్ఞలనిర్వహించుట, స్వధర్మం, " బంచునామాటగా
శ్రీమద్భ్రాతకుఁ జెల్పు" మన్న వినిధాత్రీధర్త బాష్పాకులుం
డై మోహంబునఁ జెడ్డ శోకసహితుండై, రామచంద్రుండు సి
ప్పాయముండై మతిఁ బాసియున్న పితకుండై కేయనన్ మొక్కి, ఆ
ధ్యానంబుల్ విసనాడి బాష్పయుతనేత్రన్నంత సోదరున్ సం
సౌమిత్రింగొని నిర్వికారుఁడయి కౌసల్యాశుభాంగసద్మ
శ్రీమార్గంబున నేగి ధ్యానయుతమూర్తిన్ సంతోషాసనస్థితనా
శ్రీమాతన్ గని, దీవనల్ వడసి, యాత్మకాంతయున్ దల్చి నా
నామార్గంబుల నారడించి ప్రియకాంతం సీతం జాలించి ప్రీత
ప్రేమాలాపనశంనదుండగుచు తానిర్మలన్ "నీవు" వద్దంచు నా
రామందోడ్కొని యోగనిష్టపడి తానేతేర్చి దుర్గారణ్య
సీతన్ సేవలొనర్పఁ గోరిన మహాశీలున్, శుభాంగుడు నా
సౌమిత్రిం దన వెంటవచ్చునని సమాశ్వాసింప, వాఁడున్ సుమి
త్రా మాతాజ్ఞ గ్రహింపనేగి వనవాసత్వన్ జెల్విపార్థింప " హా
హా! మేలయ్యెను! రామునిన్ దశరధుండంచుకన్, మహీపుత్రి బు
త్రా! మారూపముగా, నరణ్యముఁ నయోధ్యా సన్నిభంబుగా
ధీ మన్నించి సుఖింపనేగు, మనియూధీరాత్మ దీవింప, నె
మ్మోముత్పుల్లత నొంద, లక్ష్మణుఁడు రాముం జేరె, నానాధన
స్తోమంబుల్, గజగోసహస్రములు సంతోషమునం బోసిచ్చి, వి
ప్రామత్రాదిమునీంద్రులన్ ద్విజులసంభావించి సౌమిత్రియున్
రామారత్నము వెంటరా, పురజనవ్రాతంబు శోకింప, శ్రీ
రాముండంతపదాతియై, చని " మహారాజేంద్ర! సీతాసతిన్
సౌమిత్రింగొని, కానకేగెద, ననుజ్ఞం గూర్మిసంధించి పం
డ్రీ! మమ్మంపుము వేగ రాజ్యమునుగానీ, సీతఁ గానీ, లసత్

కామవార్తముఁగాని, స్వర్గ సుఖముంగానీ, మదిం గోర దే
వా! ముఖ్య ప్రియమైన సత్యమును మత్ప్రత్యక్ష. దైవంబవౌ
భూమీంద్రున్ నినుఁ గోరుచుందును ప్రభూ! పూర్ణప్రభావుండవై
శ్రీమంతుండవు క్షోభ మొందక శుభాశీస్సుల్ ప్రసాదింపు మీ
భూమిన్ వహా భరతుండు ప్రోచును వ్రతంబుల్ నిల్పి సత్యప్రతి
ష్ఠా మర్యాద సహింపు" మంచు మునివేషంబూని హాహా రవం
బై మాంగళ్య విహీనమై యరుచిరంబై మూర్ఛితంబైన త
ద్ధామంబుం ద్యజయించి యప్పుడు సుమంత్రానీతమై దివ్యమై
భామంతంబు మనోహరాద్భుత జవాశ్వంబౌ రథంబున్ శుభ
కారిముం డెక్కి సతీ సహోదరులతో గంభీరభావంబున
మౌనముం బాయక యుండ నేగ నెడ "బాబూ! నాయనా! తండ్రి మీ
రో మమ్ముం గొనిపోవవే" అని ప్రజాస్తోమంబు వెన్నాడ నె
ట్లో మోసంబున వారలన్ విడిచి ధీరోదాత్తుఁడై యేగి సద్
గ్రామంబుల్ గనుచుం గ్రమించి తమసాఖ్యన్ గోమతీస్యంది కా
నామంబుల్ గలహ్రదినుల్ గడచి పుణ్యంబైన గంగానదీ
శ్రీమత్తీరముఁ జేరి ఆత్రిపథగన్ శ్రీవిష్ణుపాదచ్యుతన్
శ్రీమత్క్రౌంచనినాద ఫేనలలిత శ్రీహాసినిం జూచి తత్
సామీప్యంబగు శృంగిబేరపురమున్ శాసించు ప్రాణప్రియున్
ధీమంతున్ గుహుఁ గౌఁగిలించి నిజవృత్తిం దెల్పి అందెంగు దీ
నామన్న్యాజము నీడ కేఁగడిపి దీనస్వాంతుఁడౌ సారథిన్
ప్రేమన్ దక్షిణపాణి నంటుచు గృపన్ వీక్షించి ఓయీ సుమం
త్రా! మేమింక మహాటవీస్థలిఁ బదకాంతిన్ బవర్తింతు మ
న్నా! మా నాయన చెంత కేగుమని సంతాపంబు శాంతింప నా
నా మార్గంబులఁ దెల్పి పంపె శుభవానప్రస్థరీతిన్ జటా
స్తోమంబూని మహర్షులట్లు నృపపుత్త్రుల్ వెల్గిరంతన్ గుహు
స్వామి ప్రేరితమైన నావ సతియున్ సౌమిత్రియుం దాను శ్రీ
రాముం డెక్కి నదిం దరించి చని, మార్గంబందు క్షేత్రస్థలిన్

ష్యామాంగల్యా నిధానమైన యమునా గంగా మహాసంగమ
ప్రాముఖ్యంబు ప్రియాగస్థాని భరద్వాజాశ్రమంబొంగిరి తత
ద్ధామణిగస్థాని మొక్కి, తత్ కథితసంధన్ గొంటు చంద్రల్లతా
రామంబై, మధు పుష్పపల్లవ ఫలఫ్రాజదచ్ఛాక్రాంతసా
సీమన్, కోకిలపాళి 'కూ' యను శిఖి కేగ్రిణ ప్రశ్న 'కే' యుంచెం
పై మాధుర్యమునింపి సొంపొసగ సంపా చిత్రకూటంబున
త్యామోదంబునఁ జూచి లక్ష్మణకృతంబౌ పర్ణశాలన్ యథా
శ్రీ మాంగళ్యముగాఁ బ్రవేశ మొనరించెన్ రాముఁడానందియై

—: భరతుఁడయోధ్యకు వచ్చి తల్లిని బ్రశ్నించుట :—

సామంత్రోక్తి సుతుండరణ్యగతుఁడౌ చందమ్మునాలించి, జ్యే
ష్ఠా మధ్యాలలనామణుల్ దశరథస్మాకాంతుఁడున్ శోకవే
గా మందజ్వర పీడితాత్ములయి నిద్రాయత్తులైరి అంత హా
రామా! రాఘవ! హా పితృప్రియ! శుభాలాపా! సుతా! యంచునా
భూమీశుండు తపించి యేడ్చి మరణంబుంబొందె హాహారవం
బై మూర్ఛిల్లె ప్రపంచమంతయు, వసిష్ఠాదుల్ త్వరాన్వితులై
సామర్థ్యాన్వితులైన దూతలమనీషాబాతురీ సద్గుణ
స్తోమోపేతులఁబంపి శ్రీ భరతశత్రుఘ్నద్వయయిన్ శీఘ్రదా
నామంత్రింప, గిరివ్రజంబనుపురంబందుండి ఆఘీనులా
శ్రీ మత్సోదరులయోధ్యకేగిరి అట తండ్రింజూడఁగానేగి, త
ద్ధామంబొప్పఁబోలంగియుండుటకు సంతాపించి, ధర్మజ్ఞుఁడౌ
ధీమంతుండు మహాత్ముఁ, డాభరతుఁడార్తిన్ దల్లికిన్ మ్రొక్కినన్
శ్రీమూర్ధంబుస్పృశించి, యంకమునసాసీనుండుగాఁ జేసి, "తం
డ్రి! మీ తాతయు మామయుంగుశలులే? నీకున్ సుఖంబే"? అనన్
క్షేమంబెల్లవచించి, "స్వర్ణలలిత శ్రీశాలి నీశయ్య యే
లా మాంగల్యముఁ బాసియున్నది? ప్రజాహ్లాదంబుగాన్పింప దే
లా? మా తండ్రినిజూడవచ్చితిని, లేఁడాయిందు? తల్లీ!" అనన్

వ్యామోహంబునఁ గైకయిట్లనియె "వత్సా! సర్వభూతంబులున్గ
దామెచ్చోటికి నేఁగు నాగతికి నాధర్మాత్ముఁడున్జేరె," నాఁ
భూమింగూలి మహారవంబునకరంబున్ భ్రాంతిచేతస్కుఁడై
ప్రియాలాపములాడి యేడ్చుచు "ధరిత్రీభర్త రోఁగవ్యాధిచే
భూమింబాసి త్రివిష్టపంబునకుఁదాఁబోయెన్ గృతార్థుండు శ్రీ
రాముండెక్కడ? భ్రాతయున్ బిరాయు సర్వంబాతఁడే నాకు త
ల్లీ! యూరింక్రగతించుననప్పుడెదిపల్కున్, చెప్పవే" నాఁగ "హా
రామా! రాఘవ! హాస్నుషా! జనకజా! హాలక్ష్మణా! అంచు శ్రీ
ధాముండావిభుఁడేడ్చి లక్ష్మణుని సీతంగూడి యేతెంచు శ్రీ
రాముంజూచెడివారె ధన్యులనుచున్ బ్రాణంబువర్జించి స్వ
ర్ధాముండయ్యెను" అనంగ సీతయుసుమిత్రాపుత్రుండుందోడుఁ రా
రాముండెక్కడికేగెను? అంచు జననింబ్రశ్నించి "తత్సుందరిన్
సౌమిత్రింగొని దండకాటవికి శాంతస్వాంతుఁడై యేగె" నా
రాముండేయపరాధమున్ సలిపె? ధర్మజ్ఞుండుభూనాథుఁ డా
ధీమంతున్ వనికేలపంపెను అనన్ బ్రీతింబల్కెఁ గైకేయి, "శ్రీ
రామున్ రాజ్యరమాలలాముఁగనొనర్పన్ రాజయత్నింపఁగా
నీమేలెంచి వరించితిన్ వరములన్ రెంటిన్ సుతా! నిన్ ధరా
స్వామింజేయఁగ, రాముఁగానకనుపన్, సత్యబద్ధుండౌట నా
భూమీంద్రుండవిసమ్మతించె ప్రియరాముండంత ఘోరాటవీ
సీమంజేరె కృశించిమీపితగతించెన్ రాజ్యమై మత్కానా
రా! మన్మేలుము అనన్ మదిన్ భరతుఁడారాటంబు సంధిల్లన్గో
కామర్షజ్వలితాత్ముఁడై పలికె "సౌఖ్యధ్వంసినీ! దుశ్చరి
త్రా! మద్వంశవినాశినీ! పరమధర్మాత్మున్ బితన్ జంపి శ్రీ
రాముండాపసుఁజేసి, నీవొసఁగు నీరాజ్యంబునేనొల్ల దు
స్సామర్థ్యమ్మున నెంత చేసితివె! కౌసల్యా సుమిత్రాదులా
మామాతల్ ప్రియపుత్రశోకమున నేమాడ్కిన్ విలాపించిరో
రామార్హంబగు రాజ్యమున్ జడమతుల్ రక్షింపఁగానేర్తురే?

యీ మోహోదయ మిాకు బుద్ధియును నీకెట్లబ్బె ? నీకోర్కెఁ నే
నేమాత్రంబు ఘటింప, నెట్టి నరకంబె నీ కుపసర్పంబె, నీ
మోముంజూచిన పాపమబ్బు, రఘురాముండిట్టు ఘోరాటవీ
సీమన్ గష్టములొంద భోగములతోఁ బ్రొంగంగ నే నేను ? శ్రీ
రాముందోడ్కొనివచ్చి, తత్పదముల్ రాధింతు ను " అంచన్నడు
శ్రీమంతుండయి పెద్దతల్లి పదముల్ సేవించి సత్రికత్రియుల్
సామర్థ్యమ్మున నిర్వహించెను అప్పడా శత్రుఘ్నుఁడా సుక్షిణా
దామాద్యన్వితిఁ గాంచి మంథరను ఘూర్ణన్నింతి నండించి స
ర్వామాత్యుల్ బ్రజలుఁ వసిష్ఠుఁడును తత్ పట్టాభిషేకంబుఁదా
మామంత్రింపఁగ రాము నెంచి కలహంసారావుఁడై యేగి శ్రీ
రాముండీయిల నేలనర్హుఁడతఁడీ త్రైలోక్యమున్ గూడ స
త్సామర్థ్యంబున నేలజాలిన శుభాచారుండు నే నేలనీ
భూమిన్ రాఘవుఁడున్న దుర్గమవనంబుం జేరి ప్రార్థించి శ్రీ
రాముందోడ్కొని తెత్తు నాయనఘుఁ డీరాజై నను నేల్పుల్ సన
శ్రీమార్గంబులఁ జక్కఁ జేసి శిబిర శ్రేణిన్ వినిర్మింపు, శ్రీ
సీమన్ గల్గిన రామభక్తులు గుణశ్రీయుక్తులుం గూడి నా
తో మాయన్నను జూడరం,"డని సుమంత్రుల్ సైన్యముల్ సత్ప్రజా
స్తోమంబుఁ రథసామజాశ్వములు బంధువ్రాతముఁ వెంటరా
నామోదంబున నేగి గాంగజలమం దార్యక్రియన్ దీర్చి నా
నామత్స్యంబులు మాంసముల్ మధువుఁగా నర్పిల్ గా సమర్పించుచున్
జేమోద్యుంగ దియించి నిల్చినగుహున్ నిశ్శంకుఁ గావించి, " ఆ
హా ! మాయన్న పరున్న పానుపిదియా ? ఆ జానకీదేవియున్
ధీమంతుండగు లక్ష్మణుండు నెటులాధీరాత్ము సేవించిరో
యేమార్గంబుల నేగిరో " అనుచు దాశేంద్రుండు చెప్పన్ మహా
వ్యామోహంబున భక్తిభావయుతుఁడై యాలించి స్వాజ్ఞన్ గుహ
స్వామి ప్రేరితముల్ దృఢంబులగు నావల్ రా నధిష్ఠించి స
ర్వామాత్య స్వజన ప్రజాదియుతుఁడై భాగీరథిన్ దాటి యా

శ్రీమంతుండు ప్రయాగఁ జేరి కుసుమశ్రీసుందరంబైన యా
శ్రమంబందు మహాతపస్విని భరద్వాజున్ సమీక్షించి తా
చేమోడ్పుల్ ఘటియించి యాత్మవిషయక్షేమంబు చెల్పన్ "సుమహా
రా! మాధుర్యగుణప్రసన్నుఁడగు శ్రీరాముండు ఘోరాటవీ
సీమన్ జేరి వసించుచుండెనుగదా! శ్రీనొందిన నీవాఘన
శ్యామున్ గొల్చి యకంటకంబయిన రాజ్యం బేలుచుండెదో కా
దా? మోదమిక తెల్పవే" అని భరద్వాజుండు ప్రశ్నింప "హా!
హా! వరాసీందుప్రదంబైన నీవును మహాత్మా! దోషమాన్యుండ న
న్నీ మాడ్కిన్ వచియింప నేహేతువుఁ గంటి దండ్రీ! నైక యీవాంఛ నే
నామోదింపను సజ్జనుండయిన నాయన్నకు జగన్నాథుఁగా
నానంతిరింపఁగవచ్చుచుంటిని ప్రసన్నాత్ముండవై యిప్పుడా
రామారాముల్ గలతావుఁ జెల్పు" మని సంప్రార్థింప హర్షించి "శ్రీ
రామారాముల్ గలతావు చెల్పుంగుదు శుభారంభుండవౌ నీహిత
శ్రీసచ్ఛ్రద్ధ నెఱింగియున్ నినుఁ బరశ్రీశాలిఁగావింప నే
నీమాడ్కిన్ వచియించితిన్ రఘువిభుండే చిత్రకూటాద్రి యం
దే మోదంబున నున్నవాఁ డటకు నేఁడీవు పోవచ్చు న
ర్వామాత్యాది సమన్వితుండవయి నాయాతిథ్యముం బొంది వి
శ్రామంబుం గనుము అంచు వాని సమారాధించి శిష్యాన్విత
శ్రీమాధుర్య శుభోక్తి యౌ ఘనతపస్సిద్ధిన్ సురేంద్రాదులన్
సామర్థ్యంబునఁ బిల్చి స్వాభిమతముల్ సంధింప సర్వింపఁగా
భూమిన్ స్వర్గముగమ్ముల్ నదుల్ మధుసదంబుల్ మొత్తమై వచ్చె నా
నామద్యాది రసప్రవాహములతో నర్తించె 'హాహా' 'హుహూ'
నాముల్ పాడిరి గాయకుల్ దివిజగంధర్వుల్ ఘృతాచీహేమా
హేమాద్యప్సరసల్ క్షణంబునను తామే తెంచి నర్తించిరి ఎ
న్నో మైత్రిన్న సమప్రదేశమున కన్నుందోయికబ్బింబుగా
భూమిం గప్పిన నీలజాలికవలెన్ బొల్పొందె లేఁబచ్చికల్
శ్రీమత్సౌధపఙ్క్తుల్ గజాశ్వగృహముల్ చెన్నొందె నత్యద్భుతా

నై ముఖ్యంబగు రాజవేశ్మమెుక [illegible] విశ్వసించెదను
[illegible]రా! మా [illegible] బిల్వములు తాంబ్రవల్ [illegible]గాం[illegible] గ
[illegible] మొాటమ్మున స్త్రీ[illegible]ముల్ [illegible]ముల్ [illegible]
శ్రీ[illegible] ముఖ[illegible]ను [illegible] [illegible]ముల్ [illegible]
నా[illegible]ంబులు [illegible]లును నా[illegible] [illegible]ముల్
[illegible] [illegible] [illegible] [illegible] "[illegible]
లా? మోక్షంబుకనేల? నేమింక[illegible] [illegible]
నామార[illegible]ము జేసి మీ[illegible]మున్ [illegible]" అంచా[illegible]
[illegible] [illegible] [illegible] [illegible] అంతట
[illegible] [illegible]ంబుగ [illegible] [illegible]ంచి [illegible]
భూమిజాత్మజుండా మహామునికిఁ [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]ముగా సౌఖ్యంబు [illegible] [illegible]!
రాముండేగిన [illegible] [illegible] [illegible] సంప్రార్థించి [illegible]
[illegible] మార్గం[illegible] [illegible]! [illegible]! [illegible]
శ్రీమందాకిని [illegible]దే! [illegible]దే! [illegible] శ్రీ
రామాలోకన [illegible] [illegible] [illegible]
[illegible] "[illegible]" "[illegible]
[illegible] మా రాముండు, లక్ష్మణుండు [illegible]" "[illegible]
ర్యా! [illegible]" [illegible] [illegible] శ్రీ
రాముంజూచి పురోహితానుజ సుమంత్ర[illegible] శ్రీ
రామాజ్ఞంగొని లక్ష్మణుండు [illegible] నా[illegible]
జేమూనంబున సంభవించెనొ సమీక్షింపంగఁ [illegible] నా
నామాద్యద్గజరాజియుక్తమగు సేనఁ జూచి "సీతన్ గుహా
ధామంబందు వసింపఁజేసి శరసంధానమ్ముగావింపు మ
న్నా! [illegible] కైక [illegible] సేనాన్వితుండై వచ్చె నా
[illegible] విధ్యుండగు దుష్టాత్మున్ [illegible] సం
గ్రామంబందు వధించుట [illegible] మెుదుగుంగాదే" అనఁ గ్రోధమూ

ర్యామగ్నుండగు లక్ష్మణుఁ గన్గొని సాష్టాంగంబు వెట్టి, తం
డ్రీ! మాతాజ్ఞనాకింతయుంగాదక, తండ్రిందాఁ బరిశోధించి. క
షా! మద్భక్తవరేణ్యుఁడౌ భరతుఁడు తాత్ర నాకీశ్వరా
స్వామిత్వంబు ఘటింపవచ్చి నింకా-అప్పా! నీవురాజ్యమున్నకఁ
వ్యామోహంబునలేని సీతకొసఁగు శాంత్యంతరంము-అంచు శ్రీ
రామేంద్రుఁడ్రింగ నహింపసిగ్గాని సుసుతాప్రస్తుతి, అహో శ్రీ
రామాస్వామి నిస్తుఁడౌ భరతుఁడురావంతో ప్రాకారముల్,
భీమింబుల్, గుమచాపయుక్తములునై వెల్గొందు బాణాలచే
శ్రీమంతంబయి, సింహాగహ్వరము వోల్కిన్ రెఁడురేంద్వర్యమై,
భామంతంబయి, యజ్ఞవేదియుతమగా పర్ణాశ్రమంబందు వి
ద్యామూర్తిన్ శుభమూర్తిఁ బావకనిభున్ ధర్మాత్ముని వ్యజటా
స్తోమాలంకృతుఁ జీరపల్కలసమేతున్ దర్భసంస్తీర్ణధా
త్రీమధ్యాసనగతున్ సజానుజయుతున్ సీతాస్వయంభూ జూచి యా
శ్రీరామేంద్రునిపాదతాడితుఁడయి 'తండ్రీ!' యంచు హాహాస్వనం
బై హాహాకారముయుం జేసను అంతనాతండు శోకార్తుండై శత్రుఘ్నుండున్
రామశ్రీపదయుగ్మమంబెరఁగి యాక్రందించె బాహాద్వయిన్
రాముండా శుభమూర్తులన్ గవునిటన్ సంధించి బంధుప్రియా
శ్లేషానంది పిరియవాక్యులన్నియును విశ్లేషింపఁ భర్తనుఁడై
నీనంతోంతు నుదాత్తుఁడౌ భరతునిక్ "నన్నేమంచె న
న్నా! నన్నింపుము అయోధ్యకేగి నిజరాజ్యంబేలుకో మిన్నప్పు న
స్త్రామము దాస్యుఁడు రాజు తండ్రి ప్రియుని ధ్యానింపునన్ స్వర్గగం
బై ముఖ్యుండగు నీవు సంగనుపకంబాసించుచున్నాడు" నా
గా మూర్ఛిల్లి పరినష్ట నాగమువలెన్ ధాత్రింగూలి శోకార్తుఁడౌ
సౌమిత్రి ప్రముఖుల్ ఘటించు శిశిరస్పర్శన్ సుతింగాంచి "హా!
నామూలంబున నీగతి తండ్రి పితృసంసంస్కారముం జేయ క
యొవ్వ మజ్జన్మము వ్యర్థమైనదని ధన్యుల్ మీరు! శోత్రిపర్ణం
బై మాధుర్యమునింపు తండ్రిపలుకెందాలింతును అవ్వాసనం

పై మాగంక్యనిరాశ్రయంబగు నయోధ్యాపురి నాసింపను స
నీ మాడ్కిన్ వనమందె వెన్నుప్రజునరిత్తింపంగసర్ధింతు నా
తో పట్టాభిషేకమయోధ్యకున్ భరతనాతుగ్ఘున్నల్ చనుండింక సీ
తా! మీమామగతించె లక్ష్మణా! నిరాధారులమైతిమింక " సం
చేసె మోవిలపించి తండ్రికుదకంబిన్వాత్మభావించి " సం "
డా మందాకిని స్నానమొనరించి పిత్రుకార్యంబొనర్చంగావింపగా "
శ్రీమంతుండగు తాతయుక్షయ సుఖశ్రీకుండుగాన్ అంచు శ్రీ
రాముండానదికేగి దోసిళ్లనీరంబున్ సమర్పించి సి
శ్రీమంబొందగ పర్ణశాలకరుగన్ సైన్యసమ్రాజబాంధవ
గ్రామంబచ్చటికేగె వారలకు సత్కారంబుగావించి శ్రీ
రాముండంత జటాధరుణ్ భరతునింబ్రశ్నించి " పాపిష్ఠురా
లీమాత యభీష్టముల్ నడపనేను, ఈ విందుద్రోహధరా
స్వామిత్వంబువహించియేలుము అని సాష్టాంగప్రణామంబున్నో
నామంత్రించుచు నేడ్చు నాయనుజగా సంభాషింపగావించి సం
డీ! మీయమ్మను నింద సేయకుము తండ్రింగా [illegible]
నీమాతన్ గడు గౌరవింపుము సిరుల్ నిత్యంబులౌ! నీకు [illegible]
యామోదస్థిరధర్మముల్ విడువనగ్రంబేవ? పిత్రాజ్ఞనీ
భూమిన్ నీవయువశ్యమేలందగు నిర్మోహుండవై తండ్రియా
జ్ఞాముక్తిన్ పదునాలుగేండ్లరుగ రాజ్యంబేను పాలింతు నీ
వీమాడ్కిన్ విలపింపగూడదు " అని యెంతే బోధగావింప శ్రీ
రామున్ గన్గొని " తండ్రియెవ్వడిదిధర్మం బీవు ప్రజ్ఞుండవు ఏ
లా మోహంబున రాజ్యమున్ విడచెదు పౌరాదృష్టము భోగమున్
సామర్థ్యమ్మున నాశ్రయింపక పరోక్షంబైన ధర్మంబు నే
లా మన్నించెదు శ్రాద్ధమున్ పితరులాస్వాదింతురే? దాసదీ
క్షా ముఖ్యంబగు ధర్మశాస్త్రసమితిన్ స్వార్థప్రియుల్ గూర్పదత్
ప్రామాణ్యంబును విశ్వసించి సుఖముల్ వర్జించుచున్నారల
య్యో! మూఢాత్ములు! బుద్ధిమంతుడవు నీవూహించి మాయావృతం

బీ మార్గంబుత్యజించి రాజ్యాసనంబే సేవింపనోపంకనై
సామర్థ్యమున నేఁ డేలుము అనుచున్ జాత్యాకసిద్ధాంతవాక్
ప్రామాణ్యార్థ పరిగ్రహంబొనరించిన జాబాలిన్ సవిమర్శించి " ఆ
ర్యా! మంత్రిప్రతిఘటింపఁగోరుచున కార్యంబుల్ సుకార్యంబుగా
నేమో తెల్పెద వాగమోక్తి విధురంబౌ మార్గమౌ ఈ సంధ నే
నేమాత్రంబును గౌరవింపను క్రియాశీలసంగ సత్యంబునకో
నీమాటల్ విని మంత్రిప్రజ్ఞవిమవక్ విశ్వంబు స్వేచ్ఛాస్థితం
బై మర్యాదఁ బోలంగు శాశ్వతము సత్యంబే యగున్ సత్యమం
జే ముల్లోకములున్ ప్రతిష్ఠితములు ఉత్కృష్టంబు స్వర్గాకరం
బౌ మార్గంబు త్యజించునీచునకు శ్రేయంబౌనె? సత్యాహ్వయ
శ్రీమద్ ధర్మము 'ప్రత్నగాత్ర'మని సేవింతింతు ఫలాశానుకం
పాముఖ్యంబగు ధర్మసంచయము స్వర్గార్థంబుగా సజ్జన
స్తోమంబుల్ వచియించు, నాస్తికుఁడవై దుర్బోధఁ గావించు ని
న్నేమాడ్కిన్ పిత తత్సభన్ నిలిపెనో ఈబుద్ధి నాస్తిక్యమున్
ధీమంతుల్ గొనరు అంచు తత్కృతకు యుక్తధ్వంసముల్ సల్పు శ్రీ
రాముం గన్గొని శాస్త్రసమ్మత యథార్థాస్తిక్యబోధంబుగా
నీమాడ్కిన్ వచియించె సాత్వికగుణాన్వితుండు జాబాలి " స
త్యా! మేలారసి ధర్మసంకటగతిన్ దప్పింపనాస్తిక్యమే
సాముఖ్యంబుగ నెంచి పల్కితి మనీషాయుక్తకాలోచితం
బౌ మార్గంబున నేను నాస్తికుఁడఁ గాను " అంతన్ వసిష్ఠుండు తా
నామహానీయుఁ బ్రీతిని సన్నుతించి " జగదాహ్లాదంబు సంధిల్ల నీ
భూమిన్ బ్రోవు " మటంచు రాఘవుని సంబోధించె నట్లయ్యుఁ దా
నామాన్యుండు పిత్రాజ్ఞ విడుటకుఁ నానర్థింపకున్నన్ ప్రజా
స్తోమంబున్ గని కైక యీసుతుఁడు " నాథుండైన శ్రీరామునిన్
సాముఖ్యంబు వహింపఁ జేయుఁడు అనుచున్ ప్రార్థింప "దీక్షాన్వితున్
రాముని వెల్వఁగ శక్తి లేద"నిరి వారల్ దానబాష్పాకులుం
డై మోహంబున దర్భలంబరచి యందాసీనుఁడై యుండి " శ్రీ

రాముంబాసి పురంబుఁజేరను అని మార్గంబున్ నిరోధింప "వ
త్సా! మేలయ్యెడునీకు, నాకువనవాసంబున్ విసర్జింపరాదు
ఈ మోహంబుత్యజించియేగుము క్షమాన్వితుండ వార్యస్తుత
శ్రీమాతుండవు నాకుభక్తుఁడవు తండ్రిమీఱివర్తింప లో
కామోదంబులభింపదు అంచు భరతవ్యాపారముఁ గామాన్పి నా
నామార్గంబులబోధమున్ సలుపుచుండన్ సిద్ధసంఘంబు స
ర్వామాత్యుల్ విని గూఢవృత్తి విని యత్యాశ్చర్యముంబొంది "ఆ
భూమీశుండు సుపుత్త్రవంతుఁడు; మహాపుణ్యాత్ము"ఁడంచున్ జగ
ద్రాముండా రఘురామునిన్ భరతునిన్ శ్లాఘించి యావశ్యకం
బా మేలెంచి దశాస్యదుష్టవధమభ్యర్థించి "యోధీశులా
రా! మీరల్ పితృసూక్తి నిల్పి ఋణభారంబీగుఁ దక్లైనస్వర్
ధామంబందు వసించుమీపిత, జగత్ సౌఖ్యంబుసంధిల్లు" నా
నామాటల్ విని దివ్యకోమల శుభశ్యామాంగుఁడౌ సన్నకున్
జేమోద్భున్ ఘటియించి తత్ కృత శుభాశీర్వాదముంగాంచి శ్రీ
రాముంగన్గొని హేమభూషితములై రమ్యంబులైయున్న యీ
శ్రీమత్పాదుకలందు త్వత్పదయుగశ్రీనిల్పు మీపాదుకల్
నామూర్థంబున నిల్పుకొంచు జగతీనాథత్వముంబూని నీ
నామంబే జపియించుచుందుననుచున్ బ్రార్థింప నాపాదుకల్
గాముండంతధరించి వానికొసఁగెన్ ప్రహ్లాదముప్పొంగ ఆ
శ్రీమత్పాదుకలన్ భజించికొని నిశ్చింతాత్ముఁడై సుందర
శ్రీమూర్థంబునఁదాల్చి సద్గజమహాశీర్షంబునన్ నిల్పి స
ర్వామాత్యాది సమన్వితుండయి రథాభ్యారోహమున్ జేసి సాం
ద్రామోదంబున ఆశ్రమస్థితుభరద్వాజున్ సమీక్షించి శ్రీ
రామోదంతము తెల్పి మ్రొక్కి తగనారాధించి గంగానదీ
శ్రీమార్గంబునుదాటి కాంతిరహితశ్రీకంబయోధ్యాపురం
బా మూలాంతముఁజూచి తత్ పితృగృహంబందున్ బ్రవేశించి ఆ
ధీమంతుండటు తల్లులన్ విడిచి నందిగ్రామముంజేరి స

ర్యామాత్యప్రియబాంధవాదియుతుండై యుండుండి భ్రాతృప్రియుం
డై వాసీందుడునోల వల్కలజటుండై ఛత్రిసంతంబులున్
భామంతకంబులునైన పాదుకలకున్ బట్టాభిషేకంబు స
త్యామోదంబున సల్పి ఇయ్యవియె రాజ్యక్షేమముంగూర్చు శ్రీ
రామ శ్రీపదలాంఛితమ్ములు! పవిత్రమ్ముల్! లసత్కీర్తి ది
వ్యామోదమ్ములునంచు వానికె నిజవ్యాపారముల్ దెల్పుచున్
రామాలోకన తత్పరుండగుచు తద్రాజ్యంబు బాలించె
ఏ సామర్థ్యంబునులేని నామెడకృపన్ సంధించి ఓయమ్మ యీ
రామాఖ్యానముఁ గూర్పఁ జేసితివి మాలారూపమున్ వాణి! నీ
వీమాలన్ ధరియించి నాకుచితపాదృష్టిన్ బ్రసాదింపు మీ
రామాఖ్యానము వ్రాసియున్ జదివియున్ శ్రావించియున్ భక్తులై
రామానంద శివామృతార్థలహరీలగ్నాత్ములౌ వారికిన్
క్షేమంబున్ ధనధాన్యధర్మములుఁ గోర్కెల్ మోక్షముంగూర్చి లో
కామోదంబు లభింపఁజేయుమని నిన్నర్థించెదన్ భారతీ!

—: ని వే ద న ము :—

శ్రీమత్ పంతుల పేరనార్యకవిమూర్తింబూని తాతయ్యవై
శ్రీమద్ వేంకటరామమూర్తి బుధమూర్తింబూని మాతండ్రివై
ప్రేమ జ్ఞానద అన్నపూర్ణ శుభమూర్తింబూని మాతల్లివై
ఓమాతా ననుఁబ్రోచు వాణి నిను నిత్యోద్యోగినై కొల్వ వి
ద్యామందాయురరోగతాకలన శ్రేయఃప్రాప్తిఁ గల్గింపుమీ!

ఓం తత్సత్.



శ్రీమాలికారామాయణము - అరణ్యకాండము

[illegible]

శ్రీ [illegible]

[illegible]

—: ప్రస్తావనము :—

శ్రీ రామాయణ కల్పమ
హీరుహమందుఁ బ్రసూన మియది తృతీయం,
బారణ్యకాండ, సుప్రియ
మార సువాసనల మునుఁగుఁ డాస్తికులారా!

కౌముది కావ్యదర్శి. చిరకాలపు మిత్రుఁడు : రామరాయఁ;
డామహ కథాసుమాల; నొక రమ్యపు మాలగఁ గూర్చి; శారదా
ప్రేమ శిరోక్షి సేయ మదినెంచెను; దాకట నరణ్య కాండముం
జేర్చెద నోసరం; నేసిది మిత్రుని కోరికఁ దీర్పువాఁడనో!

అల గోవింద వ్యాఖ్యయుఁ,
దిలకవ్యాఖ్యయు, మహేశ తీర్థుల వ్యాఖ్యా
దులు; భాస్కర, గోపీనా
థులు, సుబ్బారాయ షష్టులు గన్గొనుచుఁ.

నిలుకన్ మహాతపోవిభాసముకన్ దీర్ఘంబుగా కాంచెను. నే
ర్చిక పాఠకులు ... చించెదను సాహిత్యంబు దీపింపఁగా,
శ్రీ కైలాస, అరణ్యకాండమును సుమశ్రీహారమున్ వాణి దా
స్యాకారం బ్రాపించుఁగాక! మాము నాశీర్వాదముం జేయుచున్.

రామా నక్షత్రమాల కోటి కథములు వాసించుచున్నట్టి నే
రా వాక్యంబులు నమ్మి, అక్షరములన్నింబెల్ల వర్ణించుచున్
రామా రక్తంబది పారఁగా రచన ప్రారంభించితి. నారణ్య భూ
మిగా వృత్తాంతము మాలికా కృతిని, నుస్మేషించు ధనుండనై.

అరణ్యకాండ మియ్యది
నిరాసాధారణంబు వృత్తము కాదే
స్వారము, శాస్త్రాలముతో
సారముగాఁ జూడ్కు, నెట్లు సాంతంబగునో!

ఉప కావ్యలక్షణంబు లెరికయె లేకున్నట్టి నేఁ గామునే
ప్రకృతిసౌభాగ్యాల కోటి తీర్చ విశిష్టమై వర్ణిలుటన్ బూన్యనీ
చరితన్ గానముసేయ నిద్దె అపకారంబౌట హర్షించి, నీ
చరణాబ్జంబుల నమ్మి మదర్పితనమున్ సాగింతు సీతాపతీ!

ప్రియవియోగావస్థ విప్రలంభంబును
అల శూర్పణఖ చర్య హాస్యరసము,
తాపసి కష్ట కథాభిధానానఁ గరుణమ్ము
ఖర లక్ష్మణచర్య వీరరసము,
రణములప్పటిన రౌద్రమ్ము, సీతమ్మ
అపహృతిపట్ల భయానకమ్ము,
పృథు కబంధాకృతి భీభత్సరసముఁ, బం
పాసరస్సరసి మహాద్భుతమ్ము.

శబరి పుణ్యాశ్రమ స్థలి శాంతరసము,
రస నవక మిట్టు లాయాయి ప్రాంతములను
మనసు రంజింప, శార్దూలమాలఁగూర్చి
కృతి సమర్పణఁజేతు భారతికి నిపుడ.

భారతీ నీకు 'కౌముది' పారిషదులు
కాండ నొక మాలికా కృతిగాఁగఁ గుచ్చి
నవ్య రామాయణ సమర్పణంబొనర్త్రు,
నించి వారల నాశీర్వదించు మమ్మ!

—: మా లి కా మే ళ న ము :—

శా॥ శ్రీ రామాయణ సుప్రసిద్ధ చరితన్ శిష్టప్రజారాధ్యమై
శ్రీ రత్నాకరమై, మనోజ్ఞమయి, సృష్టిం బుణ్యమై గణ్యమై
శ్రీ రంజిల్లు నరణ్యకాండకు గథాసిద్ధక్రమం బెట్లనన్,
శ్రీరాముండును లక్ష్మణుండు మఱియున్ సీతామహాదేవియున్
స్త్రీరత్నం బనసూయ ప్రేమ మహితాశీస్సుల్ దలందాల్చి, అం
గారాగాది విభూషలంగొని, నమస్కారంబుఁ గావించుచున్
గారుణ్యాత్మకుఁ డత్రిమౌని సెలవుం గైకొంచు, దద్దక్షిణా
శా రమ్యాధ్వము వెంటనేగి కని, యుచ్చైర్వృద్ధ భల్లాత ఖ
ర్జూ రాశోక పలాశ నాగ బదరీ చూతామ్ల బంధూక క
ల్హా రాశ్వత్థ కపిత్థ చందన మధూ కారిష్ట శ్రీహస్తినీ
శైరీష క్రముకాక్ష నీప వకుళ శ్యా. మాల్లికా ప్లక్షమా
లూ రోద్దాల తమాల భూర్జ మధురీ లోధ్రాంబుజ గ్రంథిల
శ్రీరంభా కరవీర కుంద కుటజ శ్రీపర్ణికా నింబ మం
దార ప్రేంఖణ మాధవీ ప్రముఖ నానాజాతి వృక్షోరు గం
భీరంబుం, గజ వాజి ఖడ్గ చమర ద్వీపీ శివాశల్య భూ
దార వ్యాళ కురంగ సైరిభ మృగేంద్ర ప్రోక్ష భల్లూక మా

పారానేక విహంగ కన్యాసమ్యక్ సంచారంబు, పారావత
శుక కోకిలాహార బలాక కోక పిక కేకి కాక కాదంబ లో
కారావ ప్రతిధ్వనాద సంకులము, మద్యోద్భృంగ ఖద్యోత ఝిం
ఝీ నాదం. బునుపర్యాతాగ్ర శిఖరీ లీలా వినోదంబు, కా
సార శాఖాగ్ర కొరంగిటీ విసులవాకి శైవాల జంబాల వి
స్తార వ్యాప్తిత పద్మినీ ముఖ లతాభామంబు, నితాంతంబు భృ
ఙ్గారావాలి సుస్పష్టప్రాభవమును. మత్స్య కచ్ఛప రక్త పిపీయా
చర కన్నర నిశాచర ప్రకర విఖ్యాతంబు, విద్యాధరీ
నారీస్నాన పవిత్ర నిమ్నగము, గిరిస్థగేంద్ర శుండాగ్ర నా
సారంధ్ర సిక్తాయ తాళకాదక బుసీస్నాన ప్రీతిత్యాగ్ని ఘ
మ్యా రాత్రీరక్తప్రాప్తావాసరంబు, నిబిడంబౌ దండకారణ్యమున్;
వారీక్షించి, ఋషీశ్వరాశ్రమములన్ బావనగ్రి శాణాల దూ
రీరాలందునఁ దోరసి రేగెరి; మునుల్ నిర్విణ్ణులై, సచ్చ సీ
తారాముంగని మెచ్చి పల్కుచును "భద్రంతే రఘూత్తంస" అ
శీరావంబుల నర్ఘ్యపాద్యముల సంసేవించి, కందాదు లా
హారంబిచ్చిరి: పర్ణశాలను కుశాస్తానాసీనునింజేసి "హో
శ్రీరామా! మము ధన్యమానసులుగా జేయంగ యోజించి, సం
సార త్యాగమొనర్చి వచ్చితివె? హస్తంబయ్యెనిన్ జూచుటన్,
నీకొచిత్తస సమాగమాన నిట మన్నె దీప్తమయ్యెంజునా!
ఓ రామా! శరణంబు వేడెదము మమ్మోదార్చి రక్షింపు మీ
దాకింగ్రిమ్మరిరమ్ము. మా అతిథి సత్కారంబులం గొమ్ము రా
ఘరా!" అంచుఁ బ్రశంససేయఁ, దగురీతిన్ వారి మన్నించి అం
దా రాత్రింబున నిద్రనొంది, మఱునా డాతాపసుల్ జూపు కాం
తా రాకాంత లతాకుడుంగకములన్ దప్పించుకొంచేగి, ముం
దా రాజన్యులు: సింహనాదపరుషున్, వ్యాఘ్రాజిన ప్రావృతున్
ఘోరాస్యుం, బృథుగర్భు, రౌద్రనయనుం, గుంతాయుధున్, సాధుప
ద్యారోధున్, సకరీర జీవ నికరవ్యాధున్, విరాధున్, మహా

కాయం [illegible] [illegible], [illegible] [illegible]. [illegible]
[illegible] [illegible]. [illegible] [illegible] : "[illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible]" [illegible] : [illegible] [illegible]
[illegible] [illegible]: "[illegible]! [illegible]!! [illegible] [illegible]!
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible]" [illegible]. [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible]: [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]
[illegible]; [illegible], [illegible]
[illegible] [illegible]; [illegible] [illegible]. "[illegible]
[illegible]! [illegible]! [illegible]! [illegible]! [illegible],[illegible]
[illegible] [illegible] : [illegible] [illegible] [illegible]
తీరా రూపముఁగంటి, వాసవు శుభోక్తిన్ శాపముక్తుండనై
మీ రాకన్ [illegible], మన్నింపుమి [illegible] [illegible]
[illegible] [illegible]: [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] ముందేగుమీ
[illegible] [illegible] [illegible]: [illegible]
[illegible] బ్రహ్మలోకమున [illegible] [illegible]
జేరంబోయెడి వేళ; వందనములన్ శ్రీరాముఁడర్పించె, స
త్కారంబుల్ బలుచేసి దీవనలతోఁ [illegible] [illegible]
పార శ్రీయము ధారవోసెను; "ప్రదీప్తంబౌ సుతీక్ష్ణాశ్రమం
బాదారిని జన్నఁ గన్గొనుము, మీకచ్చోట భద్రంబగున్
ఓ రామా! సెలవిమ్మటంచు నట మంత్రోక్తిన్ శిఖింగూర్చి ఓం
కార స్వానమొనర్చి యందుబడి మోక్షంబందెఁ; [illegible]

వారల్ మువ్వురు విస్మయంబుపడి; తాపసుల్ మహాసాధులై
వైరాగ్యంబున నున్న మానులు నతుల్ పాటించి శ్రీరాఘవ
స్వైరాస్యంబును జూచి "శాంతమితిభాషీ! కందమూలాదు లా
హారంబుంగొని నీళ్లుఁద్రావి అల యూర్ధ్వాలోకులై వృక్షపు
న్నారల్ దాల్చి వేదముల్ జదివి జన్నాల్ పెక్కొటిం జేయుచున్
దారాపుత్రులఁ గూడియున్న మము నిర్దాక్షిణ్య చేష్టాకృతుల్
క్రూరస్వాంతులు, రాక్షసాధములనేకుల్ ముట్టడుల్ జేసి, మా
ప్రాణంబుచ్చుచుఁ గొట్టి చంపెదరు, హా! గాథల్ బడెంజాల మ
య్యా! రక్షింప నమస్కరించి"యని ముందాపన్నులై వ్రాలఁగా
సాధాచారుల మానికోటుల సమాశ్వాసించి, "పుణ్యాత్ములా
రా! రాత్రించరకోటినింతునిమి, సంతోషంబుఁగావించెదన్,
మీరిఁక కానసీమ నిర్భయులరై నిచ్చల్ సుఖింపుండు," నం
చా రాముండభయంబిడెన్; మునిజనంబానందముంబొందుచున్,
పేరున్ రామునుతించి; రాత్రిమధ్యన్ పీడోల్కంచు క్షిప్రక్రియన్
శ్రీరామప్రభుఁ డంజనాద్రికడిచెన్, మీదన్ సుతీక్ష్ణాశ్రమ
ద్వారంబుంగనె, జేసెనత్తపసికిం దండప్రణామాలు, వ
త్సా! రారమ్మని పిల్చినాడు మునిమార్తాండుండు; "కల్యాణనే
నా! రామయ్య!! వనప్రయాణముల సీతమ్మా!!! పరిశ్రాంతవో!
పోరారా! విధి"యంచుఁ బూజలిడి, సౌమ్యస్వాదు భక్ష్యమ్ములన్
వారిం దృప్తులఁ జేసె; రాత్రి నియతిన్ వారందు నిద్రించి, ఘు
సాప్రారంభంబున లేచి, స్నాతులయి సంధ్యల్ వార్చి యమస్వాని శో
త్రా రాఁ గొందనుకన్, ద్విజించి చనుచున్ తూర్ణప్రయాణానఁగా
సారమ్మొక్కటి, యోజనాయిత మదృశ్యద్యోచరీపాణి పీ
నారీణ క్వణితోల్బణం, బమిత మూల్యాకర్షణీయ త్విషా
గారుత్మన్మణి కింకిణీకర పరిష్కారాల శింజానముక్
వాకర్ణించి, మహాత్ముధర్మభృతునిం బ్రశ్నింప, "రామా! నిరా
హారుండై మునుమాండకర్ణి పదివేలబ్దంబు లిచ్చోటునన్

ఘోరంబౌ తపముంబొనర్చు మునులకా నందాతిరేకోద్రేకమ్ముల్
నారన్ శ్రీ జనపంచకంబిటుకు [illegible] వారి మోహించి. నా
నా [illegible] గల్గుమందు నిలుకత్ సాక్షాత్కరించి వృ
ష్టారామంబులు [illegible] ఆనందముంబొందు: న
వ్యారిత్యంగీకరించి: [illegible]
ఆరానంబది జమ్ము రాముడ!" అని: [illegible] ముంబొందెను: స
గా[illegible]బున నిక్షేపించునను. [illegible] ముల్ [illegible]
నాల్[illegible] ధర్మముల్ [illegible]
తాత్పర్యంబున దక్షిణాశను అగస్త్యాశ్రమ దర్శించి. మా
[illegible] బొప్పుచు. [illegible]వృక్షఫలాదికముల్. [illegible], లోం
కాంధ్యాసము, [illegible] ముల. [illegible]
దాటింగాంచి, 'ఏ [illegible]' యనిరం. [illegible]యా! కృపా
భారా! [illegible]హంతయిల్లాలుని, నాపాతాపినిన్ మిం[illegible], గ
ర్వాంధంబగు వింధ్యయుక్కడంచి, [illegible]హృష్టానినై, దక్షిణా
శారత్నంబగు సౌమ్యచిత్తుని, యగస్త్యకేందుని పుణ్యాశ్రమం,
బేర్జాగవచ్చునాన్, మునియు సందేహించెనాలో. నమ
స్కారంబుల్ బచరింప, బ్రీతుండయి యక్షత్రంబిన్నా; పూజించె; స
త్కారంబుల్ సమకూర్చి పల్కెను: "పవిత్రంబైనపితా[illegible], గాం
తారావాస మొనర్చి దుష్టనటులంకా దండించి, శిష్టప్రజన్
గారుణ్యంబునఁబ్రోచు నీ[illegible]వ నానందంబు మాకెయ్యెడిన్,
శ్రీరామా! కలవయ్య నాకెను దుర్భేద్యంబులౌ అస్త్రముల్;
గ్రూరాళిన్ హతమార్పఁగూర్చితిని మున్! గొమ్మంచు నసహ్యాని యు
ద్ధారాలోచనుఁడిచ్చె వైష్ణవముఁ దక్షోత్కశంబు మంత్రాళితో;
నీరీతిన్ దయచేసి, రాఘవునితో నిట్లాడె నాపైని "పరి
స్ఫారంబౌ ఝురవారిచేత ఫలవృక్షకాంతమై, వేనవేల్
దారుల్ గల్గి, పరిశాంతమై ప్రకృతి కాంతా విశ్రమప్రాంతమై,
పారీణోన్మద నాట్యబర్హి వికసత్పక్షంబు, వాసార్హమా:

మీరా పంచవటిన్ వసింపు, డది సామీప్యంబు "నా,నంత, సీ
తా రామానుజు "లక్ష్మ" యంచని మునిందార్వేడిచన్నారు; క
న్నా యత్రాలము, శైలసన్నిభతనుక్, దైత్యంబునా నెంచి "సీ
వే కే"మన్న నతండు పూర్వచరితంజెర్కొంచు నీతండ్రికిం
గారాబంపు సఖుండ, బక్షికులుండన్ క్షంతవ్యుడంజమ్ము నా
కేకీభూమి జటాయునండ్రు, మిము సేవింతుక్ మహారాక్షసుల్
గ్రూరుల్ సుప్తమ్మతావులివ్వి" అనలోలోనవ్వి, పక్షీంద్రునిక్
శ్రీరాముండు కవుంగలించె పిత్రుమైత్రింజేసి; ముందేగుచున్,
ఘాటిత్వాన్మధన శృంగటీకరబిలంబుల్, గైరికాధాతువుల్
వానల్ మెచ్చిరి; చంచరీక విలసత్ పద్మప్రసూనాళికిన్,
నాతంగీ పరితో విలాస నటనాసంభ్రష్ట కస్తూరియై,
ఆరామోత్కట పుష్పసత్ఫలకుజంబౌ భవ్యగోదావరీ
తీరచ్ఛాయలుజూచి "పంచవటి నా, తీర్థంబిదే తమ్ముడా;
ఈరమ్యస్థలి స్నానపానములకున్ స్వేచ్ఛావిహారాల కా
హారాన్వేషణ, కుంటకున్ బరమయోగ్యంబౌను, నీవందునా
గారంబుం ఘటియింపు"మన్న, నఱుంగుల్,గంబాలు,వాసాలు,పల్
ద్వారంబుల్, గిటికీలు, గోడలును, సోపానాలునిర్మించి, పై
నారల్ జెల్లులుగప్పె, చూచినపుడానందించి పూజావిధిన్
దారాసోదర యుక్తుడౌచు దిగియెం దత్పర్ణశాలన్! మహో
దారుల్ వారు సుఖాసనుండ, నొకమధ్యాహ్నంబు సౌమిత్రి ఆ
హారార్థం బొకచోన్ జరించుచు, నరణ్యానిం దపోనిష్ఠుడై
ఘోరంపుం బొదనున్న జంబుడను విద్యుజ్జిహ్వపుత్రున్, మహా
క్రూరున్ జంపెను! చుప్పనాతికని, ఆక్రోశించి, కోపించి "యే
భీరుల్ నాసుతుజంపి"రంచడవి నన్వేషించుచున్, బర్ణశా
లా రథ్యాస్థలి సుందరాంగులను శ్రీరామాదులంజూచె, "నె
వ్వారల్ మీరు? జటాజినాళి ఋషిరూపాల్ దాల్చి, నిర్భీతి, వి
స్తార పక్షిజ్ఞులు గాక్షసేశ్వరులవాసంబైన ఇకానన కై

శోకం గాద్యమదేమి? నా: హృప్పడు నాకే! నేను రాముండ, నీ
నాతిరక్షము నాదుభాగ్య, అతడే నాధారి. సాకేతమా
మా రాజ్యంబు, [illegible] మనాహాత్మ్య [illegible]
[illegible] నేనంటే, [illegible]
చేరన్, [illegible] చెప్పె [illegible] నాశీమాక్షి కామాక్షి [illegible]
"మా రాకాని! [illegible] సంక్రమము [illegible] మా [illegible]. [illegible] నా
[illegible] హింసించుచున్
[illegible] జన్మనాతియనినన్ [illegible]*; హా!
[illegible] నామగంధనిలిచెన్!, నీదాన, [illegible], నీ
[illegible] బంధకంబు కదరా! వే, [illegible] సం
[illegible]
[illegible]
[illegible] గాంచి [illegible]. నేను
[illegible], బిరియానుజుండే క్షేమంబుండో [illegible]
డా రమ్యాంబుని నాధుగా నొనుము సౌఖ్యంబందుమంచన్న, నా
మాంత్రిరస్వాంత, సుమిత్రిపుత్రి సతిగా నొప్పించు, [illegible]
ధా రజ్యన్న యనుండు ముక్కు [illegible] ఖండించినన్,
[illegible] మోహంజొ [illegible], [illegible]
దారిం గెంతుచు [illegible] జనస్థానంబు కందన్నలన్
[illegible] ఖరాది దనుజస్తోమంబునుం డాసి, యా
ఘోరంబొంనరించె, బంచవటీనిం మాంత్రిమండు రాముండునన్,
గాముల్ జెరిలి పరాభవించెను: [illegible] దచ్చి రాల్
విరాతల్ గద్ద నజేసి తెంపనగ:— "నేమీ క్ష్యాశపానంబులుల్,
కూరి రవ్యాశముతోడ నాడుగతి" మర్త్యుడే యిటుల్ జేసెనా?
ఘోరాపజ్జలరాశినింబడియె, మత్కోపాగ్ని చే సింధనా
కారుల్ వారి దహించి నీకిపుడె సౌఖ్యం బక్కరో కూర్తు" నం

* పేర్కొంపు.

చారూక్షిన్ బదునాల్గురన్ రణముసేయం దైత్యులం బంపినన్
వారల్ రామశరాలమున్ గ్రుంగ; ఖరుండాపై యుద్ధసన్నద్ధుండై
హేషా వారి తరంగ పంక్తులకిన్ బ్రియున్ వాజుల్, గిరుల్ బోలె దు
ర్వారేభంబులు, మబ్బులట్లు రథముల్, వర్షక్రియన్ వాహినీ
వారంబున్ గదియించి, ఖడ్గపరశు ప్రాసంబులున్, చాపముల్,
నారాచంబులు, సింహనాదములతో నన్, ద్రొమ్మినిం దాకినన్,
దారాసోదరులన్ గుహం దిగిచి, కోదండంబు సంధించుచున్
నారిం గూరిచి, శింజినీ ధ్వనులతో నారాచవర్షమ్మునన్
వైరివ్యూహముంచి, సారథి గజాశ్వ స్యందనాల్ గొట్టఁగాఁ
జాలెంబో; ఖర దూషణాది త్రిశిరవ్రాతంబు ఘోరంబుగాఁ
బోరాటంబొనరించె, వారిదగు నెమ్ముల్ దుమ్ముఁగావించుచున్
దారుణాస్త్రపరంపరన్ దలలు క్రిందన్ రాల్చె; నాకంబునన్
భేరుల్ మ్రోగెను; పుష్పవృష్టి కురిసెన్ దేవాంగనల్ పాడి, గ
త్రీరావాసమునీంద్రకోటి కడుకీర్తించెన్ నరేంద్రుఁడిటుల్
వైరివ్రాతము ద్రుంచి వాటికరిఁగెన్, భార్యానుజోపేతుఁడై;
ఆరీతిం దమయన్నలెల్లఁగని దుఃఖావేశయై యాజి నిం
భీకుండౌ. దనుజుం డకంపనునితో భేదంబు యోజించి, లం
కారాజ్యంబున కేగి, సోదరు, మహాకాయున్, దురాచారు, త్ర
ద్వారపాంతమునందుఁ గన్గొని, జనస్థానంబు వృత్తాంతమున్,
శూరాగ్రేసరుఁడా ఖరాది దనుజస్తోమంబు ఘోరాజిలో
శ్రీరామాస్త్రపరంపరన్ మడియుటల్, సీతాంగనా సుందరా
కారంబున్, దనముక్కునూ, చెవులునున్ ఖండించుటల్ జెప్పి, 'మీ
రారామున్ రణమందు గెల్చుట యసాధ్యంబౌను, మాయాగతిన్,
ఆరాకేందుముఖిన్, మృగేంద్రతనుమధ్యన్, చంద్రికాహాసినిన్,
చారుస్వర్ణశరీర, షట్చరణకేశన్, చంపకఘ్రాణ, జం
బీరవక్షన్, ఫలస్తనిన్, అపరలక్ష్మిన్, జానకీదేవినిన్,
జోరుంబై కొని తెచ్చుటొక్కటెసుమా! చొక్కంపుఁగార్యంబగున్

దారంగోల్పడి కామబాధమృతుఁడై తానేకపత్నీవ్రతుం
డారాముం; డది యెంతలాభములు తానంతటా మిముం జేసెండిన్;
మీరల్లన్ ధనలక్ష్మితో విజయలక్ష్మిన్ గూడి క్రీడింతు రం;
చా రాజాశివచింప: గ్రోధమున సూర్పణఖ సేసుఁడై, రావణుం
డా సూక్ష్మంజనుమన్ సంభవించిన వృత్తాంతమును దాటి; యు
ద్యానరాశింగల యూరేమందు ఏటిగాగారాముఁడు వాల్చె, యు
చోరకురంగంబు జపించు తాటక తనూజగా. బూర్తిమికుంటమగా
మారీచుంగని, సముద్రుండైయతనికిగా సత్కారించెం బోంగి. "నీ
కారుణ్యంబునుఁగోరివచ్చితి, మహాకార్యార్థినంచున్. నన
స్సారంబు నెనరాకఁ జెల్పుచు. జనస్థానాంతకున్ శీఘ్రనే
వేరంబోనవు"టన్న:- మరీచి యనె: "శ్రీశ్రీ: సింహమున్ నేర్పులన్:
గూర్చిన వ్యాఘ్రము నంటుటల్. తనదిని గ్రంథంబు నట్టుటల్ జుమ్ము, నీ
కారామానవుఁ డోర్చినాఁడనము: దివ్యాస్త్రాల్ మహాస్త్రమ్ములన్
వారింపం గలవాఁడు, నీకతనితో వైరంబుముప్పౌను; నీ
స్త్రీ రత్నంబులఁగూడి క్రీడించయి తృప్తింబొందుమీ!" ఇట్టులా
మారీచుండన; క్రుద్ధుఁడై అతఁ "డోహో! మత్ప్రాభవము నొక్కనిన్
విరుండించు బాగడ్డఁ జేసెదు? నన్నున్ భీతిచెన్నంగావింతు? నీ
కాలుల్ మాని ప్రియాణమయ్యెదవో కో? కాకున్న నిన్నిప్పుడే
కూరిరాసిన్ వధియింతు నంచనఁగ; నాకర్ణించి మారీచుఁ "డో
హో! రక్షోవర! ఔషధంబు మరణోన్ముక్తుండు కాల్ దన్ను న
ట్టి మనోవృత్తులు కాదనందు; యింకొక్కటింజెప్పెదన్,
ఆరాజేంద్రుఁడు బాల్యుఁడై తిరి మదీయ భ్రాతనున్, మాతృకన్,
నారాచంబులగూల్చె, నాపయిని బాణంబుల్ బ్రయోగించె, నే
వారాశిన్ బడితిన్, మృగాకృతిముని వ్రాతంబు హింసింపఁగా
గూర్చిరాస్త్రాలఁ బరాభవించె; రఘువీరుం బాణముల్ వాడి నే
పోరాటమ్మునఁ జూచియుంటను హితమ్ముంబల్కితిన్, మందునిన్
సాధ్యంబున బెట్ట, నశ్వములు గుంతం బక్షచందాన; నే

నా రామాస్త్రసమంపరాహతుఁడనై అత్యున్నతస్థానముఁ
జేరంబోదు నటంచు బల్కుచు, సుఖాసీనుండు తద్దైత్యుఁడే
చేరెన్ పంచవటీ సుభగమౌ శ్రీరామువాటికిన్; మృగా
కారుండై చు, తదాశ్రమస్థలముల పంకన్, బూతగోదావరీ
తీరానం జరియింప: దానిగనియెంతే సంతసం బందుచున్
శ్రీరామయ్యకుఁజూపి, యప్పుడిఁడియిచ్చెంబట్టి తెమ్మంచు శ్రీ
తారామామణికోరె, నట్లెయని కోదండంబు సంధించి యా
సారంగంబును బట్టఁబోయె: నదిపజ్జం గెంతుచున్ బోవుచున్
నిరుందాగ్రివుచు, లేజివ్వఁబెనుచున్, సమ్మక్క బాణంబటుల్
దూరంబుంజని, మేఘమున్ వెడలువిద్యుద్వల్లి చందాన, దట్
ఘోరారణ్యము నెల్లదిప్పి; కుద్ధచేఁ గ్రూరాశుగం బేయఁగన్
మారీచుండు మృగాకృతిన్ విడుచుచున్ "హాలక్ష్మణా" అంచు గం
భీరస్వానము తోడఁగూలె, బిలుపున్ విన్నట్టి సీతమ్మ "అ
య్యో! రామానుజ!! వింటివా? అనుజుఁడేదో, ఆపదన్ జిక్కె, నీ
పేరంబిల్చెను! నాయుధాలుగొని వేవేబోయిఁ దుర్మార్గులన్
బోరంగూల్పగ దోడుపాటొసఁగునా, భూపుత్రి ప్రార్థింప, విం
చా రామానుజుఁ 'డమ్మ! సీత!! భయమేలమ్మా!!! ఇటుల్ బల్కగా;
ఆరామున్ రిపులాజిగెల్చుటకు సాధ్యంబౌనె? మాయావు లె
వ్వారో పిల్చిరిగాక! నిన్విడిచిపోవన్ జెల్లునా?" అంచనన్;
ఓరీ! లక్ష్మణ! తెల్లమయ్యె భవదీయోద్దేశ, మాకైకనిన్
గ్రూరాలోచన నిందుకేఁ బనిచెనా! గూఢమ్ముగా! ద్రోహినిన్
మా రామునెటు వెంటవెచ్చుకొనెనో! మ్రగ్గ, న్ననుం భర్తగాఁ
జేరన్ బోదువా! సుంత సాగదుసుమా! శ్రీరాముఁడే లేనిచో
నీ రామప్రియ కగ్నియే శరణు; ఛీ! ఛీ! పొమ్ము దూరమ్ముగా
ధౌరంధర్యము చాలులే! అనఁగ; సంతప్త శ్రోత్రరంధ్రుఁడై
"హారామా! దురితోపశాంతియగుగా" "కానమ్మ! సీతమ్మ!! కాం
తారంబియ్యది ఒంటినిన్విడిచినన్ "దైత్యాళిబాధింతురో?

తారింకే మొనరింతురో" యనెడి చింత న్నేను పోనన్న చో
దూరాలోచన వీడి నీవిటులనన్ దూషించినా; వేల త
ల్లి! శేగక క్రుద్ధనీకు? నీవనిచి నన్నే నే ధనుర్ధారినై
శ్రీరాముం గనఁబోదు; మాతభువి రక్షించుమన్నినుంగాక! "అం
చా రామానుజుఁడేగె; వాకిటు లతాంతావాసి, దైత్యుండనా
చారుండై మునివేషియై "భవతి భిక్షాం దేహి" నాఁ బల్కుచున్
శ్రీరామాశ్రమసీమ జేరంగనిమెున్ సీతామహాదేవి: "ఎ
వ్వారో! సాధుల"టంచు నర్ఘ్యమిడియెన్, భక్ష్యాళినింబెట్టె; రా
మా రత్నంబును జూచి "ఎవ్వతెవు? సింహవ్యాఘ్ర భల్లూక భూ
దార క్రూరమృగాళిసంకులము; కాంతారంబునం దొంటివై
జేరంగారణమేమి, అప్సరసవో? శ్రీదేవివో? చెప్పు కాం
తారత్నంబ" యటన్న; సీత నిజ వృత్తాంతంబునుం జెప్పి; మా
వారల్ వత్తు, రశేష గౌరవములన్ స్వామీ; సమర్పింతు" రం
చా రావణామణి పల్కె; నవ్వి నిజ కాయం బంత చూపించి, లం
కా రాజ్యానకు నేత: రావణుఁడఁ. ప్రఖ్యాతుండ, శూరుండ, బా
లా! రాజ్యమ్మది లేక జోగియయి క్రూరారణ్యవాస్తవ్యుఁడౌ
ఆ రాముండటె నీకుభర్త? నను నష్టైశ్వర్యసంభూతు నీ
వా రామంబులఁగూడి సౌఖ్యపడవే" అంచాతఁ డాడంగ, వా
త్యా రంహన్మనఁగూలు లేఁగదలి చందానన్ భయభ్రాంతయై
ఆ రామామణి నేలవ్రాలె; నన మాయావేషి యా దైత్యుతో,
"నోరోరీ! దనుజాధమా! ప్రియుఁడు లేకుంటన్ బరీక్షించుచున్
గారుల్ ప్రేలెదు! రాఘవాస్త్రములు కన్నన్ నిన్ను ఖండించురా!
దారాపుత్రుల ఆసయున్నఁ జనరా! తద్వ్యాంఘ: శూలాగ్రముం
జేరంబోవుట' బండరాయి మెడకుం జేకూర్చుకొంటల్! విష
క్రూరవ్యాళము ముద్దులాడు, టసిదారున్ నాల్కతో నాకుటల్!
నా; రూక్షాక్షుల నిప్పుకల్ సెదర ఢంకాకోటి కంఠధ్వనిన్
"బీరా లింకనుకట్టవే! మనుజునిన్ వీవుండు నాఁ బల్కుచున్

స్వాంతోన్మత్తమ్ములు భ్రష్టవికృతుల సేవల్ నిత్యముం గొందు నన్
క్షేపించెందువు? చాలు! జాల్!! అధముఁడే నేనే అధిష్ఠింపు మం
చా రక్షోవిభుఁడెన్నఁ బ్రియత్నుఁడయి, 'అయ్యా! మున్న, నేఁ కాఁకి నిజ
దా రిక్కాపఁగ న్యాయమే, అఘము కాదా! యంచుఁ బ్రార్థించె; నే
స్త్రైకుల్ జేరకమున్న సీతఁ గొనిపోవన్ మే లటంచెంచి, నా
రీ రత్నంబు బుధుండు గోహాణిని బట్టింబట్టు చందంబునన్
తేరెక్కించుక పాఱిపోయె; నతిభీతిన్ సీత "హా రాఘవా!
హా! రామానుజ!! మీరు లేని తరి సన్యాయంబుగా నన్నిటన్
గ్రూరుండౌ కఁఠయుతోడ్చుకొంచుఁ జనెడిన్, గోదండముల్ దాల్చి రా
రా! రక్షింపను దుస్మరా? అమరులారా! తాపసశ్రేష్ఠు లా
రా! రం పెష్టముగండు! పర్వతములారా! జంతులారా! అయో!
రారే! వల్లికలారా! పక్షితతులారా! తల్లి గోదావరీ!
మీరైనం జని నాయనస్థ రఘు భూమీపాలురకుఁ జెప్పరే!
వారింపంగ దరే' యటంచుఁ బలవింపన్; దైత్యుచే భీతినో
రారే లో వనదేవతల్; చదలి మార్గంబందు స్త్రీ కంఠ, మా
త్తా రావంబును ఆలకించి, 'అపుడారా! రావణా!! రాక్షసా!!!
క్రూరా!!!! నేను జటాయుఁడన్; నిలువరా! గోలఁ రఘుస్వామి దే
వేరిన్ మ్రుచ్చిలి ఎందు బోదువురా? గర్వీభూతు నిన్నిప్పు శా
తోరు ఘూర్ణిత నఖాళిఁ జీల్చి, భవదాయుః కర్తనం జేతు" నం
చా రక్షోవరు నామ్ము, వీపు, శిరమాద్యంతమ్ముఁ దుండంబుచేఁ
జీరం జొచ్చె, నఖాళిఁ జీరె, నొడలిన్ స్వేదాంబువుల్, రక్తముం
గారన్ రావణుఁడెంత క్రుద్ధుఁడయి ఖడ్గం బెత్తి తత్పక్షముల్
బాహుశ్యంబునఁ గూలఁ జేసెను; నవభ్రాంశంబులంబట్టె; యో
షా రత్నంబును లంకఁ జేర్చెను; పిశాచస్త్రీలమధ్యన్ అశో
కా రామంబున నుంచె వ్యాఘ్రములమధ్యన్ లేడినిం బోలె; నం
దా రామామణి రామనామమది ఆహారమ్ముగా నుండె దా
నా రాముం డట మాయలేడిని మహాయాసంబుతోఁ గూల్చి, ఇల్

దారిం గ్రిమ్మరుచుండ దుశ్శకునముల్ దర్శించె; సౌమిత్రినిం
దూరానంగని సంశయాన "నట్టు నొర్తుక జానకిం డించి, తం
డ్రీ! రాఁ గారణమే"మనెన్; "జకితయై నిందించె భూపుత్రి; దత్
పారుష్యోక్తికి జంకివచ్చితిని" నాఁ బల్కెన్ సుమిత్రాసుతుం;
డారాముం డనుజన్ముతో నటేఁగి, శ్వేతాబ్జమ్ము లేనట్టి కా
సారంబుం, గుసుమమ్ములేనివని; జ్యోత్స్నాహీనమౌ రాత్రియున్;
గీరంబేగిన వెండిపంజరము పోల్కిన్ సీతలేనట్టి యా
గారప్రాంతము, చుట్టుపట్లఁగల వాకల్, పుట్టలుం, గుట్టలుం,
దారుల్ డెన్నలు చూచి గానకను; చింతామగ్నుఁడై "తమ్ముఁడా!
వైరుల్ దైత్యులు మాయలేడి మిషచే వంచించి యొకాకినిన్,
నా రామంగొనిపోయిరో, మెసవిరో, నాకయ్యెడిన్ భీతి; అ
న్నా! రామానుజ!! క్రిమ్మర న్మన మయోధ్యాపట్టణం బేగుచో,
పౌరుల్ దల్లులు సీత ఏదనుచు నన్ బ్రశ్నింప, నేమందు? న
వ్వారిం గాంచెద నెట్లు? చాలనిఁక; నీబ్రాణాలు వర్జించెదన్,
నేరా లేనయయో! కుటుంబమునకున్ వృత్తాంతముం దెల్పుమీ;
రారాజుం భరతుం బొనర్పు; త్వరగా రాష్ట్రానకుం బొమ్మ"నన్,
ధీరుండీవు త్వదీయబాహుబల మెంతే వర్ణితం బాగదా!
భీరుండయ్యెదు? నీకుయోగ్యమె? మరుద్వేగంబు వృక్షాళినిం
గారించుం, గదలించుఁగాని, గిరులం గంపింపఁగాఁ జేయునే?
క్రూరుల్ దైత్యులు జానకీరమణి నీఘోరాటవిం దాచియుం;
డ్రో రామా! వెదుకంగ నేలనియె; వారుత్సాహులై హ్రాదినీ
తీరాలున్, పలుపెద్దకొండగుహలం దేజూచుచున్ బోవుచో
"నారీరత్నమ! జానకీ ఎచట నున్నావేల గాన్పింప" వం
చా రాముం డెలుఁగెత్తి బిల్చె; ప్రతివాక్యం బెందునుంబొందమిన్;
హారమ్యప్రకృతీ! రవీ! పవన! మీరైనం గటాక్షించి యే
క్రూరుల్ నాసతి దొంగిలించిరొకో పల్కుం"డంచు వేడెన్; సమా
చారం బించుకలేక క్రుద్ధుఁడు " జగత్సంహారముంజేతు, మ

దైర్వివ్రాతముతోడ! నీ ప్రకృతి అంతంబౌను! గాకం"చనుం
గ్రూరాస్త్రంబునుదీసె! లక్ష్మణుఁడు "సూర్యుంగాంతులున్, జంద్రునీ
హారంబుం, ధరయోర్పు, చూడ సహజంబౌనట్లు, నీమూర్తిలో
కారుణ్యంబు సమగ్రాశ్రయించె; నిపు డొక్కండెవ్వఁడో దొంగకై
మీఱి విశ్వము నాశనమ్మొనరుపన్ నేలే! మృగాలల్లఁ గ
న్నీరుంగార్చుచు దక్షిణాశ మనలన్ వీక్షించుచుం బోయెడిన్;
శ్రీరామా! మన మాదిశం జనవలెన్, శీఘ్రమ్ముగా నంచు, నా
దారిం బోయిరి; నేలపై బడిన రత్నంబుల్, బువుల్, ముక్కలా
నారాచ ధ్వజ ఛత్రచామర తురంగస్యందన శ్రేణికల్
వారీక్షించుచు, నెవ్వారొక్కసతికై పంతానఁ బోరాడి న
ట్లారూఢిం గ్రహియించి, సీతహృతయో, ఆహారితంబౌటయో,
దూరంబౌటయొ నిక్కమంచు? మునుముందున్ జూచి రా రాఘవుల్
ఘోరాగ్రేసరు, బక్షహీను, ద్విజవంశ్యున్, రక్తసిక్తాంగునిన్,
గ్రూరాఘాతు, జటాయు; నెవ్వఁడో మహాక్రూరుండు సీతమ్మ నా
హారంబుం గొని, దొర్లువాడనుచుఁ గ్రోధాయత్తుఁడై దూఁకి "ఓ
రోరీ! ఎవ్వఁడ? వేమిచేసె దనఁగా? నుత్కంఠుఁడై బాష్పముల్
గారన్, "రామ! జటాయువున్, వినుమెఱుంగం బల్కెదన్ సర్వమున్;
మీరల్ లేని తఱిన్ విరాగికృతియు భూమీపుత్రికం బట్టి లం
కా రాజ్యాధిపుఁడైన రావణుఁ డమోఘస్యంద నారూఢుఁడై
తా రాధ్వంబున నేఁగె; జానకి మహార్తధ్వానమున్ విన్న నే
వారింపం జనిదైత్యు నొంచితిని; కోపంబంది మత్పక్షముల్
క్రూరాసిం దెగనేసి దక్షిణఁపుదిక్కుం బట్టి యేఁగెం జుమీ;
మీరా దిక్కునఁ బొండు; ప్రౌఢమతులా మీదం బ్రయత్నింపుఁ, డా
పారావారముమధ్య లంక దనుజావాసంబు; భద్రంబుఁ జే
కూరుంగావుత! మీ" కటంచ తఁడు పల్కుల్ మాని బాధార్తిచే
శ్రీరామాంఘ్రుల వ్రాలి ప్రాణములు బాసెన్, జూచి రాముండు క
న్నీరుంగార్చి, పరోపకారి, సుగుణానీకుండు, పుణ్యుండయో!

పిదుండితఁడుమన్నన్; సుత్తిమగటుల్ వేఁగూర్చి గా'కంచటన్
దాకల్ వేఁకలఁజేర్చి, వహ్ని విహగోత్తంసుని దహింపంగ, నా
శ్రీరామప్రభు హస్తతీర్థముల ప్రాప్తిన్ బున్యలోకాప్తిన్
జేరెన్; పక్షికి మోక్షమిచ్చి, చనరెన్ శ్రీరామచంద్రుండు క్రౌం
చారణ్యంబునకిచ్చి, లక్ష్మణునితో నందుం గవేషించుచున్.
దారిం గాంచె; కబంధముం, ప్రబలదంష్ట్రిన్, ఘోరదేహ్ని, మహా
జని సుగ్రీవునిఁజేరి గావనుని వాంఛల్ నేర్పుమైఁజెప్పి ని
ల్చెను, సుగ్రీవుఁడువాని సేనకులు, ఛీ! ఛీ! నీమదఁడాయంచు దూ
షణకోషప్రతిభాషలంబలికి, శిక్షాదండ నోద్దండముం
డన కార్యంబులుసల్పఁబోవు నెడ, నడ్డంబౌచు రాముండు " దూ
తను దండించుట పాడికాదతఁడు చిత్రస్వామికాఁడన్యకా
ర్య నిమగ్న ప్రతిబింబరూపుఁడు, నవధ్యస్థానసంరక్షితుం "
డనఁబోఁదోలిరివాని, నాపిదప, మాయామానుషకారుడో
యన తదా రఘునరామమూర్తి, నియతుండై, రాజయోగ ప్రభా
జనితానంద సుధామధు ప్రముదితస్వాంతుండునై, శాంతుఁడై
ఘనదీక్షాపరుఁడై, సముద్రుని మహాగంభీరరూపంబు భా
పనఁగావించి, తదేకదృష్టినిడి, యాహ్వానంబుఁ గావించుచుక్
దినముల్మూఁడటులుండఁగా, (దగినమూర్తిం దాల్చి రూపించ కు
ద్ఘన గంభీర తరంగ మాలికలతో గర్వించి యుప్పొంగి నిం 175
గినిముట్టంగ సముద్రుఁడెంతయుఁ జెలంగెక్ రాఘవుండంత నా
తనిగర్వంబును సర్వమూడ్చుటకు కోదండంబుఁజేపట్టి కో
లను సంధించి భయంకరాకృతినినిల్వన్, ధీసముద్రిండునై
ఘన గంభీరసముద్రుఁడప్పుడు, శుభాకారంబుతో నచ్చి రా
ముని పాదంబులకుం బ్రణామమిడుచుంబూజించి యిట్లాడె "ర
క్షణసేయంగ దెనన్ను, లంకకును మార్గంబిచ్చెద న్నీటిమీ
దను దేలింతునలుండు వైచినగిరీంద్రంబుల్ మహావృక్షముల్
నను నీదాసునిఁజేసి సేతువునిటక్ నాపైని నిర్మింపు, మీ
శుని సంకల్పము రూపుదాల్చు నెపుడున్ జోద్యంబుగా దేవ! యీ
ముని వేషంబున నీవుపోవుచు రణంబుం జేయు టౌచిత్యమా?
యినవంశోద్భవ సార్వభౌమునకి వే యిష్టాంబరాలంకృతుల్

రణపరాచితదివ్యరత్నవరశస్త్రంబుల్ ధరింపంగ దే"
యని యాకాశమున కేతెంచిన విభుండు శాంతాత్ముండు రాఘవుండ నె
త్తిన బాణాస్త్రము లబ్బుటే నిలుపఁ, బ్రార్థించెన్ సముద్రుం డిటుల్
"నను బాలింపుము విన్నపంబు విని, బాణంబెత్తినం దింపబో
వని పీడుంచవు, ద్రుమకుల్యమను మహాకారోగ్రగర్తంబులో
నను బాధించుచు నిల్చి యెందరో మహాసత్వంబుల్ నేఁడె వా
రిని సంహారముచేసి యామమునుగుఁ జేయం భూమిగా మార్చుమా"
యనిలక్ష్యంబును జూప, రాఘవు డమోఘాస్త్రప్రభాశక్తి నో
క్షణకాలంబున లక్ష్యశుద్ధిఁగొని రక్షశ్శ్రేణిబలం బాల్చి, త
ద్ఘనగర్తంబును భూమిగా, సరససౌందర్యంచితోద్యానపా
వనసుక్షేత్రముగా నొనర్చె, నమరుల్ వర్షించి రానందనం
దనసౌందర్యవనప్రసూనములు. ధన్యంబయ్యె జన్మంబు పా
వనభూదేవికి పేరమాతకు, కపివ్రాతంబు లత్యంతభ
క్తిని శ్రీరాముని బ్రస్తుతించెడితఱిన్, గేల్మోడ్చి, విజ్ఞానసా 200
ధనసంపన్నుఁడు, శాస్త్రపారగుఁడు, సత్యజ్ఞానసద్యోగపా
వనమార్గాంచితుఁడౌ నలుండు,వినయప్రావీణ్యభావంబు రా
మునిపై నిల్పుచు రామునాజ్ఞఁగొని, సత్పూజావిధుల్ సల్పి త
క్షణమే వారిధిఁ గట్టసాగె. కపులాశల్ మీఱ దేశాలనిం
డిన పెన్గొండలు, వృక్షతండములు, దంశీఱ విక్రమజ్ఞానసా
ధనధీపౌరుషశక్తులం బెఱికి పంతాలాడుచుం దెచ్చి యి
చ్చిన మాత్రంబున నందుకొంచు నలుఁడున్ జేఁజేత నవ్వాని న
వ్వనరాశిం బడవైచి, వార్నిధిని శోభావైభవోపేతసా
రనిధి న్నాల్గుపవళ్ళుగట్టె, నతిచిత్రంబై, విశేషాద్భుతం
బున్నై సర్వసుపర్వవందితమునై, పూజ్యంబునై, కార్యసా
ధనమా సేతువుపైని ఘోరరణయాత్రారంభదారంభులై
రణబేరీగణకాహళధ్వనులు, ఘోరంబై చెవుల్ముట్ట పె
ద్దనినాదంబులు చేయుచుం గపులు, పంక్తుల్ దీర్చి శ్రీరామచం

దు్రసివెన్నంటఁ, విభీషణుండు తమ కందుండారిఁ జూపంగ, లం
కను నిశ్శంకను జేసి, రప్పు డకలంకంబైన శ్రీరామపా
వనపాదద్వయమందు నిల్వఁగ నె "శ్రీవైకుంఠమై, లంక పా
వనపుణ్యాంచితధన్యజీవనములన్ వర్ధిల్లదే నేఁటితో
ననఘా! నీ మృదుపాదముద్రికలభాగ్యం బందె" నంచుఁ విభీ
షణుఁ డాపాదములంటి మ్రొక్కె, నటు లా సైన్యావళుల్ నేలయీ
నినచండంబున లంకలో దిగుటచే నిశ్చేష్టుఁడై, జ్ఞానవ
ర్తనుఁడై రావణుఁ డాశలందుకొనె, శ్రీరాముండు చేఁజిక్కిన
చ్చెను లంకాపురికంచు మెచ్చుకొనె, దృష్టిన్ సర్వముం జూచె; త
ద్ఘనుజేశుం డటుపై సభాసదులతోఁ దంత్రాంగమంత్రాంగయో
చనలం జేయుఁగ, వారలంద రతి వాచాగర్వమొప్పార "రా
మునిసంప్రార్థబలప్రతాపములు రూపుల్ దాల్చుచుంగోతులా 22
యెను, నీతమ్ముఁడు కుంభకర్ణుఁడు సుతుం డిమ్మేఘనాథుండు, నె 5
ట్టన దిక్పాలురఁ బట్టికట్టిన ప్రచండస్వామి వీవున్ మహో
గ్రనిశాటుల్ పటుభీకరార్భటభటవ్రాతంబులు న్నిల్వఁ దు
చ్ఛనరుల్ వానరు లెందునిల్వఁగలరా! శంకింప నీకేల? మా
కణుమాత్రంబును లేదుసందియ" మనన్ హర్షించి యుప్పొంగి, రా
వణుఁ డా వానరసైన్యమర్మము, రణవ్యాపారధర్మంబుఁ గ
న్గొన నాపై శుకసారణప్రముఖులం గోప్యంబుగా నంపె, వా
రును మాయాకపిరూపధారులయి, శత్రుల్ పోల్చలేనట్టి చొ
ప్పున వర్తింప, విభీషణుండు, కపిరూపుందాల్చురాకాసులన్
గని బంధించి, కృపాత్ము రామునిసమక్షంబందుఁ జేర్పించి యి
ట్లనె "సారూప్యమహత్వసిద్ధిఁగొన మాయామంత్రతంత్రాంగ సా
ధనలం జేకొని వచ్చి రీ కుటిలమిథ్యాసాధకుల్ కేకిఁ బో
లునె కాకం బొకకొంతపింఛమును దాల్చుంగాక, దుర్మార్గ వ
ర్తను లీరక్కసిమూఁక లొక్కొకరి నేరంబెంచి శిక్షింపుమా"
యన రాముండు దయాభిరాముఁడు, వినోదానందుఁడై వారినే,

దవి సోపానంబులఁ గాంచి నవ్వుకొని నేరంజేసియుఁ గాదేమ సాం
దని యాజ్ఞాపన మిచ్చు కేతెడప్రగా నాద్యాక్షుడు జొచ్చియు రా
వణునింజేరి "మహారథా! పిత్రులు మహాత్ములే, మహాశయ. లం
దును శ్రీరాముడ కేయుఁ జెవ్వారికె నెందుం జేసినాడెంగఁ జా
లవి మధ్యందిననాథుఁ డెందులకు జాలంచెంచె, సీతామహా
వనితారత్నము నంపి, రామచరణాబ్జంబుల్ తెలంగొల్చుచే
మన కన్నింటను సేమమంచుఁ బలుకన్ మంటల్ పెకల్ ప్రస్ఫు మో
మున నేత్రంబుల రాక్షసేశ్వరునకున్, బూర్ణాహుతిం బొంచె నా
తని శాంతిక్షమ లా క్రుధాగ్నిఁ బడి, క్రోధంబెల్ల మూర్తీభవిం
చిన చందంబునఁ గన్పెమల్కైనదక్ష "సీతకాసమర్పించి భ 250
క్తిని సేవింతునె? సేవకాధముఁడనా! దివ్యప్రభావోన్న
ధనమంత్రంబులు. యంత్రతంత్రనయవిద్యా లోకపెస్సల్ప రా
ముని సాధించుట దుష్కటంబగునె! సంప్రాప్తాత్ముఁడ న్నేను! నా
పని సాధించుట గాని సేవలొనరింపం గాదు, నే నా విభీ
షణుఁడన్ గా నతిభక్తిఁ జూపి ప్రుషస్వాతంత్ర్యముం బాయ నే
రను, రం డా దిశ కేగి వైరిభటవర్గంబున్ సమీక్షించి, రా
ముని రూపంబును జూచి యాపయిని నేర్పుల్ మీర యోచింపవ
చ్చును జేయంగలకార్యతత్త్వముల" నంచున్ ధీరుఁడై పల్కి, రా
వణుఁ డా పై శుకసారణుల్ గొలువ దివ్యంబైన సౌధంబు నె
క్కెను, దానంగల దూరదర్శినుల శక్తిం బెంచి నక్షత్రకో
టనివీక్షించు ఖగోళతంత్రవిదు మాడ్కిన్ జూడఁగా నాసె; నా
రణుఁ డందందు గలట్టి సైన్యభటవర్గశ్రేణులన్, లక్ష్మణున్
హనుమంతుం, గపిరాజు, నంగదుని, నీలాఖ్యున్, నలున్, జాంబవం
తుని, నానాకపివీరసంఘముల, గంతుల్ వైచుచున్ దాటుచున్
దినుచుం బాడుచు, నాడు కోతులను, నిర్దిష్టంబుగాఁ జూప, రా
వణుఁ డీక్షించెను, వారిలో నసము దివ్యజ్యోతియై, చుక్కలం
ఘున తేజంబున వెల్గు చంద్రుఁడయి విజ్ఞానప్రభాపూర్ణమౌ

క్షణసంక్షుల్ పరివారవర్గముల్పై సారించువాఁడై, విభీ
షణుఁ జేమేమొ రహస్యముల్ నుడివి హస్తద్వంద్వముల్
మోడ్చి మ్రో
లను నిల్చుండ, కరంబునన్ శరము లీలావిక్రమస్ఫూర్తి పెం
పున నిర్లక్ష్యవిధానఁ ద్రిప్పుచు సుఖాత్ముండైన కోదండరా
ముని, మారీచవిచిత్రచర్మమృగసంభూతంబు చర్మంబు మీఁ
దను లీలం బవళించువాని, నొక పాదం బంజనాపుత్రుమీఁ
దను సారించుచు హస్త మంగదునిమీఁద న్నిల్పి సుగ్రీవుమీఁ
ద నొయారంబుగ వ్రాలువాని, పరతత్త్వం బెల్ల రూపించి మిం 275
చిన యట్లొప్పెడు వాని, పాలకడలిన్ శేషాహితల్పంబు మీఁ
దను భాసిల్లెడు విష్ణుమూర్తి యను సత్యంబెల్లరూపించు రా
ముని లంకేశుఁడు గాంచినంతనె, భవంబుల్ స్వర్గముల్ దాఁటి యా
తని బుద్ధీంద్రియ మెప్పుడో యెచటనో దర్శించినట్లాయె, వెం
టనె మాయామయలోక మందుఁ బడి భ్రష్టజ్ఞానియై, దుష్టవ
ర్తనుఁడై, తాంత్రికకార్యరంగమున శ్రద్ధంబూని, మాయాబలం
బున శ్రీరాముని లొంగఁదీసెడు తలంపుల్ బెంచి దర్పించి త
త్క్షణమే తంత్రవిశారదప్రతిభులన్ శార్దూలముఖ్యప్రవీ
ణనిశానాయకచారులన్, రిపుల సైన్యస్తోమముం జొచ్చి, నే
ర్పున దత్తద్రణధర్మపద్ధతులు, సంపూర్ణంబుగా నేర్చి రం
డనె, వారల్ విపరీతవానరులయట్లాకారముల్దాల్చి, యిం
దును నందుం దిరుగాడఁ దంత్రవిదులం దుర్మార్గులం జారులన్
గని బంధించె విభీషణుండు, తగుశిక్షం జేయ శ్రీరామచం
ద్రుని ముందున్నిలిపెన్, దయారససముద్రుండైన విజ్ఞానవీ
క్షణుఁ డా రాముఁడు, బొమ్మలాటఁగనుచున్ సంపూర్ణసంతోషవా
ర్ధిని దూఁగాడెడు సర్వసాక్షియయి, శాంతింబొందియు న్మందలిం
చెను గోపంబునటించి యిట్లు దనుజశ్రేణిన్ "బ్రశాంతిన్ సుఖం
బున మీ రేగుఁడు, భీతిఁబీడుఁడు, రణంబున్సల్ప లంకాపురం

బునకున్ నే పరుదెంచుచుంటి నని మీ భావాలుకోఁ జెప్పెడి
విని మాసీతను మా కొసంగినవ రే! వేకొంతు దోషాదించినన్,
మాను ముల్లోకము లందు నెవ్వ రెఱుఁగం బోవట్టి రామాయణం
బున యుద్ధక్రియ సిద్ధమానసుఁడ నెన్నం దగు కోదండ మా
స్థానసంధానవిశాలపాటవము హర్యాలాస్త్ర బాహుల్యమో
ల్బణ ఘోరాస్త్రములో... కలుష హార్యయుంటు మీరాజు చ
చ్చినను జచ్చిన్న నలోకకంటకుఁడు నాయుకా నిర్జయుంబుఁను నే
నాను వాక్యంబు తెలుపంగఁ జెప్పినాఁడ నే, నా రా మాటలా రేతినే
ననుజన్మాని కెఱుఁగఁ జెప్పుమనుచు, సీతకా లోకమాతకున్ నవి
తినను, సద్భక్తిని రాముపాదములు చెంతన్నిల్చి యుప్పొంగి హా
ర్దవఁ గావించుట మోక్షమార్గము: కొన్నిప్రాణులకుఁ గూర్చిన
క్షణాలం దోలుచు, తింత్రియుద్ధమునకున్ సంసిద్ధుఁడై, విశ్వమం
దు నికేవ్వం డెమరించు రావణుఁడు విద్యుజ్జిహ్వు రావించి, రా
ముని మాయాశిరమున్ శరంబు, ధనువుం బుట్టించి సీతాసతీ
ఘన సౌందర్యవిశాలదృష్టులఁ బడంగా నిల్పినం చూచితే
యు, నతం డా విధినల్పె: సీత తనముం దా గూడ మబ్బూచి మిం
చిన దుఃఖంబున భాష్పముల్ విడుచుచున్ శ్రీరాముమాయాశిరం
బును హస్తంబులఁ బట్టి యేస్ను నమపుంబుంజూచి హైన్యోదంచా
కొను సంభోషనజేసి చేమనకుఁ జేర్పించితి యుట్లాడె "భ
క్తిని బూజించెద నేటి కేడ్చెదవు? నీ దేవుండు రాముండు చ
చ్చిన నేనుంటిని! మూఁడులోకములు నీచే నేఁడె యేలింతు! రా
ముని బాణంబు సహించినన్ పరుశరంబుల్ తీవ్రమై నన్ను న
క్షణము బాధలఁ బెట్టుచున్నవి, శుభాశాభాగకారుణ్యాక్షి
క్షణహాసంబులు నా పయిన్నిలిపి, మోక్షంబిచ్చి రక్షింపుమా"
యని యింకేమొ పలింపఁబోవ, సమరప్రారంభసంరంభదీ
పణానానారణదుందుభిస్వనము లాశల్ మీరఁ ఘోషించె, నా
ధ్వనితో సీతమొగంబు నుత్తరముగా దైన్యోద్భాసం బడ

క్రొత్త సీతా న్వేషించె: సుగ్రీవుని కెల్లెడలన్ గార్యసా
ధనయత్నంబు ఫలించితీనని యుత్సాహ ప్రభావంద ద్వై
గ్వనిధానందయి రాణించిరి: యుద్ధారంభకాలంబునే
యనుమానంబులు తీరునందము మాయంబాయె, మాయాశిరం
బును, బాణంబును, విల్లు: వీరుడగు రాముండే మహాయుద్ధఘో
షను రూపించెను సీత కన్నె దెసలన్, సద్యోగభాగ్యోన్నతై
క్షణకాలంబు యుగంబుగా గడపుచున్ శాంతాత్మ శ్రీరాము. స
ద్వినయంబొప్పగ మోహదృష్టిమహిమన్ వీక్షించు ప్రేమం దెస్సహా
వనమార్గంబున సీత జీవనము సల్పంజాలె, లంకాపురిం
బునకుం జుట్టును ముట్టడించిన కపుల్ పుట్టించు సంగ్రామఘో
షణముల్, భీకరఘోరభీషణరణోత్సాహధ్వనుల్, వీరవై
రినికాయంబుల సింహనాదములు, భేరీదుందుభిధ్వానముల్
విని లంకాపురి వీధులం దసురతత్స్త్రీరత్నముల్, బాలకుల్
వినయుల్, వృద్ధులు, సాధుసంఘములు, నిర్వేదించి, భీతిల్లి యీ
దును నందుం బరువెత్తుచు న్నిలుచుచుం దూషించుచుండెన్ మహా
జనకల్లోలము మాల్యవంతుడను ధీనాయకుండు, మంత్రీశుడున్
గని లంకేశునిం జేరి " సర్వజనదుఃఖావిష్టసంజాతభీ
షణయుద్ధంబును మాని, సీతను మహాశాంతాత్మునిం డా రామచం
ద్రుని పాదంబుల వద్ద నిల్పి, వినయోక్తుల్ బల్కి సద్భక్తి నా
తని సేవించిన మేలుగాదె" యన క్రుద్ధస్వాంతుండై యాక్షపీ
క్షణుండై జ్ఞానవిచక్షణప్రతిభుండై, శాంతంబు గోల్పోయి, మం
త్రిని ధీమంతుని, మాల్యవంతు నొక రీతిం జూచి, హెచ్చించు త
క్షణమే యుద్ధపు పద్ధతుల్ నెరపుచున్, సైన్యంబు భాగించి, యూ
ర్ధ్వన ధీశక్తుం బ్రహస్తుని న్నిలిపె, పార్శ్వాన దక్షిణంబందు ని
ల్పెను, ధీరాత్మజు నింద్రజిత్తు, ఘను నిక్కెం బశ్చిమంబందు, దా
నును వీరుల్ శుకసారణుల్ నిలిచి రెంతో సేనతో నుత్తరం
బున, లంకాపురదుర్గమధ్యమున ధీమూర్తిన్ విరూపాక్షు నుం

చేసిన యుద్ధంబున కట్లు రావణుండు సంసిద్ధుండై గావించుటలన్
విని రాముండు, ప్రహస్తు గెల్వంగ మహాకపిరాత్మని నీలు ని
ల్పెను, పార్శ్వంబు గెలువంగ నంగదుని నిల్పెన్, మేఘనాథుం జయిం
చ నిశాటాంతకు నాంజనేయు నిల్పెన్, సుగ్రీవ విభీషణుం దా
నును దమ్ముండను రావణాసురుని ముందు నిల్వంగా నిశ్చయం
బును గావించె, దశాననుకార్ముక నేర్పుం జూచి యాకీర్తి కి
రనికాయంబులు నిల్పి రావణుని దర్పంబు ప్రతాపంబు పెం
పును నిక్కించి, సువేలపర్వతశిఖరంబుకెక్కి, లంకాపురం
బును, లంకేశుని సేనలం, గనుల కింపుగా సొంపు పెంపార జే
యు నవీనోన్నతగోపురావళుల, దివ్యోజ్జ్వలకైలాసవా
సనివాసాంకితసౌధరాజముల, సస్యశ్యామలానంతభా
గ్యనిధానంబుల క్షేత్రసంపదల, దివ్యానందుండై కాంచుచుం
డ, నిశాటోత్తముండౌ విభీషణుండు, పటం జూపు నున్నట్టివా
రిని వేర్వేరుగ రావణప్రముఖనిర్ఝరప్రతాపాన్వులన్
దనవారినెన్ వివరించి రామునకు బ్రస్థం జూపుచున్నంతలో
గనె సుగ్రీవుండు రావణాసురుని, కిష్కింధ గాయమువెంగ దా
మునినోర్నైనను జెప్పక గిరిశిఖరంబునుండి లంఘించి రా
వణు నొక్కుమ్మడిం దాకె. ధిక్కరించి కేకన్ నాంచలోఁ గొందు నె
ట్టన నాస్త్రంబులనోష, పాదములతోడం బట్టుచుం దట్టుచున్
ఘనవక్షస్థలఘాతపాతములతో గర్జించు నర్జించుచున్
పెనుబొబ్బల్ దిశలందు దోలుచును, గంపింపంగ రంగస్థలం
బునవేసట్టుల మల్లయుద్ధముల నెన్నెన్నో గతుల్సల్పి, ని
క్రమణోత్తీర్ణాధికవహ్ని కీలలువలం గన్గొంచు సహించుకొం
చును విశ్రాంతిం గొనంగ విల్చుతజ్ఞ రక్షోధిపు లా రావణేం
ద్రుని బంధింపఁదలంచి, కట్టయిన శత్రుల్ కుర్రింగుచుం గాలోంగి త
త్క్షణమే యుద్ధము మానుకొందును నిరుత్సాహంబుతో సంచు నా
తని బంధించుటకేగి, రాతఁడు లఘుత్వంబొప్ప నాకాశమే

[illegible] రాఘవు [illegible] 375
[illegible] ఠించి, రా
[illegible]
[illegible] నాటంకింప [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] సంగమని [illegible] " నా
యక! నీవేసుము [illegible]
[illegible] వింపి విశేష [illegible] ముకకేగ [illegible]
డి, సధానంబుగ భక్తిమార్గమున దృష్టినిల్పి సేవింపందువో!
ఘనమేదో ఋణమేదో యెంచుకొనను స్వాతంత్ర్యంబు నీకున్న దిం
దును నందుం దరియించు మార్గము [illegible] యెరింగించుకొ
న్నను [illegible]! [illegible]
వన నాకాశ [illegible]
వను దేశం గని యంగమందు నిజ [illegible]
[illegible]
[illegible]
నిని బంధింప నతండు తద్దనుజాలన్ [illegible] ము
త్తైను భూమింబులోన వారకలు [illegible]
స్థాని క్రోధించి ఖరాత్మజుండు సుఖమందన్ బాణముల్ వైచి శా
[illegible] బొందింప [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] రాఘవుండు [illegible] 400
వును దెంపు [illegible] సా

ధనసంపత్ప్రభఁ జూపి సంతసముతోఁ దాన్యాహవ్యమారంభుఁడై
దనుజశ్రేణుల సన్నుతింపఁ జాపల్ పెట్టి రారాక్షసుల్
కినుకల్ వాక్రుత్తరంగసంక్షోభంగ మింగాను మిరాఁగాను గ
ద్రిణభూమిం బరిసంతనే విరిగి శీర్షంబాయుచుండంగ, నుం
టను లక్షల్ గలభంబు లొక్కపరి మూర్ఛత్వంబుతోఁ జొప్పు, చ
చ్చిన చందంబున, ఘోరమారణయాగార్థ్యం తోప్పుచుం జన్ముచుం
డ, నివారింపవలంచి, ధీయుతుఁడు చంద్రవాభవర్ధంపథం
సనధీయుండగు మేఘనాథుఁ డప్పనస్తంబాయెనై, ఘోరమా
రణకర్మంబొనరింపఁబూనుకొనె, శీఘ్రింబగి హోమాలయం
బున నాథప్రాణమంత్రతంత్రములతో ప్రాణాపిఘల్ సల్పె రం
టనె బంగారుపరథంబు, సర్వములజంబుల్ రెండు, నానాహవన
హ్నాని జన్నింపె నతండు తద్విధముపై నేలించి సంగ్రామభూ
మిని నానాకలికలు నృపులు, సింహభూతానేకమ...పై
...స్త్రంబులు పెంచి పోసి, మహాస్త్రంబుగా ...
ల్లును వర్షించె, నిశాచరాభిమతముల్ పొంగార నాకాశ మె
ల్లను గాఢాంధతమంబొనర్చె; ఘనమారుతాల్ సాంద్రనీహారకల
క్షణనీలాంబరదోషనామాలికలుగాఁ గల్పించె, మాయావిద
గ్ధుండై, మేఘనినాదుండై, సమరధీరాగ్రుండై, రాముల
క్ష్మణులఁ లక్ష్యముఁ జేసి నానాశరసంఘాతప్రహారంబులం
దు నిబంధించెను, మూర్ఛఁబుచ్చె, పరమాత్ముం డంత మాత్రాన
ఘం

గునె! యుద్ధానవికారమాయ్యుఁడు సల్పెంచెనె! ... గుండు రా
మప్రభాలుం జటిపూతకర్ణగుణాసంబద్ధాంగు లై నల్లు నె
ల్వని గోల్పోవక చుట్టఁజూచె, సమరోద్వృత్తు న్మూర్ఛఁగొన్నట్టి ల
క్ష్మణునిం గాంచి తపించె, నంతఁ గపు లానందంబు వీక్షించి పే 425
రిన దుఃఖంబున నేడ్వసాగి, రప్పు డాస్మృత్తాంతమును గంపిరిక
దనుజస్వామికి మేఘనాథుఁ డమితోత్సాహప్రభానందన

క్షేమమై చెప్పెను; రావణుండును రణవార్తల్ వేగఁ జాటించె ప
ట్టణరాజంబున నాల్గుమూలల "నశేషింబెల్లనిష్ఠించె, జా
నకీ! నీ శ్రీరాముఁడు పాశబంధములు. నీ కింక నా భర్తనాఁ డింక గ
ప్పునాఁడే యగు సీత, కామ నీపై జీవేశ్వరిం జేయనా!"
యని గర్వించి మదించి రావణుఁ డశోకానందసద్వాటికన్
పరిణామోల్లాసవిలాసభోగములలో రాగాంబుధిం దేల నెం
చెను, మార్గంబులు గూడదీయు త్రిజటన్ సీతామహాదేవి చెం
తను నేమించెను బోధసేయుటకు, సీతాకాంతయే యేగి రా
మునిఁ జైతన్యవిహీను గాంచిన మహామోహాంబుధిన్ మున్గఁ జూ
చు నటించుం దలపోసె, సీతను రణక్షోణీతలిం ద్రిప్పి ర
మ్మనుచుం బుష్పకమంపె నా త్రిజట తోడై యుండ సీతాసతీ
మణి నా యానముమీఁదఁ ద్రిప్పె వినవంశపాత్రీభవోత్కృష్టఘో
షముల రాజితరామలక్ష్మణుల దృష్టిం జూచి శోకంబుతో బా
ధను బోదోలి తలంచె సీత యిటు "సద్భక్తి! మాంత్రిణీ! జీవల
క్షణముల్ మాయుటలేదు, సత్కళలతో సందీప్తమై దేహముల్
పరిణామానందవిలాసభావములం భాసిల్లె, యోగస్ఫురద్భా
వనిరూఢిన్ విలసిల్లుచుండిరని సంభావించి సంతోషసం
జనితాశ్రుల్ వెడలించె దుఃఖమున నాకల్ పీడి బాష్పంబులో
లోన నటించుం దలపోయుచుం ద్రిజట పల్కెన్ సీతతో నీగతిన్
"గాఢబాహుపుష్పకయానమందు విధవల్ గూర్చున్నచో సాగ, దీ
వును బుణ్యాంగనవోలె సాగె నిది దేవుండుండె! ధర్మంబు గె
ల్చెను! పూర్వార్జితపుణ్యలేశములు నాలో సల్పి నీసేవకై
వినియుక్తంబగుచుండె, శాంతిలుము జేపి!" యంచు బోధించెఁ ద 450
ద్వనితారత్నము లిర్వు రాపిదప తాపజ్వాలలం బాసి పా
వనదివ్యోన్నతశాంతభావములతో భాసిల్లుచుం, బుష్పకం
బున నేతెంచి యశోకదివ్యవనముం భూషింపఁగా, నంతలో
బరిణామానందవిలాసభాసురకళావ్యాసంగసంసేవనం

జనిగోల్లాసనసన్నికీర్తియును, స్వేచ్ఛాలోకసంచారి. పా
వనదివ్యాయుధహస్తిపంక్తియును, మహోన్నతుండు, శ్రీరాముం
డనవద్యాధికసత్యస్థైర్యదీప్తిభావాదంబరాకృతిన్
వినుపింప స్వరపల్లవము స్వరపై, సత్వరాధిపునిన్ సమా
ప్తిని శ్రీరాముని జూచి యిట్లనియె " సంపూర్ణశ్రీభాస్వరా నా
యనఘా! బంధనముల్ ద్రుంచెల్ గెలుచు సయ్యాటికా! వైకుంఠలో
కనివాసా! వినతాసుతీరుణియును, విఖ్యాతాహిరిపుంగవా
గ్రహి నీవాహనముండె. నీవతని సంకల్పించి భావించవే!"
యని సంబోధనచేసి రాగ, నటుపై నాగాంతకాఖ్యుండు రా
మనృపాలుండు భగేశ్వరున్మదిని సంభావించె. నే తెంగు త
ద్వినతాపుత్రుడు సూక్ష్మరూపిలసద్వేగంబాతనా
తనవాహనాగపాదములు, శ్రీరామచంద్రుండా చిం
తలు దీర్చుంతనుదెంచె, తిన్ననిగ సంధిన్ చేరబంచెను రా
ముని కేషంబు నిరామయంబుగ సుధాపూర్ణంబుగా సల్పి, రా
మునియాజ్ఞన్ గొని మూడులోకముల మెప్పందించి వైకుంఠమే
గెను, గాఢాంధతమంబుమీరెను, వెలింగెన్ భానుడున్, వానరుల్
రణకోలాహలసంకులధ్వనులతో రక్షోభటానీకమున్
ఘనపాపాటవితావవృత్తిరతితో గాఢంబుగా దాకి భం
జనభూమి న్నలుప్రక్కలం గలదుముమంటన్ రాక్షసేంద్రుండు త
ద్రణవార్తల్విని లోనమండిపడి, రాజద్రోహవిద్వేషసి
క్తమనస్కుడై యుంపెరణంబు నల్పుటకు, దీక్షన్ దురాక్షధూమ్రాక్ష, దీర్ఘద
క్షణ మార్తండు భయంకరాకృతిని సంగ్రామస్థలిం జేర్చె, న
ద్దనుచుం దుర్దశనంబు లప్పుడు శ్రీకాకాకనముఖ్యాయుధ
న్నను, లక్ష్యంబును జేయలేకతడు జనస్థాన మందుజొచ్చినై
తన బాహాపటిమంబు, శస్త్రరణవిద్యాపాటవోద్రేకముల్
గనుపింపం గదిసెను వర్గముపయిం గర్వంబుతోడ దాకి, శ్రీ
మణాయుష్యంబొనరించుచుండ, బహుసైన్యంబు మిగులంగ నా

[illegible]. [illegible] చేసెన్ [illegible]
[illegible] వానరుల్ [illegible]
[illegible]. [illegible] విలోకించి [illegible]
[illegible], [illegible]
[illegible] చేరఁదీయుచు, [illegible]
[illegible] వానరుల్ [illegible] క్రోధించుచుం [illegible]
[illegible] రాటంబుతోఁ జేరఁగా
ఘనుఁడై [illegible] సంతసగ మొక్కలం [illegible] జనా
తనయుం [illegible] మొత్తె [illegible]
ఘనుడాతండును జచ్చె, నప్పుడు మహాకాయుండు [illegible]
క్షను [illegible], పిశాచభీకరముఖా [illegible]
[illegible] రణంబు సేయుటకు. తమ్ముండౌ [illegible] నాథునిన్
హనుమంతుల్ [illegible]
[illegible] జనుచెంచె; [illegible]
[illegible] నెదిర్చెం. [illegible]
[illegible] విలోకించుచు, [illegible]. [illegible]
[illegible]ములఁ [illegible], [illegible]. [illegible]
[illegible] మొత్తంబుగ మొత్తె [illegible] మహాకాయుండు [illegible]
[illegible] తమ్ముండును జచ్చినారనుచు [illegible] 500
కములన్ [illegible] విస్ఫులింగములు, హుంకారంబు [illegible]
[illegible] యుద్ధంబునకుం [illegible]
[illegible] దిక్కుల్ [illegible]
ఘనసింహనాదంబులు సేయుచున్వాడు తా, సంగ్రామంబులో నాతనిన్
ఘనశైలాగ్రము బట్టి కొట్టి నిహతుం గావించె నీలుండు, నా
[illegible] జచ్చిరి వానిమంత్రులును యుద్ధజ్వాలలం [illegible]
[illegible] విషాద [illegible]
[illegible] భటులకాజ్ఞల్ సేయ [illegible]

పను సిద్ధంబొనరించి, ఇందు నత వాటమునందున్న హోమకుం
జను వేళ సమిదాజ్యమ్ముల్ వేలుపు నాశల్ జాగ మండోదరి
పతితాప్యము వచ్చి భక్తిరస మొప్పం భర్తృపాదారవిం
దముల్ జేసి సమస్తరాజసులు మోదంబందు చందాన సం
గ్రామాణింపగ వేడె, సీతను రావణాసురుండు రాముండు గై
కొన నర్పించుట యుక్తమంచు, పెక్కుల్ శాస్త్రముల్ సూక్తుల్ నా
శనకార్యంబగు యుద్ధము న్నిలుపుమంచు శాంతించి వంశాభివృ
ద్ధిని జేకూర్చుట మంగళంబనుచు బ్రార్థింపగా, విలాపంబుగా
విని మండోదరితోడ రావణుడు " దేవీ! నన్ను మా దేవదే
పుని యాజ్ఞాగతినేను, ఘోరసమరంబు న్నిల్పి నేనెట్లుగా
నను నేనే నిలబెట్టుకోదగిన శాంతింబెట్లుగ గోల్పోతి, వ
ద్మినితో భవన్ముఖాలాడవచ్చితివె! శత్రుల్ వెంచుచున్నారు, వెం
చెను కార్యంబులు వింతనైసర్గముగ, నాశ్రేయస్సు నాదృష్టిలో
కనుమేరం గనుపించుచున్న, నదిలక్ష్యంబుంచి నేనెట్లుచుం
టిని యుద్ధంబును మాని సర్వజనదృష్టిన్ నేను జీవించెదా
దునె! పోపో" యని లోనికిం బనిచె; పుత్రశ్రేష్ఠునాముం ద్రి
చన్నపాలుం ద్రిశిరున్, మహోదరు, దురాశాదంభు కుంభున్, నికుంభ
భుని, దేవాంతకునిన్ నరాంతకు రథంబుంగాన పెన్పొందు నం
పనె, మున్మున్నుం దతికాయు నుంచుమనె, యమాపాత్యసంపద హస్తినా
బొనరింపగ సురకిన్నరాదులు భయంబుం బొంది కంపింప, స
న్యాసిసంఘంబులు సంచలింప, గజితంబోఘంబు భీతిల్ల, భీ
మరతాక్షేపణకాహళాదిస్వనములో, సన్నాహశౌర్యా
ర్భ్యసనాదంబులో రథంబులయి సంగ్రామమున్ మెలంచ జేరారా
వణుడు, హా, శ్రీరామ విభీషణుండు గని తత్సైన్యసంభావ్యుడౌ
ఈ వారి వారి నొక్కొక్కరిని, తత్తచ్ఛక్తి సామర్థ్యముల్
గుణముల్ చెప్పుచుం జూపె రామునకు లక్ష్మీనాథుడు హర్షముం దే
లినుకంబొందుచు నల్కెకీశులంతను సుగ్రీవుండు మున్నాత్మజిన్

ఘనశైలాగ్రము శక్తి మీఱ విసరంగా రావణుం డొక్కటన్
దునుమాడెన్ శరసంఘపాతముల, క్రోధోద్ధ్రమూర్ఛ్ఛముంచెన్ గపీ
శుని, నానాకపిసైన్యవర్గముల చిచ్చుల్ జల్లు బాణాల ముం
చెను, జెల్లాచెదరౌచు వానరులు రక్షింపంగ నెవ్వారు రా
మును బ్రార్థించిరి, రాముఁ డాకలకలంబుం గాంచి లక్ష్యంబు ల
క్ష్మణుపైనిల్పి కనీనికాచలనసంజ్ఞామాత్రసంప్రేరణం
బున లంకేశునిపైకి నేగుమని సంబోధించె, తత్సూచనల్
గని యాలక్ష్మణుకన్న ముందుగనె, సంగ్రామస్థలిం జేరుచున్
హనుమంతుం డెదిరించె రావణుని, ఘోరావేశవిద్వేషభీ
షణరోషారుణనేత్రదీధితులు రక్షస్స్వామిపైఁ దోలి యా
తనితో నిట్లని పల్కె "కాముకకళాస్థానాధిపా! తంత్రవి
ద్యను జూపించి పరాంగనాపహరణవ్యాపారకార్యంబు లె
ల్లను సాధించుటకాదు యుద్ధమన! కాలం బొక్కలాగే గదె
వ్వనికిం బాపముపండెనీకు, దురితవ్రాతంబు నీచుట్టము
ట్లైను దుర్వారవికారకాలయములై శీకొన్నచందాన, స 550
ద్రణయజ్ఞంబున నిన్ను వేల్చుటకు శ్రీరామాజ్ఞతో వచ్చితిన్
ఘనదోర్దండము కాలదండమిదె నీ కాయంబుపై కెత్తితిన్
నిను నీవింకను గాచుకొమ్మ"నుచు దండించెన్ మహాముష్టిఘా
తనిపాతంబున, రావణుం డధికసంతాపోజ్జ్వలోద్రేకవి
క్షణపంక్తుల్ వెదజల్లుచున్ సమరభీష్ణాదక్షుఁడై మూర్ఛగూ
ర్చెను సామీరిని ముష్టిఘాతమున, దృష్టిన్నీలుపై కంపి యా
తని మూర్ఛాగతుఁ జేసె నస్త్రమున, నంతన్ లక్ష్మణుం దాకి యా
తని బ్రహ్మాస్త్రముచేత మూర్ఛగొలిపెన్, తత్కార్యముల్ గాంచి రా
మనృపాలుండు భయంకరుండగుచు ధన్వంబొండె చేఁబూనుచున్
హనుమద్వీరరథంబుపై నిలిచి బాణాస్త్రంబు లొక్కుమ్మడిన్
దనుజస్వామిపయిం బడన్ విడిచె, తద్రామోగ్రబాణాగ్నికిన్
క్షణమైన న్నిల్వంగలేక రణ దీక్ష న్మాటికిం బాసి త

క్షణమే లంకను జేరె దైత్యవిభుఁ, డక్షానశ్రీఖాదోషల
క్షణునిం దమ్ముని ఘోరభీకరదురాశాగాఢగర్వాంధకా
రణగాకారుని కుంభకర్ణు నతిరౌద్రాక్షుద్రముద్రాంకితే
క్షణునిన్ శీఘ్రమె మేలుకొల్పి తగ యత్నానంబుఁ జేయంగ నొ
హ్వానివ రంజించుచును బంపె సేవకులఁ ద్రోల్దో నాగు భేరీవ్యసం
గనినాదంబులుసల్పి వాగ్విభవసంభాషింబులచే పెన్పె
ట్టున పట్టించుచు మేలుకొల్ప, నతి డెబ్బ యుద్ధనిద్రాభరం
బున గట్టెప్పల నెత్తి యెత్తకయె సంబుద్ధుండుగానుండి యుం
డనకీడ్ సభఁ జేరఁగా నెడలుచుండెన్ కేళినేగుకొం
డను వీక్షించినరీతి వానరులు భీతిగ్రస్తులై భీతులై
రణకార్యంబులువీడి పర్వెనల పాంచజొచ్చి శ్రీరామచం
ద్రుని సంరక్షకు నాశ్రయించి కతఁ డాహాసంబు వీక్షించి " రా
ఘువంశాయూదికల్పిసోద్రిజనయూథంబా! మహాయంత్రమా! లోగ
ఘనమంతర్గిరిభాగభీషణవితానంగంబా! దురాకారమై
పెనుభూతంబయి కానవచ్చెను! మహావీరుండవో! భీముండవో! యీ
దనుజుం డెవ్వఁడొ పెట్టించు రాముఁడనఁ దత్సందేహముల్ దీర్ప నా
తనితోఁ బల్కె విభీషణుండిటుల " దత్కాయుం బవాయంబుఁ గే
యని శైలాకృతి కుంభకర్ణుఁడనువాఁ, డాలింపు మాయన్న నే
ల్పొలను నాక్షెల్లకు నొక్కనాఁ, డప్పుడు ముల్లోకంబులుం గూడివ
చ్చిన వానిం గెలువంగ లేవు, నిదురం జెందే దినంబిప్పుఁ డా
తని మేల్కొల్పిరి నేఁడు, యుద్ధమున తథ్యం బాతఁడుం జచ్చి తీ
రును, నీబాణముధాటికిన్నిలుచు శత్రుల్ లోకమందుందురా?"
యని భాషించుచునుండ రావణుని మంత్రాలోచనామందిరం
బును జేరంజనె కుంభకర్ణుఁడు, కరంబుల్ మోడ్చి లంకేశు దీ
వనలం బొంది సుఖాసనంబు గొని సర్వంబుం గ్రహించెన్ సభా
జనసంక్షోభ్ గని, యుద్ధవహ్నిఁ బడి నాశం బైన యోధాళికిన్
రణతంత్రజ్ఞుల కగ్రిప్రల్ విడిచె, సంగ్రామంబుఁ గావింప ని

దు నడంచెం గపిసేననెల్ల! పరిపంథుల్ పడ్డపాట్లెల్ల నిం
డిన సంతోషములో, సగర్వమున తండ్రింగాంచి వర్ణింప నే
గె సుతం డాపయిలంక; కాలిని మహాక్లేశంబులం బొందె మూ
ర్ఛను జెందికటిలో మునింగిన కపివ్రాతంబులం దావిభీ
షణుం డెంతో శ్రమజెందుచు న్వెదకి కాంచంజాలె నొక్కింత తె
ల్విని గల్ రెప్పల నెత్తి మేల్కొను మహావీరాంజనాపుత్రుని, వెం
టనె వారిర్వురు కాంగడా వెలుంగుతోడన్ జాంబవద్ధీరు గల్ 650
గొని, తాతండును దెల్విఁబొంది పలుదిక్కుల్ జూచె గాఢాంధకా
రనిశాభాగము మీఱలేదనుచు మూర్ఛంగొన్న సైన్యాళి ర
క్షణసేయం దలపోసి మారుతిని ప్రోత్సాహంబు గావించి "తూ
ర్పున భానుం గనులోన, పచ్చని ఫలంబుల్, కావిపుష్పాలు చ
ల్లని యాకుల్ గల యోషధీలతలలో లావణ్యమొప్పారు పా
వనవిజ్ఞానమహోదయయాద్రికిని బోవంజాలి నీ వాలతల్
గొనిరమ్మా" యని చెప్పి తద్గిరికి దిక్కుం జూపి, మార్గంబుఁ జె
ప్పెను; శ్రీరామపదారవిందములు హృత్పీఠంబునన్నిల్పి రా
మునిసద్ధర్మగుణంబు పంపిన శరంబుంబోలి యాకాశవీ
ధిని భక్తిన్ హనుమంతుఁ డుల్కగతి సందీపించుచుం బోయి చ
ల్లని కాంతుల్ వెదజల్లు నౌషధలతల్ గాంచెన్, గ్రహింపంగ నెం
చ నగం బాగ్రహభావమంది పటురోషద్వేషసంభూతభా
షణపాషాణసమూహముల్ విసరినన్, సామీరి సత్ప్రతిభా
నసిధానుండయి కార్యదీక్షఁ గొని, యన్యం బేమి యోచింప కా
ఘనశైలంబుఁ బెకల్చి యెత్తుచు, భుజస్కంధంబుపై నిల్పి, వ
చ్చిన దారిం జని రామసైన్యములకుం జీవౌషధం బిచ్చి, మూ
ర్ఛను బోఁ ద్రోలుచు, దెల్విఁ గూర్చి, మదిలో రామప్రభుం

గొల్చి, త

ద్ఘనశైలంబును జేర్చె వెంటనె యథాస్థానంబులో, సంత తూ
ర్పున సూర్యుండుదయించె, వానరులు నింపుం బెంపు సొంపార నే

పున లంఘించుచు నాటపాటలను సంపూర్ణప్రమోదంబు రా
మునకుం జూపిరి; పాపపుణ్యముల రూపుందాల్చు లంకాపురం
బును భస్మంబుగ నాఁటి రాత్రి దహనంబుం జేయనూహించి,రా
ముని యాజ్ఞం గొని, కోటిమూక రభసంబుల్ మీఱ నేతన్నిశన్
జెనుచిచ్చుం దగిలించె లంకకును, నాభీలోగ్రదావాగ్నులన్
ఘనసంస్కారము బొందెఁ దత్పురము, దుష్కర్మాకృతుల్
రాక్షసుల్ 675

ఘనశస్త్రంబులు, నాయుధంబులుఁ, దురంగంబుల్, గజంబుల్,నశిం
చె ననంతంబుగ, ద్రవ్యధాన్యములు, భస్మీభూతక్షౌమహేమంబుఁ గూ
లెను నానాగృహగోపురంబులును, గాఢం గోటలుం జేటల,
య్యనలజ్వాలల మండుచుం గొఱవిదయ్యాలై మహావృక్షముల్
కనుపించెన్, వినిపించె రోదనలు; లంకానాథుఁ డున్మత్తుఁడై
తనభావంబునఁ గోపతాపములు చింతల్ హెచ్చ యూపాక్షకం
పనులన్ గుంభనికుంభులన్ దనుజసామ్రాజ్యప్రభల్ నిల్పఁ బం
పెను యుద్ధంబున, కందు వారు దనుజాభీష్టప్రదంబైన భీ
షణసంగ్రామముసల్పి వానరమహాసైన్యంబు కంపించు న
ట్లొనరింపం, గపివీరనాయకులు దీక్షోద్రేకరౌద్రప్రభా
వనిరూఢిన్ వధియించి రారిపుల, తద్వార్తల్ విషాదంబుతో
విని దక్షున్ మకరాక్షు రాక్షసకులాభీష్టప్రసాదాక్షు, ర
క్షణకార్యాచరణైకదక్షు, రణమున్ సల్పఁగ లంకేశుఁ డం
పెను; కాలానలరూక్షవీక్షణమహోపేతాధివీరుం డతం
డెనలేనట్టి రథంబుపై వెడలె నేఁడే కాలుఁ డన్నట్లు, తే
పున తద్వీరుని వెంట సేనలు శరంబుల్ తోమరంబుల్ గదల్
ఘనకుంతంబులు నాదిగాఁగల మహోగ్రక్రూరశస్త్రంబులన్
గొనుచుం గాలునికింకరుల్ వలె రణక్షోణిం బ్రవేశించి రం
దు నభిప్రాభవరాజితుండయి, సమర్థుండై, ప్రచండుండునై
ఘనుఁడై తన్మకరాక్ష రాక్షసుఁడు సంగ్రామంబు గావించి మిం

చిన శక్తిం గపిసేనఁ ద్రోలెఁ బహురాజిం గోలతోఁ ద్రోలు లీ
లను, తదాక్షసుఁ జంప నెవ్వఁడును జాలండంచు శ్రీరాముఁ డే
ఘనకోదండవిముక్తపావకశరాకాశప్రవిధ్వస్త మా
తనిపై కంపి వధించి మించె, సురసంతానంబు హర్షించె, రా
మునిపై పూవులవర్షముల్వడియె, రామున్ ధర్మవీరుఁ మహా700
త్మునిఁ గీర్తించెను మూఁడులోకములు తద్ఘోషల్ మహాకాశవీ
థిని లంకేశుని వీనులంబడగ, నధీరుండు నిశ్చేష్టుఁడై
ఘనదీక్షాపరుఁడై, విషాదములు శోకంబుల్ విసర్జించి నం
దను, దంత్రిజ్ఞుని మేఘనాధుని రణార్థంబంపె నాగేండు దీ
క్షను రక్తాంబరము ల్ధరించి నరయజ్ఞం బొందు మహానంబుగా
నొనరం జేసె స్మశానవహ్నినిడి, యం దుద్భూతమై "కృత్యా"నా
పెనుభూతంబు, కపాలపాత్రియును, నాభీకోగ్రఖడ్గంబుఁ బ
ట్టి నిశాకారవికారరూపము నిశాటీవాటముం జూపి యే
పనిఁ గావించుటకైన సిద్ధపడి దుర్వారంబుగా మేఘనా
ధునితో దివ్యరథంబు నెక్కి నిలిచెన్ దుష్టగ్రహం బట్టులెం
దును గాన్పింపక మేఘమాలికల యందుఁ వ్యోమభాగంబుపై
ఘనుఁడై, మేఘనినాదుఁడై సమరరంగం బందు బాణాల జ
ల్లును వర్షించెను మేఘనాధుఁడు, నిశాలోకంబుగా మారె త
ద్రణరంగంబు, మహాంధకారములు సాంద్రచ్ఛాయలన్నింపె, ది
క్కును తెన్నుం గనలేక వానరులు పెక్కున్ జిక్కులం జిక్కి రా
ముని యందున్ శరణంబుఁ బొందె; రతఁ డేపున్మీర నస్త్రంబు పా
వనదివ్యాంగిరసంబు, మంత్రియుతసద్బాణంబు తత్కృత్యపై
కనుపన్ గృత్యయు మాయహాటఁ బటుమాయాకాశగంగంబు వీ
డినవాఁడై రణభూమివారిలె ఘనదృష్టిం బాసి లంకేశునం
దనుఁ డాపిమ్మట రోషమూర్తియయి రౌద్రజ్వాలతో మండుచున్
దన దోర్దర్పము శౌర్యసాహసబలోత్సాహక్రియల్ సూపి త
ద్రణభూమి న్విడనాడ వానరుల భీతిస్వాంతులం జేసి తో

లెను, వారిం గని నవ్వి క్రొవ్వి రణకేళిం బాసి లంకేశుతో
డన వీరత్వవినోదవిక్రమరణోదంతంబు వర్ణించి చె
ప్పెను గర్వించెను కాని రావణుఁడు నిర్వేదంబుతో మేఘనా 725
ధుని గోసించుచుఁ జూచి యిట్లనియె "యోధుల్ శూరు
లోకఖ్యాతుల్
రణభూమి న్విడనాడి రావలదు, సంగ్రామస్థలిం జొచ్చి మె
చ్చునటుల్ హెచ్చుటో చచ్చుటో తగును, నీశూరత్వ మెందేగె భీ
రుని రీతి న్వెనుకంజ వేయుదువె? పుత్రుం డిట్టివాఁడైనచో
జనకుం డక్కట శీర్ష మెత్తుకొని గాంచంజాలునే లోకులన్"
అని వాపోవఁగ మేఘనాథుఁ డపరాధావేశరోషంబుతో
ననిఁ జొచ్చెం, దన తేరుపై నిలిపె మాయాసీత నగ్రస్థలం
బున, నానాకపు లాంజనేయుఁడు, నిజంబుంగాన కుద్రేకదృ
ష్టిని వీక్షించుచు నుండ ఖడ్గమున ఖండించెం దదాకారమున్
కనులం బాష్పము లొల్క మారుతియు దుఃఖం బాపుకోలేక రా
ముని కా ఘోరవిషాదసంకటనిధంబుం జెప్పి నొప్పించె, మూ
ర్ఛను శ్రీరాముఁడు వ్రాలె నేలపయి సర్వం బంతమైనట్లు ల
క్ష్మణుఁడున్ వానరయోధులున్ గపులు బాష్పంబుల్ రణస్థానమం
దున నొక్కుమ్మడిఁ గార్చి యేడ్చిరి, మహాదుఃఖారవంబుల్ విభీ
షణుఁ డాలించి రయంబునం జని నిరాశాభావనిర్వేదకా
రణముం గన్గొని, రామభద్రునకు మూర్ఛం బాపి యిట్లాడె "సీ
తను ఖండించుట కల్ల కైతవపు సీతం జంపె మీ రిల్లు మూ
ర్ఛను నేలంబడ మిమ్ము జేరిన కపివ్రాతంబు శోకంబులో
మునుగం, దక్షణమే నికుంభిలకడం బూర్ణంబుగా నొక్క నూ
తనయజ్ఞంబును జేయఁబూనుకొనె తద్దైత్యేశపుత్రుండు నా
తని యజ్ఞంబున విఘ్నముల్ సలుపుఁ డంత న్వాఁడు వధ్యుండగున్
జనుఁ డచ్చోటి" కనంగ లక్ష్మణుఁడు యజ్ఞస్థానముం జేరి ఘో
రనినాదంబులు సల్పి కయ్యమునకున్ రమ్మంచు కాల్ద్రవ్వె "మా

రణయజ్ఞంబున యుద్ధగండమున సర్వాంగ శాంతిం జేయు రా
ముని తమ్ముండైన లక్ష్మణుండు సమసింపం జేయగా వచ్చియుం 750
కనని రమ్మా!" యన, మేఘనాథుండును దృష్టికి యజ్ఞకార్యంబు మీఁ
ద నొకింతేనియు నిల్వఁజాలక నిరుత్సాహంబుతో యజ్ఞధ్వం
బను లక్ష్మో విడనాడి రోషమునఁ జాపం బెత్తి బాణంబు లే
పున సంధించి మదించి కొట్టి తరిమెం భూరిప్రతాపంబుతో
దన చేతులంగల కోతిమూఁకలను పంతంబొప్ప నామీఁదటన్
యినుండో పావకుండో యముండో యను సన్దెంతో భయో
ద్భ్రాంతికా
రణుండై లక్ష్మణుపైకి నేగి ధృతిమీఁరం ఘోరనాగాస్త్రమే
సె నతండుం గరుడాస్త్రముం బె నిట్టులన్ సిద్ధాస్త్రులాయిరువురున్
ఘనుఁడెవ్వండని సందియంబువడ నుగ్రక్రూరఘోరాస్త్రముల్
వెనువెంటం బెనుమంటలం గుక్కొని యుర్విం గాల్ప చండాన భీ
షణరోషాగ్నులతోడ సంపుతటి లక్ష్యం బెంచుచున్ మేఘనా
థుని దివ్యాస్త్రముతోడ జంపె సురమైత్రిండో సుమిత్రాసుతుం
డనితో పుత్రుఁడు చచ్చువార్తవిని మూర్ఛాక్రాంతుఁడై ప్రాలె రా
వణుఁ డొక్కుమ్మడి పుత్రశోకమున, నాపై లేచి క్రోధించి సీ
తను ఖండించి వధింప రోషమున జేతం ఖడ్గముం దాల్చునన్
జనుచో, మంత్రి సుపార్శ్వుఁ డడ్డమయి "యీానందంబు
కాగునన్నదా!
తనయుం జంపిన శత్రువుం దునుమరాదా! చేతఁగాకున్న రా
ముని పాదంబులు బట్టరాద! యబలన్ ముగ్ధన్ మహామాతబో
లిన సాధ్వీమణి నన్యకాంతను చలన్ లీనాంగియై యోగసి
ద్ధిను దీపించు పవిత్రరత్నము నవధ్యన్ శౌర్యమా చంప నెం
చిన? ఘోషింపవె మూఁడులోకములు ఛీ! ఛీ! యనుచు
దూషింప రే
మున లంకాపురిలోని సజ్జనులు! మర్యాదంగాంచపై నవ్వరా

ట్లను బొందందగునా ప్రభూ!" యనుచు వేడంగన్ దివోగామియై
చనె నాస్థానము జేరె రావణుఁడు, కార్శ్యంబొందు నెమ్మోముతో
దనతో నిల్చిన మేటి మూలబల మాధారంబుగా నెంచి, త 775
ద్రిణయజ్ఞంబున కంపె నాబలములన్ ధైర్యంబు శౌర్యంబు శ
క్తిని జూపించి రణంబులో జయము సాధింపంగ బోధించె నా
తని యాజ్ఞంగొని భిండివాలములు కుంతంబుల్ కటారుల్ గదల్
ఘనబల్లంబులు ముద్గరంబులు మహాఖడ్గంబులున్ జక్రముల్
ధనువుల్ బాణము లాదిగాగల ప్రసిద్ధక్రూరశస్త్రంబులన్
గొని యుద్ధంబును సల్పి రుగ్రముగ రక్షోవీరు లత్రిఘో
రనినాదంబులతో పిశాచములు పోరన్వచ్చుచుండాన, సీ
సునకీనాశభటుల్ నిశాటులయి సంక్షోభంబుఁ బుట్టించు రీ
తిని, భీభత్సము జేసి వానరుల సాధింపంగ హింసించి చం
పి నిరోధించిరి; హస్తముల్ చరణముల్ పీకల్ తలల్ మొండెముల్
తునియల్గాఁ బడి పీన్గుపెంటలయి శత్రుల్ నేలఁ గూలంగఁ ద
ద్దనుజుల్ వీరవిహారముల్ సలుపుచున్ దర్పంబుఁ గ్రౌర్యంబు మీ
రినవారై యలరార, వానరులు నిర్వేదంబుతో శోకభా
షణులై కంపితదేహులై రణనిరాశాభావులై రామచం
ద్రుని బ్రార్థించుచుఁ జేరి బాష్పములతో రోదించుచుండంగ, భీ
షణదృష్టుల్ నిగుడించి రాఘవుఁడు రక్షశ్శ్రేణిపైఁ దీవ్రమా
ర్గణఘోరాగ్నికణంబుల న్వదలె సంగ్రామస్థలంబందుఁ ద
త్క్షణముల్ రాముని రూపుఁదాల్చుకొని దైత్యవ్రాతముల్ తద్రణం
బున నెం దేగిన నందె రాముఁడు శరంబుం దాల్చుచు న్నిల్చన
ట్లనివార్యంబుగఁదోచె మూలబలదైత్యశ్రేణు లా మార్గణా
గ్నిని నొక్కుమ్మడి మాడి చచ్చి రమరుల్ గీర్తించి శ్రీరాముమీఁ
దను పుష్పంబులుసల్లి రంబరము మీఁదం దేవతల్ దుందుభి
స్వనముల్ సేయుచు నృత్యగీతములతో సంతోషముల్పొందిరి, రా
రణవార్తల్ దనుజాంగనల్వినుచు సర్వం బంతమౌనట్లు శో

కనినాదంబులు సేసి దుర్గతికి లంకానల్లభుం దూగి నిం 800
డిన దుఃఖంబుల భాష్పముల్ విడిచి గుండెల్ బాదుకొంచేగి ప
డిన కేశంబులు నోడ నీడఁబడి తెండిన్నిదిగిలన్మాని నా
శనరూపంబులుదాల్చి రావణుసయిల్ శాపప్రలాపాగ్రిదూ
షణపాషాణములెత్తిరున్న, నవి తీక్ష్ణంబై భరింపంగఁ జా
లనిపై రావణుభావముంగలఁచె, కాలంబంతయుఁ విందగాఁ
గనుసించెఁ రణధీరు రావణునకుఁ జ్ఞానంబో! యజ్ఞానమో
రణమార్గంబునఁ బోవనెంచె నతఁడా ప్రస్థానమార్గంబులో
రణహోమాగ్నుల పాపదోషబలవర్గంబుల్ హుతంబైనచో
దనకార్యంబు ఫలించునంచు దలఁచెఁ, దైత్యాంగనల్ సేయు శో
కనినాదంబుల నూరడించు మిషతో క్షాత్రంబుఁ జూపింపఁగా
ననికిం బోయెను రావణాసురుఁడు, ధైర్యైశ్వర్య మేపారఁగా
దనవెంటన్ ఘనవీరు లుగ్రరణతంత్రజ్ఞుల్ విరూపాక్షయు
ద్ధనయోన్మత్తసుపార్శ్వులు న్వెడలి, రంతఁ శేషసైన్యాళితో
రణమున్ సల్పిరి యంత్రతంత్రముల సంరంభంబు మించన్ రణం
బునఁ బోరాడిరి కాని దైవము బలంబుం జూపె వే రొక్కడి
క్కున, దైత్యేశుమహాంగరక్షకు లసిన్ ఘోరంబుగాఁ జచ్చిరై
నను ధైర్యం బతఁ డేమియున్వదల, కన్యంబేమియోచింత కా
రణభూమిం దన లక్ష్యమంతయును, శ్రీరాముండె యన్నట్లు లా
తనికై యిర్వదినేత్రముల్ పదితలల్ ధైర్యంబుతో నిశ్చలం
బున నల్దిక్కులదిప్పె, రావణుఁడు పెన్భూతంబుగా మారి కా
లునిరూపంబు ధరించి చూచెను, గపుల్ మున్నెన్నడుం జూడఁజా
లనియట్లా దశకంఠుఁ జూచి, దశలీలావేషసౌభాగ్యల
క్షణసంబంధునిగాఁ దలంచి, భయమో, సంబంధమో చిత్తవృ
త్తిని బంధింప వికారరూపవశులై, ధీరత్వముల్ వాయుచున్
రణభూమి న్నలుదిక్కులం జెదరి పారంజొచ్చి రా లీలలన్ 825
గని రాముం డసమానబాణముల లంకానల్లభుం గొట్టె, న

ల్లన దంతావళ మబ్జనాళముల లీలం దుంచు చందాన రా
వణుఁడుం దుంచుచు రామసాస్త్రమున సర్వం బంధకారంబుగా
నొనరించెం బనలుక్ నిశక్ గనెద విూ రెయొ కే క్షణంబందు నం
చును సంభ్రాంతిని భీతి నంది రెదలో చోద్యంబుగా వానరుల్
దనుజుల్, రావణుఁ డాసురాస్త్రమున దుస్తంత్రక్రియంగూర్చి నే
ర్పునఁ దంపక్, బులిమోములున్ గజముఖంబుల్ సూకరాస్యంబులున్
ఫణివక్త్రంబులు సింహపున్వదనముల్ భల్లూకవక్త్రంబులుక్
ఘనభేరుండముఖంబులుక్ శరభవక్త్రంబుల్ శృగాలాస్యముల్
శునకాస్యంబులు, కాకకంకముఖముల్ సూచించు బాణాకృతుల్
రణభూమిం గపులం గలంచె, ఘనుఁడై రామప్రభుం డన్నియున్
దృణముల్ గైవడిఁ ద్రుంచుచుక్ వదలె నాగ్నేయాస్త్రముందుండి భీ
షణ విస్ఫ్రస్రిహతారకానికరభాస్వద్భాను కాలాగ్ను లా
ననము ల్ప్రైన బాణముల్ వెడలె, నంతక్ రావణుం డుగ్రుఁడై
యలో నాచుఁడు వెల్గరీతి మయమాయాశక్తి నిర్మాణ భా
జనమై నిర్గతవాయు వేగమగు నస్త్రంబొండు వేయంగ, భీ
షణ నానాయుధకుంతతోమరగదాశక్తి ప్రభాభిండివా
లనితాంతోగ్రకృపాణముద్గరము లాలంబందు నల్దిక్కులం
దనలజ్వాలలతోడ భీకరములై వ్యాపించె, రాముండు ద
ద్దనుజాస్త్రంబును సంహరించె వగగాంధర్వాస్త్రముం బంపుచుక్
ఘనరౌద్రాస్త్రము రావణుండపుడు దీక్షం బంప నందుండి సూ
ర్యనిభోత్తేజభుజంగసింహశరచక్రంబుల్ మహారావభీ
షణము ల్వెల్వడె, రాజహంస జలజాంచన్నాళముల్ దుంచులీ
లను శ్రీరాముఁడు వానిదుంచె, నపుడాలంకావిభుం డాలమం
దు,నయోల్లాసు విభీషణుంగనుచు,చిందుల్ద్రొక్కుసింగంబురీతి850
తిని లంఘించి మయప్రభాఘటితశక్తిక్ రక్తమాంసార్పితా
శనసంపూజితభీకరోగ్రవిజయాస్త్రంబుం బ్రయోగించె, ల
క్ష్మణుఁ డడ్డంబయి, తద్విభీషణునకుక్ సంతాణమై ఘోరశ

క్తినిపాతాహత ఘాతవక్షుఁడయి పృథ్విం గూలి మూర్ఛిల్లుచున్
తనతమ్ముం డటు నేలఁగూలఁగనె కన్గమ్ముల్ చెమర్పన్ వగం
గొనె రాముం, డతిధీరుడై పిదప వైకుంఠేశుఁడై యెందుఁజూ
చినఁ దానై దనుజేశు నొక్కపరి కార్చిచ్చుల్ వెసం జుట్టుము
ట్టిన చందంబున నగ్నిబాణములఁ గొట్టెన్, జర్జరీభూతుడై
తను వత్యంతము బాధఁ జెందగ రణస్థానంబునున్వీడి భా
ర్యను మందోదరిఁ జేరి స్రుగ్గిడి, నిరాశాభీలచింతావిషా
గ్నిని నిట్టూర్పులఁ జూపులన్ ముఖములన్ నిండారఁ జూపించి రా
ముని యాధిక్యము నెంచి కించఁగొని రాముణ్ లోంగదీయంగ సా
ధన యజ్ఞంబు మదిం దలంచి ఘనుఁడై దైత్యేశుఁ డర్ధాంగికిం
పును జేకూర్పఁగఁబల్కె "నానరుని పెంపుం జంప మాహేశ్వరం
బను యజ్ఞంబునవిఘ్నభాగ్యమున జేయన్ హోమధూమాగ్నులం
దు నవాశ్వంబులతో రథంబు,ధనువుల్,తూణీరముల్, బాణముల్
ఘనసంత్రాణరణాయుధాంగము, లసంఖ్యాకంబులై వెల్వడున్
మనతో రాముఁడు గీముఁడప్పుఁడెదురా! మాకేల సాధ్యుండు కా"
డని తద్యజ్ఞముఁ జేయ సర్వమును నాయత్తంబుగావించి యీ
శుని దివ్యాలయమందు దీక్షఁగొని రక్షోనాథుఁ డున్నట్టి వే
ళను మందోదరి యెన్నియోగతుల నుల్లంబందు యోచించి త
ద్ఘనయజ్ఞంబున విఘ్నముల్ గలుగుచో కార్యంబు లేరీతి మా
దునో, ప్రారంభముఁ జేయకుండఁ తగునేర్పుం జూపి మాన్పింపఁ జా
లనె యంచెంచుచు భర్తకిట్లనియె "కైలాసంబు దోశ్శక్తి నె
త్తిన వీరుండవె! యష్టదిక్పతులు భీతిం గంపమెత్తంగఁ జే 875
సిన శూరుండవె! మూడులోకములలో చిత్తానుసారంబుగా
రణసంచారవిహారముల్ సలుపు ధైర్యస్థైర్యవీర్యుండవై
మునివృత్తిం ధరియించి పౌరుషము సంపూర్ణంబుగాఁ బాయుదే!
మునిరూపంబున వచ్చు రాముఁ గని సంపూర్ణంబుగా మారితే!
మునివా! రామునిబాణభీతిఁగొని యీ మూలంబ్రవేశించు కా

ముని దాసుండవ! యిట్టిభీరుఁడవు భూపుత్రిన్ హరింపంగ నే
ల! నిన్నున్ రాముఁడు చంపకేవిడుచునా!లక్ష్యంబుతోఁ జూడుమా
తని నెవ్వానిగ నెంచినావొ? ఖరునిం దండించు వీరుండు! వా
లిని బాణంబునఁగూల్చుశూరుఁడు! సురాళిన్ సర్వదిక్పాలురన్
మునఁ బం పగవచ్చు ధీరుఁడు! శుభంబుంగోరి శ్రీరాము ప
త్నిని. సీత సతి, నామెధర్మపదసాన్నిధ్యంబునం జేర్పు మ
ర్పణగావిం ము సిద్ధిఁబొంది మునివై వైరాగ్యముంబొందు, మీ
పని కష్టంబు లవంబులేనియెడ, నీవ్యర్థప్రయత్నంబు, లీ
శుని. పజ్ఞం లు, కామ్యకర్మములు నిచ్చోవీడి, యీదంభవున్
మునివృత్తి వ్రడనాడి ఘోరసమరంబుంజేయుమా! తత్ఫలం
బున కేయాసలు మానుమా! రణఫలంబుంగూర్చి బ్రహ్మార్పణం
బనువా! సన్వినుమా! శుభంబుఁగొనుమా! యక్షయ్యంహా
మోక్షమున్

కనుమా! వేదములంబఠించితివి! నీకానేనుబోధించుటల్
మనవంశంబున జచ్చిరందరును, దుర్మానంబుతో మొండికె
త్తిన జీవాత్ములమీవు నేను నిటు పృథ్వినిల్చుటల్ భాగ్యమా!"
యని బోధించిన నీతివాక్యములు మేల్తైంచ, నిష్కామ క
ర్మను వీరోచిత ధర్మయుక్తమును, సర్వజ్ఞానసంపూర్ణుఁడై
యొనరింపం దలపోసి యజ్ఞములు మాయోపాయముల్ వీడి చే
రెను సౌధంబును, నప్పుడచ్చట రణోర్విన్ మూర్ఛఁగొన్నట్టి ల
క్ష్మణు శ్రీరాముఁడు జేరి జాలిఁగొనుచున్ శాంతంబుఁ
గోల్పోయి త 900

మ్ముస్కై భాష్పకణంబులన్విడిచి, వెంపుందూలిపోవంగ. నా
తని నోదార్చి సుషేణుఁడాదిగల వైద్యశ్రేణి, సౌమిత్రినా
డిని దేహంబును శ్వాసనేత్రములు గుండెల్ నాళ్ల నీక్షించి"మూ
ర్ఛను నిద్రించెను, ప్రాణముల్ గలవు. తేజం బంతటన్నిల్చె, వెం
టనె సంజీవినిఁ దెచ్చియిచ్చిన నిరాతంకంబుగాఁ దెల్విఁబొం

దును సందేహము లేద" టంచు బలుకఁగ నోడ్డోన శ్రీరాముఁడా
హనుమంతుం గని "ద్రోణపర్వతముఁ దెమ్మా! తెల్పి నిమ్మా! సుఖం
బున నిందున్నటు లేగిరమ్మా!" యన నింపుం దెంపు పెంపార దా
మునిబాణంబయి వాయువేగగమనంబుం బొంది నక్షత్రవీ
థిని తేజంబున ధూమకేతువువలెం దీపించి, తద్వాయునం
దనుఁ డా రాత్రిరిఁ బోవుచుండఁ, బరమార్థంబెంచెనో, స్వార్థమెం
చెనో, లంకేశుఁడు, పాపబాంధవగణక్షీణంబుగాకున్న చోఁ
దనకున్ మోక్షసుఖంబు రాదనియొ. తద్వర్గంబుచే శత్రునా
శనముం జేయఁ దలంచియో, కఠినదీక్షంబూని యారాత్రి క
త్తిని జేతం గొనియేగి రుద్రునివలెం దీపించి మారీచనం
దను మాయావిని గాలనేమిఁ గని నిద్రఁ లేపి కై
చను సామీరిని మోసగించి యతనిం జంపంగ నేమించి పం
పెను, తత్కార్యముఁ గాలనేమి సలుపం భీతిల్లెఁ దా నింక నా
పనిలోఁ జచ్చుటనిశ్చయంబని మదిం భావించె, పోకున్న రా
వణుఁడే చంపును దప్పదంచుఁ జనె నిర్బంధంబుపై నాతఁ డా
హనుమత్పాంథుఁడు విశ్రమించుటకుఁ బైలై, మేలుగానుండు తా
వున, హింతాలతమాలతాలవటసత్పున్నాగజంబీరచం
దనఖర్జూరలవంగలుంగవిలసన్నారంగమందారస
త్పనసాశోకఫలాశకేసరతరూద్యానపరిశాంతాశ్రమం
బును గల్పించి సమస్తపక్షులరవంబుల్ వేదనాదంబుగా 925
వినిపింపన్ గలహంసపద్మకుముదాభీష్టప్రదంబైన పా
వనకాసారము లక్ష్మిసర్వమొసరింపఁగ హోమధూమాగ్నివా
సన లాకాశపథాన నల్దెసల పూజ్యంబౌచు వ్యాపింప స
న్మునివేషంబును దాల్చి రాక్షసుఁడు చూపుల్ ముక్కుపైనిల్పి మె
ల్లన చేతం జపమాలపూసలొకలీలం ద్రిప్పుచుఁగ సత్తపం
బున, నిష్ఠానియమవ్రతంబులను, సంపూర్ణంబుగాఁ జిక్కవా
డిన దేహంబున భూతిరేఖలు జడల్ శేవల్ ఘటింపం, గళం

బున రుద్రాక్షలు సొంపునింపఁ గపటంబుం గప్పి సర్వంబు వే
రినసత్యంబని శోధించువన్నె వెలసెక; పేర్మిమాశ్రమంబందు నం
దు నిమేషంబునఁ దృష్టిఁదీర్చుకొని తన్మోక్షాదిక్రింబోవన
చ్చునటంచుక హనుమంతుఁడెంచి మునిముచ్చుం జేరి సాష్టాంగదం
డనమస్కారము నాచరించి తనతృష్ణందీర్పఁగాఁజాలుచ
ల్లని నీరంబు లొసంగ వేడుకొనె, నుల్లాసంబుతో నతాని "పా
వని! మ త్పావనతాపసాశ్రమము నెవ్వాఁడుం గనంజాల, రీ
వనఘాత్ముండవు, పావనుండవయి ప్రత్యక్షంబుగాఁ జూచినా
వినవంశాంబుధిసోము రాముకృప; నే నిందుండియే దివ్యదృ
ష్టిని సర్వంబురణంబుఁ జూచితి; నశించెన్ గుంభకర్ణుండు, చ
చ్చెన యోధుండగు మేఘనాథుఁడు, రిపుల్ క్షీణించుచున్నారు. నీ
వనుమానించకు, రావణాసురుఁడు లెక్కా! రాముడే విల్లు దీ
క్షను జేఁబట్టెను! లక్ష్మణుం డిపుడు మూర్ఛంబొందినన్ మృత్యువుం
గనబోవం, డిటువిశ్రమింపుము నిశాకాలంబున న్మార్గమం
దు నపాయంబులు మెండు, ద్రోణగిరియందుంగల్గు సంజీవిక
న్నను మిన్నైన మహౌషధుల్గలవు నానారోగముల్ మాన్పగా
మన దివ్యాశ్రమమందు, వానిఁ గొనిపొమ్మా రేపు, శ్రీరామచం
ద్రునికిమ్మా! మనమెల్ల వానిపనిఁయుందు న్ముందుగా నిల్వవా! 950
నిను, దాహాతురు, మాటలన్నిలిపినానే! అయ్యయో దాహశాం
తిని గావింపఁ గమండలూదకము లేదే చాలినం తేమినా
ధనమోయీ! దరినే కొలంకుగల, దాధారం బదే మాకు చ
ల్లనినీరంబులు ద్రావుమందుఁజని జాలంబేల లే వేగ బో"
మ్మని, మార్గంబును జూప శిష్యులను సాహాయ్యంబుగా నంపె, నా
హనుమంతుం డటకేగి నీటఁ దిగి దాహంబెల్ల తీరంగ గా
ననమాతంగముఁబోలెఁ దోఁచుము లనూనప్రేమతోఁ ద్రావెగక్
క్షణసంసారవికారసాగరదురాశాసారముల్ గ్రోలు జీ
వుని మాయామకరంబుసత్త్వముఁ జలంబున్నీర బంధించిన

ట్టినరీతిన్ హనుమంతుపాదమును బట్టెన్ గ్రాహ మొక్కండు, రా
మునిభక్తుండగు సత్త్వవిత్తుని పదంబుల్ బట్టుటే మోక్షసా
ధనమం చెంచెనో! యేమొ! కాని తగుమాత్రింబైన నాపట్టునే
డనిదై నక్రము నిల్వ నంతటం బ్రచండప్రక్రియం ద్రిప్పికొ
ట్టెను వాలంబున దంతముల్ డులియ, ఖండించె న్మహాముష్టిఘా
తనిపాతంబున దాని నాలుకను దత్సామిరారి; పంక్తాడిసం
తనె తద్గ్రాహము వక్త్రముం దెరచి యాంధ్యత్యంబున న్మ్రింగె, నై
న నతం డా మకరోదరాంతరమహాంధస్థానముం జేరి త్రెం
చె నరంబుల్, విరిచె న్మహాస్థితతి, ద్రుంచెన్ బ్రేవులన్ గర్భకా
ననవిచ్ఛేదముం జేసె దుర్మరణసంతాపంబుతో గ్రాహ మా
ననము న్విప్పినయంత మారుతి మహానందంబుతో వెల్వడెన్
ఘనముష్టిం బడంగొట్టె, చంపె మకరిన్, కర్మంబుగర్వంబు దీ
రిన జీవుండు విముక్తిం జెందుగతి నారీదివ్యసౌభాగ్యరూ
పిణియై మారెను నక్ర మద్భుతముగా, విద్యుల్లతావిగ్రహం
బునన్ బ్లింతయుగాంతిమీర, నవదివ్యాలంకృతుల్ దాల్చి మిం
చినభక్తిన్ హనుమంతుం గొల్చి, వచియించెన్ వాసితో నిట్లు "లిం
దుని యాస్థానములో సతీమణులయందు న్నే స్వరిన్, ధాన్యమా
లిని నాపే, రొకనాడు నేను గిరిసున్ లీలావిహారస్పృహాకే
ళిని మెప్పింప విమానమిచ్చెనతం డే నెన్నం ద్రిలోకంబులం
గనుచున్ విశ్వవిహారముల్ సలుపుచుం, గల్హారపున్నాగపు
ష్పనివాసంబగు నీ జలాశయముం గాంచంజాలి నేనిందు మ
జ్జనభాగ్యంబును బొందుచుండగ, దురాశం జూచి శాండిల్యస
న్మునిచంద్రుండు వికారభావుడయి న న్మోహించి మత్కామనాం
ఛను దీర్పంగ వరించె, గాఢరతివాంఛాబద్ధునిన్ సద్దు వ
ద్దని బోధించితిం గాని తాపసునిమోహావేశముల్ హెచ్చ, శా
పసిశాతాస్త్రుని కోప మాపుటకు నే బద్ధాంగినై "యేకన
క్రను నన్నంటక మారుసుకాత్రు వ్యాలంబులో శాంతింపు మాపై" యని

త్రిను నేవచ్చెద." నంచు బాసలిడ, నాతండొప్పె, నే గంధమా
దనధాత్రీధరమందు జేరితిని, చిత్రింబైన పూఁవేపాల
ల్లిన యుయ్యాలల నూగులాడుచును, హా! కిన్ పాడుచున్ నాఁటికే
యని నే నుండగ, నేనతోఁ విడిచి యుండే కాముకుండై. పరాం
గనలం గాంచ విహారముల్ సలుపు లంకానాథుఁ డున్మత్తుఁడై
నను వీక్షించి బలంబుతో నదిమి, తీక్ష్ణంబైనదుర్వాంఛతోఁ
దనతో నన్ను రమింపఁగోరె; పులివద్దన్మేకనై, యేకవ
స్త్రను నన్నంటకుమంటి. నాపలుకులాశల్ పెంచె "నీవంటివా
రిని మద్యంబులఁదావి మత్తుఁగొనువారిన్ గూడుటే సౌఖ్యమం"
చౌనరక్ వాంఛ లతండు దీర్చుకొనె, నద్యోగర్భముందాల్చి పు
త్రినిఁ గన్నా నతికాయు, నప్పడతనిం దోడ్కొంచు లంకేశుఁ డే
గెను, నే నచ్చట మూఁడురాత్రులు విషాగ్నిం గ్రుంగి యీప్లై జలం
బున స్నానంబొనరించి, శుద్ధనయి, సంప్రాప్తాత్మనై హానిచం
ద్రిని శాండిల్యుని జేర నాతపసి నన్నున్ నా దురాచారము 1000
గుణదుర్దోషములం గ్రహించి, కఠినోక్తుల్ వల్కి నకాత్రికృతిన్
గొన శాపంబిడె, నీజలాశయము నాకుం జూపె వాసంబుగా
దనకోపాగ్నులు రావణాసురునివిూదన్ వ్యాప్తిఁ జెందంగ ని
ల్లని శాపంబిడె" నిన్నుఁ బట్టుకొని కామాయత్తుఁడై గాసిఁజే
విన దుష్టాత్ముఁడు, పుత్రిసోదరసుహృత్సేనాసమేతంబుగా
ననిలో శత్రుచయంబుచేఁ బొలియు నన్యాయోదయుత్పాతకం
బున"నం చాడుచు బోవుచుండఁ గరుణాత్ముండైన మౌనీంద్రుఁ బ్రా
ర్థన గావించుచు "ముక్తిఁజూపఁగదె, నా తప్పేమి లే దిందు, రా
వణుఁడే బల్మిని బట్టి నాతనువు దుర్వ్యాపారపాపాబ్ధిలో
ముని గెన్, వానిబలంబు విశ్వవిదితంబుంగాదె! రక్షింపవే!"
యన "శ్రీరామునికాన్వయాంబుజు నాయాసంబుతో వచ్చు పా
వని నీకిచ్చును మోక్షము"ంచుఁ జనె నా ప్రారబ్ధకర్మంబు తీ
రెను నీ చేత, మహేంద్రుఁ జేసెనను తండ్రీ! నీవు భద్రింబుగా

జనుమా! రావణుఁ డీ ప్రయాణమున నిం జంపగ మారీచునం
దను మాయావిని కాలనేమి ననిపెన్. నవ్యంబుగా నాశ్రమం
బును గల్పించి మునీంద్రుఁడై యతఁడు ని న్మోసంబుఁ గావించె, నే
ను నినుం బట్టి వధింతు నం చిటకు నన్నుం జేర ని న్నంపెఁ, ద
ప్పె నుపాయంబులు నీకు, ద త్కుహకునిన్ వేషాఖ్యు దుర్మార్గు నీ
క్షణమే చంపుము, రామచంద్రుఁడు దయాసాంద్రుండు రక్షించు ని"
న్నని త ద్భామిని ధాన్యమాలిని సనెన్; హర్షంబుతోఁ గాలనే
మిని త ద్వాయుసుతుండు జేరె, నతఁడుం భీతిల్లి లోలోన " చ
చ్చినవాఁడే యిటువచ్చెనా? మకరినిన్ ఛేదించియే వచ్చెనా?
యనుమానం బిఁక నేల మృత్యువయి స న్నంతంబుఁ గావించు నీ"
డని యూహించియు, ధీరుఁడై, కుటిలుఁడై, యానందమందస్మితం
బున నిట్లాడె " సుధారసంబులు, జలంబుల్ ద్రిప్పుచో జాలమా
యెనె? బాధేమియుఁ బొందలేదుకద? నీకీరాత్రియుం దేను నే
ర్చిన సంజీవనమంత్రరాజ ముపదేశింతున్ గుణుండన్ గ్రహిం
తును నీ విచ్చెదు కట్న మేదయిన, సంతోషించి దీవింతు శి
ష్యుని, రమ్మా! సమస్తతంత్రమంత్రముల సిద్ధ్యై గిరిశున్ సంగవ
ల్లిని, నీ విందున గూరుచుండు " మనుచున్ గీలింగంటు గీలించి హె
చ్చిన కోపంబున ముష్టిఘాతముల నిచ్చెన్ మెచ్చి కట్నంబుగా
హనుమంతుండు గురుండు కోరెనని, దండాఘాతదర్వీకరం
బన రోషంబునఁ గత్తి నెత్తి కుటిలుండై సూని లంఘించి పా
వనిఁ గొట్టంగ నతండుదప్పుకొని తీవ్రక్రోధరౌద్రప్రభా
జనితోద్రేకముతో లలాటముపయిన్ శౌర్యంబుపెంపారఁ గొ
ట్టెను పాసీంద్రుని దానితో నతఁడు పస్టం దంత్రమాయాపసం
బును, నానాకృతులందె, మార్చెఁ దనరూపుం, బక్షిగా మారి ము
క్కున గోళ్ళన్ హనుమంతుఁ జీల్చఁదొడఁగెన్ గోపించి సామీరి ప
క్షిని వాలంబునఁ గొట్టి పక్షములనూడ్చెన్ ముష్టితోఁ బట్టి నే
లను గొట్టెన్; దనుజుండు సింహమగుచున్ లంఘించి వీరాంజనే

యుని పై కేఁగి, నితాంతదంతనఖశాతోగ్రాయుధప్రాభవం
బున బాధించుచునుండ, మారుతి మహాముష్టిప్రయోగంబునన్
దునియల్ జేసె శిరంబు పాదములు, జిత్తుల్ మారి యాపైని రూ
పును సుగ్రీవునియట్లు మార్చుకొని సమ్మోదంబుతో నంజనా
తనయుం గాంచి భుజంబుఁ దట్టుచు "సుమిత్రానందనుం డెట్లో తె
ల్వని బొంకెన్ నల కెట్టియోషధులు సంప్రీతాత్ముఁడై యున్న రా
ముని సేవింపగ వేగరమ్మ"నియె, సమ్మోదంబు నాశ్చర్యముం
దినవాఁడై హనుమంతుఁ డెంతయును సందేహంబుతో వానినిం
గని తర్కించి బెరింగి దనుజుం గాఢంబుగా ముష్టిఘా
తనిపాతంబుల నన్నయో గతుల బాధల్ పెట్టి, మాయాకృతుల్
దనుజుం డంతటఁ బాసి పౌరుషముతో దర్పించుచున్నిల్చి, వి
ల్లును బాణంబులుఁ దాల్చి సత్వరణమున్ లోకంబు హర్షింపగా
హనుమంతుండు వధించె నా దనుజు; ద్రోణాద్రిన్ సమీక్షించె,నం
దు నిశా విద్యుత్సమానభాసురలతాస్తోమంబులం గాంచె, వా
నిని దర్శింపంజన మాయమయ్యె నవి. సందేహించెనొక్కింత పా
వని యే రాక్షసమాయయో యనుచు, సర్వం బా మహాపర్వతం
బునకే గోచరమంచు నెంచుచు నగంబుఁ బెల్చి శ్రీరామచం
ద్రుని కార్యావసరంబుఁ దెల్పి తనయందుంగల్గు దివ్యౌషధుల్
తనకీవమ్మంచును వేడె, నాగిరి మహాదర్పంబు లోభంబుఁ బొం
దినదై యోషధులీయకుండె, హనుమద్వీరుండు గోపించి త
ద్ఘనశైలంబును బెల్లగించి పటుబింకంబొప్ప న ద్దానిచు
ట్టను వాలంబును జుట్టి యెత్తి తనచుట్టున్నిల్చు గంధర్వులన్
రణసన్నద్ధుల యుద్ధవీరులను బారందోలుచుఁ జేతికం
దినవారిం బిడికిళ్ళగుద్దుచు మహోద్రేకంబుతోఁ దన్నుచున్
ఘనదంతంబుల గోళ్ళజీల్చుచును, మూకంబట్టుచుఁ మట్టి యొ
క్కనితోనొక్కనిగొట్టుచుం, గగనమార్గంబందు నడ్డంబువ
చ్చినవారిం, గిరిరక్షకాగ్రభటరాజిన్ గొట్టుచుం బోవసా

గెను, వానరాళి దారుణంబగు సటసటన్ ఘీంకారహుంకారభీ
షణరావంబులు మాల్యవంతుఁడు మహాసైన్యంబుగొని సద్దుచున్
“ వినతానందను నెక్కి వారిసధిలో విష్ణుండు నాఁడొక పో
రాసరింపం జలమూని నే ననుపమానోదగ్రబాణంబు వే
సిన నిల్వోపక కాందిశీకుఁడయి పాసెం బోరికిన్ నీతరం
బె నను సంగరభూమిలో గెలువఁ, గానేయుంబునం జాకుమా !
సనరాశింబడవేయు మీ నగము నీ ప్రాణంబు దక్కించుకో ”
మ్మని బోధింపగ నంజనాసుతుఁడు వీరావేశదుర్వారకో 1075
పనుఁడై భీషణుఁడై, ప్రతాపమున సత్వంబెల్లఁ జూపించె, ము
ష్టినిపాతంబుల వాలపాశమున గొట్టెన్ దన్నె బంధించె జం
పెను బాధించెను దైత్యసైన్యముల, దార్ఢ్యమున్ ఖలున్ మాల్యవం
తుని వాలంబున జుట్టె సద్గసమందుం, గిందుకంబట్లు ముం
దునకున్ వెన్కకు గొట్టుచున్ విసరుచున్ దూరంబుగా నెట్టి వా
ర్ధినిముంచంగ రసాతలంబునకు భీతిం జెందుచుం బోయి డా
గె నిగూఢంబుగ మాల్యవంతుఁడపు లక్ష్మణైకశక్తిప్రభగ్న
హనుమంతుండు మహౌషధీసహితదివ్యద్రోణశైలంబుగొ
జను దేవం గగనంబు వెల్గె! రవి భాస్వత్తేజుఁడై పొల్చె తూ
ర్పునగంబందు నటంచు రాముఁ డనుజన్మున్ లక్ష్మణుం గాంచియా
ర్తనినాదంబున బాష్పముల్ విడిచె, సర్వం బంత మైసట్లు తా
నును బాణంబులునాటు సిద్ధపడె భానుం జూచి కోపించుచున్
దనవశంబున కాదియానతఁడు మిథ్యామిత్రుఁడో ? శత్రురం
జనకార్యాచరణప్రభావిభవుఁడో ? సత్యం బెఱుంగంగ నా
తనిపై కత్తెను చాప మాపయిని రౌద్రసూరిరబాణాస్త్రమున్
గొని సంధించుతలంచెన్, సమస్తకపిముఖ్యుల్ జాంబవంతుండు, కా
రణజన్మాంశు విభీషణుండు నతసిం బ్రార్థించి “ చాపంబు నె
త్తిన లోకంబులు లోకబాంధవులు నార్తింబొందుచో, ఘోరనా
శనమార్గంబు బట్టు సర్వమును, విశ్వం బాపయిస్నిల్పునే !

వినుమయ్యా! తొలికోడికూత యదె! నీవే చూడుమా ప్రిక్కచు
క్కను, లెక్కించిన జాముఁరాత్రికల దింకః భానుతేజంబుతో
హనుమంతుండె మహౌషధీలతలతో నాకాశమార్గాన వ
చ్చిన తీరుల్లనవచ్చె, సదుఁచులు హెచ్చెన్ నిశ్చయం బల్లదే
హనుమద్రూపము జూడు" మన్నతటి యోగాకారదివ్యామృత
ప్రణవోల్లాసవిలాసభాసురశరీరం బంతలోఁ జేరవ 1100
చ్చెను ద్రోణాచలపూర్ణకుంభవిలసజ్జీవామృతప్రాభసం
బున గాఁ [illegible] చున్; పరనశంబుంజెంచి, యానందవా
ర్ధి [illegible] నేలిరండుకపుల్, శ్రీరాముఁ డానంద మం
దిన వాఁడై హనుమంతుఁ గౌగిటను బంధించెఁ నుతించెఁ,రణం
బున మూర్ఛాత్ములవోలె మూర్ఛఁగొని పెంపుందక్కయున్నట్టి వా
రిని బోధాత్ములఁ జేయ నౌషధలతాపేమప్రసాదామృతం
బున నేత్రోల్లప్పఁడ నెన్,సుషేణుఁడు గిరిన్ బూజించి ప్రార్థించి యం
దు నవోద్భాసలతావిశల్యకరణిన్ దుగ్ధంబులం దీసి ల
క్ష్మణు నానాకపివీరులన్ విగతమూర్ఛాభావులం జేసె, తె
ల్విసి బొందెంచె లతాలసద్రసుధాలేశప్రయోగంబుచే
వినుతుల్ పొందుచు రాముసాజ్ఞఁగొని సంప్రీతాత్ముఁడై
మారుతయిన్

హనుమద్వీరుఁడు ద్రోణశైలము ననాయాసంబుగాఁ జేర్చె ప్రా
క్తనదివ్యస్థలమందు, మార్గమున దైత్యస్థూలజంఘాదిశ
త్రునికాయంబు లెదుర్పవచ్చినను వీరుండై మహాధీరుఁడై
రణమున్ సల్పి జయించుచున్ రిపులఁ బారందోలి సూర్యోదయ తూ
ర్పునగంబెక్కకమున్నె వచ్చి రఘురాముం జేరె, నామీఁద ల
క్ష్మణసుజ్ఞానవికాసభానుఁడు శుభాశాపూర్ణుఁడై నిల్చిన
ట్లినుఁడుం తూర్పునగంబుపై నిలిచె ; సర్వేశుండు రాముండు ద
మ్మునిఁ నానాశుభలక్ష్మణుల్ విమలదీప్తున్ దివ్యసారూప్యస
ద్గుణసౌందర్యవిభాసితాత్ము, నతిసంతోషంబుతోఁ గాంచి " నా

యనఁ! కర్మానుగామింపకై విపులమాయాకాక్రాంతచైతన్యకా
రణాజన్మింపనైన గాఢంబున పశుపాశబల్యశక్తి ప్రభిధల్
నినునంటన్ నెనువెంట లొంగితివి, భ్రాంతిన్మున్గు సజ్జానవ
ర్తనుఁ డత్వాంతముఁ జెల్వోఁబోయెగతి మూర్ఛన్ మున్గినా వ్యక్తటా
నిను నీతత్వముఁ గాంచి జాలిఁ గొని నా నేత్రాలు కారుణ్యపా
వనబాష్పంబులఁ జిల్కె, నీ విపుడు దివ్యంబౌ ప్రబోధామృతం
బున నేల్కొంటివి, శాంతిరూపమున సంపూర్ణుండవై యొప్పవే!
నినునేల్కొల్పె సుధాప్రయోగవిలసద్విర్వాణపుణ్యుండు పా
వని సత్ప్రేమను సన్నుఁ జేరఁగల సౌభాగ్యైక యోగంబు నీ
కును సిద్ధించె, నహంకృతుల్ సమరయుక్తుల్ తంత్రవిజ్ఞానసా
ధనసంపత్తులు మానుమీపయిని, సత్యజ్ఞానసంపూర్ణసా
ధనసంపత్తిని, దుష్టలోకరణమధ్యన్ లెస్సగాఁ జూపి నూ
తనచైతన్యవికాసభావమున యుద్ధంగాడుమా ! ప్రేమబు
ద్ధిని నీ శత్రువుపైని జూపకుము, నీతిం ధర్మమున్ వీడన
ద్దనిలో ! కామ్యఫలార్థివై రణముఁ జేయన్వద్దు! సత్యార్థివై
రణనిష్కామవిశుద్ధకర్మము లొనర్పంబూనుమా ! నేఁడు గా
వణవిజ్ఞానికి మోక్షమార్గమును జూపన్ యత్నముల్ సల్పెదన్
మన కెన్నండుఁ బరుండు కాడతఁడు, బ్రహ్మాన్ జూచి సాధింప నెం
చినవాఁడై యమనస్కయోగమున, జేసెన్ ఘోరదుస్సాధ్యముల్
జనసంబంధెను దైవదూరుఁడయి, సంసారసంబంధంబులో
దనుజాకారముఁ దాల్చె, దైవమును సందర్శింప దీక్షాప్రయో
గనిధానంబున సల్పె యత్నములు, సాంఖ్యజ్ఞానవిజ్ఞానమెం
చెను, విచ్ఛేదముజేసి ప్రత్యణువుఁ జూచెన్ జీవులం బట్టి చీ
ల్చెను, మించెన్, జనలోకకంటకుఁడనం జీవించె, సర్వేశునిం
గని సాధించుట కెన్నియో గతుల లక్ష్యంబుంచె, తల్లక్ష్యసా
ధనకై దుష్పథగామియై పరులబాధల్ భావమందెంచకుం
డ ననంతంబుగ సల్పె కర్మలను, బైటన్ లోన సర్వేశు నెం

దను గాంచంగల శక్తిలేక పరమాత్మం డాదిశక్తిన్ వసిం
చెనటంచుం దలపోసి కాంతల వరించెన్, శక్తిరూపంబులే
వనితారత్నము లంచు విభ్రమకళావాదంబులో వారలన్ 1150
వినియోగించెను మోక్షకామియయి తృప్తింబొందలే దంతలో
మనసీతం గనె ముక్తి నిట్టులకుఁ గంపంబందె దివ్యాంబయై
తనవాంఛాఫలసిద్ధిఁ గూర్చునని యాధారాశ్రమంబందు శ
క్తిని తంత్రప్రతిభావిశేషమున బంధించెన్ మహామంత్రసా
ధనసంపత్తి నశోకదివ్యవనయంత్రింబందు, కామ్యైకచి
ద్ఘనయోగంబున నామె మూలమున సాక్షాత్కారు సర్వేశునిం
గని సాధింపఁదలంచె, నాతఁ డట కెక్కాలంబునన్ వచ్చునో
యని రాత్రింబవ లామె చింతకును నిద్రాహారముల్ మానుచున్
జనుచు న్వచ్చుచు నుండు మూర్ఖుఁడయి, జిజ్ఞాసైకవిజ్ఞానియై
మనతో నేఁడు రణంబు సల్పి పరధర్మజ్ఞానియై శిక్షబొం
దును, సర్వేశుని జేరు మార్గము లవెన్నో యున్న. వం దిట్టి భీ
షణమార్గంబును ద్రొక్కనొక్కఁడు, లక్ష్యంబెల్ల శీఘ్రంబుగా
క్షణమాత్రంబునఁ బొందవచ్చు నను దీక్షం బూని, సర్వంబు నీ
కనుభూతంబగు నట్లు జెప్పితిని, దివ్యజ్ఞానివై, రావణుం
దనుజుం డంచుఁ దలంప కీ పయిని తత్త్వజ్ఞానితో సల్పు మా
రణకార్యంబుల నంచు రాముఁ డన, దర్పంబెల్లఁ బోనాడి ల
క్ష్మణుఁ డారామకృతప్రబోధములు, బ్రహ్మజ్ఞానసందీప్తుఁడై
విని, విశ్వంబున నన్ని దిక్కులను సద్వైరెకకోదండరా
ముని శాంతాత్ముని సర్వశక్తినిలయున్ మోక్షప్రదాయిం బవి
త్రుని విజ్ఞానవివేకవీక్షణసమర్థుండై విలోకించుచుం
డిన కాలంబున, రావణుండు తద పాండిత్యంబు వహన్మటచే
దనుజాచార్యుని శుక్రునిం గలసి "తంత్రింబో, మహామంత్రమో
రణయంత్రంబును సాగజేయుచు జయప్రాప్తిన్ సమర్థింపఁజా
లు నుపాయంబును జెప్పవే!" యనుచు కేల్మోడ్చెన్, పదాబ్జంబు లం

ఱెను, శీర్షంబును వంచె,సద్వినయదృష్టిం జూచె,నాచార్యుం డా
తనికిం హోమముం జేయు తంత్రములు మంత్రంబుల్ నిరూపించి చె
ప్పెను, నిర్విఘ్నముగా నొనర్పు మని దీవించెం “ మహాహోమవ
హ్నిని ఖడ్గంబు శరంబు, చాపమును, సందీపించు రత్నాంచితం
బును నౌ కుండలయుగ్మ, మంగకవచంబుల్, సద్రథాశ్వంబులున్
జనియించున్ జయమోక్షభాగ్యము లవే సాధించు, యుద్ధార్థివై
జను మేనుండ భయంబుం బొందం దగునే! సర్వంబు సాధింపుమా’
యని బోధింపంగ, రావణుండు వరయజ్ఞారంభసంరంభుండై,
తన పాతాళగుహాగ్నిగర్భమున యత్నం బెల్ల గావించి, యం
దు నొకింతేనియు గాలి పోవుటకు సందుల్ లేక దిగ్బంధనం
బొనరించెం, తనలోని దుష్టగుణసత్వోద్రేక సంతాన మిం
ధనముల్ నాగ శకుంతజంతుఫణిసంతానంబులున్, దుర్విభీ
షణహింసాకరసాధనాయుధమహాస్త్రవ్రాతమున్, జ్ఞాననా
శననానామధురాసవంబులు, సమస్తక్రూరసత్వంబు లిం
ధనముల్ సేయుచు,హోమవహ్ని నిడి, తంత్రజ్ఞాస్యయై వ్రేల్చుచుం
డిన వేళన్ పొగ లంబరస్థలము నిండన్, కాలమేఘంబులో
యన పెంజీకటికాటుకల్ ప్రబలె, దైత్యస్వామి పాపంబు లే
పున విశ్వంబున వ్యాప్తిం బొందినవియేమో యంచు భీతాత్ములై
యనుమానించుచు వానరుల్ “దనుజమాయాకార్యమా? సర్వనా
శనకల్పాంతభయంకరాకృతియొ? యీ చందం బెఱింగించుమా”
యని యెల్గెత్త, విభీషణుండు కపిసైన్యంబెల్ల నోదార్చి “రా
వణపాతాళమహోగ్రయజ్ఞభవముల్ పాపంబులై ధూపముల్
పెనుచీకట్లయి కప్పె నంబరము, నిర్విఘ్నంబుగా యజ్ఞపుం
బని సంపూర్ణముం జేయుచో నతనిం బ్రహ్మాదిమూర్తిత్రయం
బును యుద్ధంబున నిల్వంజాల” రన రాముం డాజ్ఞ లీయంగ, వే
సిన బాణంబుల యట్లు శీఘ్రగతిం జృంభించి లంకాపురం 1200
బున నొక్కుమ్మడిం జొచ్చి వానరులు చూపుల్ దోలి రా దైత్యనా

ఘనిజాడల్ గన, నాతఁ డెవ్వరికి నెందుం గానరాకుంటచే
దనుజస్వామినిఁ జూపఁ బౌరులను బాధల్ వెట్టుచున్ రాక్షసాం
గనులన్ వృద్ధుల బాలురం బొడుచుచున్ ఖండించుచుం జంపుచుం
క్షణకాలంబున సర్వమందిరములం సౌధంబులన్ గూల్చి ప
ట్టణముం బాడొనరించి, రందులకు కంటం బాష్పముల్ గార్చి యొ
క్కనికై పట్టణమెల్లఁ బాడగుట బాగా!" యంచు దైత్యేశుజా
డను జూపంగఁ దలంచి భర్త కది యిష్టంబే యటంచున్ విభీ
షణు నిల్లాలు సురేంద్రజాత్మజునకున్ సంజ్ఞావిధిం జూపె రా
వణుఁ డున్నట్టి రహస్యగహ్వరముఁ; భావం బందు నుప్పొంగి రా
వణు సాధింపఁగ నంగదుండు జని తద్వారంబుఁ గాపాడు వా
రిని సంహారము జేసి గహ్వరము నుద్రేకంబుతోఁ జొచ్చి దీ
క్షను యజ్ఞం బొనరించు రావణుని నుత్సాహంబుతో వాలినం
దనుఁ డీక్షించెను, 'రండు ర'ం డనుచు మిత్రశ్రేణి నెల్లెత్తి పి
ల్చెను "యజ్ఞంబు లొనర్చు తాపసుల హింసించెం హసించెం వధిం
చెను మున్నీతఁడు పాపకర్మము ఫలించెన్ నేఁడు వీఁ డాచరిం
చిన యజ్ఞంబున విఘ్నముల్ సలిపి హింసింపుండు శిక్షింపుఁ డీ
తని" నం చంగదుఁ డాడ వానరుల దైత్యస్వామి భావాచలం
బును భేదించి చలింపఁ జేయు జతనంబుల్ సల్పినం, హోమవ
హ్నిని జల్లార్చు ప్రయత్నముల్ సలిపినన్ నేమంబు దీక్షావ్రతం
బును లంకేశుఁడు వీడనందున జవంబున్ సత్త్వముం జూపి చే
తను మందోదరి జుత్తుఁ బట్టుకొని భర్తం జేరగా నీడ్చి తె
చ్చెను పంతంబున నంగదుండు వడిగా, చింతాభరస్వాంతయై
కనులం బాష్పము లొల్కి యెల్గిడుచు శోకం బెల్ల రూపించి భ
ర్తను మందోదరి కావు కావు మనె, చిత్తస్థైర్యుఁడై మానియై
దనుజేశుండు చలింపకుండుటను ఖేదంబందె నేతత్సతీ
మణి, యుద్రేకముతోడ బల్కె నిటు లున్మాదంబునన్ "వహ్నిలో
మును ముందున్నను వ్రేల్చి నాకు మరణంబుం గూర్చు శక్తింగనుం

గాన యత్నింపుము,మృత్యువుం జరయు లేకుండన్ పరం బిచ్చె నా
జనకుం డక్కట నాకు నీ తనువు నాశంబందుచోఁ జూచనే
గని నే నింక విభీషణాధిపుసతిన్ రాజ్ఞీమణిం గొల్చుచున్
దినముల్ బుత్తునె? సేవఁ జేయుటకు నీ దేవేరి యొగ్గోర్చు! కా
వున నం జంపుము, శత్రువుల్ బలసి నీవు న్నిల్చియున్నప్పుడే
ననుఁ గేశంబులు పట్టి యీడ్చి రిటుపై నా కర్మ మేమౌను? నా
తనయుం డుండిన నిట్లు సేయఁగలరే దర్పించి యెవ్వారలున్!
మునివృత్తిం గొని నావ దేల? క్రతువుల్ పోషించి రక్షించునా
నిను? దోర్దండబలోగ్రపౌరుషరుచుల్ నిండారఁ జూపించి రా
ముని సాధింపఁగ లేనిచో,నతని తూపుల్ మాపు మోక్షంబుఁ జే
కొనుమా! యట్లొనరింప సాహసము నీకున్ లేనిచో, సీత నా
తని పాదంబుల కప్పగించి పరమార్థంబెల్లఁ జేపట్ట నా
తని సేవింపుము! పల్కవా! కనవ! నిద్రా! దీక్షయా! చేరకా
దనలే కక్కట హానమా!" యనుచు శోకావేశదుర్వారభీ
షణరోషాన్వితవాక్యముల్ పలుకఁగా శాంతిన్ విసర్జించి దీ
క్షను సాంతంబుగఁ బాసి రావణుఁడు యజ్ఞం బట్ల విఘ్నంబు జే
సిన దుష్కర్ముని దుర్మదాంగదుని శిక్షింపం గృపాణంబు దూ
సెను, దోశ్శక్తిని జూపి కొట్టి విడిపించెన్ సాధ్వి మందోదరిన్
చనె నంతఃపురిలోని కాసతియు మోక్షంబబ్బిన ట్లుంచి, రా
వణుఁడున్ వానరవీరు లొండొరులు దర్పక్రోధరౌద్రప్రభల్
కనులందున్ ముఖమందుఁ జూపుకొని ఖడ్గంబుల్ గదల్ భల్లముల్
ఘనకుంతంబులు ముద్గరప్రముఖవిఖ్యాతాయుధాభీలసా 1250
ధనముల్ గైకొని యుద్ధమాడి రిపుజేతవ్యాసురుల్ రాక్షసేం
ద్రుని ముందు[1]న్నిలువంగలేక రఘునాథుం జేరి యజ్ఞంబు న
డ్డినతీరెల్లయు జెప్పి, రత్తరి నిశాటీవర్గమధ్యంబు నం
దనుభావ్యం బవమానభారమహిమేచుం బొట్ట శీఘ్రంబు నం
చిన దై మించినశోక దేవియయి కార్చెన్ బాష్పవర్గంబు పా

వనమండోదరి యామె తాపములు బాపన్ తత్క్షణం జేగి రా
వణు డంతఃపురమందుఁ జేరి సతినిం బల్మారు లోడార్చి యు
ల్లన నిట్లాడె "సతీ! విచారమిఁక నేలా! సర్వకార్యంబులున్
మనకుచ్ఛస్థితిఁ గూర్చుచున్నవి, రణోన్మాదప్రమాదంబులం
దు నిమగ్నుండనటంచు నెంచెదొ? మహాంధుం డెన్నఁడుంగాఁడు రా
వణు డంచుం దలపోయు, మీ రణము సర్వం బిప్పుడే పూర్తియౌ!
ఘనకోదండధరుండు రాముఁడు సుధాకారుణ్యసంపూర్ణుఁ డా
తని బాణంబున మోక్షమందుఘనులే ధన్యాత్ము! లింకేల నీ
వనుమానింతువు! నీకు నాకు శుభకల్యాణంబులన్ గూర్చునే?"
యన మండోదరి యిట్లు పల్కెను "రణవ్యాపారమేగోరు వీ
రునితో సీతను వీడుమంట దగునే! ద్రోహంబు భావంబునం
దున లేకుండను సీతఁదెచ్చిన ననుం దోషంబులుం జేరునే!
అనఘా! రాముని మోఘబాణమహిమావ్యాపారతత్వం బెరిం
గినవారిం దలపోసి నీకుగలశక్తిం జూసి, సిద్ధార్థివై
రణమందున్ ఫలముల్ జయాపజయముల్ రవ్వంత నాశింప కే
క్షణమున్ లక్ష్యము నిల్పుచున్ సలుపుమీ సంగ్రామకర్మంబు, నే
నును నీ వెంట మెలంగి నిం గనెద, నన్నుం బెర్మిదీవింపుమా!
చనుమా! సర్వశుభంబు లందుకొనుమా! సాక్షాత్కరున్ శ్రీవరున్
గనుమా!" యంచు వచించె నంత దనుజక్ష్మాభర్త ప్రస్థానభే
రిని మ్రోగింప ననుజ్ఞలిచ్చె, నపు డుద్రేకప్రభారావముల్ 1275
వినువీధిం భయదప్రతిధ్వనులు కల్పించెన్, మహాదేవతా
గణముల్ కిన్నరయక్షకింపురుషులున్, గంధర్వులున్, సిద్ధులున్
మునులున్ వానరులున్ నరుల్ విని భయంబుం జెంది కంపించి రా
దనుజస్వామి గభీరభాషణములే దర్పించి యారీతి మిం
చిన శబ్దంబులొ నెర్చెనా యనుచుఁ గాసింజెంది జీవాత్మ రా
వణదుర్భాషణబాణంబులిడి దైన్యంబున్ వినిందించుచుం
డె నటంచున్ రఘురాముఁ డెంచెను రణోత్సేకస్వల్ప వామగ్రితో

రణకోలాహలసంకులధ్వనుల సంరంభంబులో, మూర్తిఁదా
ల్చిన దుష్టాయుధ దుర్విషాగ్నిగణమో సేనాసమూహంబులో
జని దుర్వారపరాక్రమక్రమరణోత్సాహప్రభావముఁ దై
దను జేయుం డొనరించె యుద్ధ, మది యుద్ధంబో! మహాభూతను
గ్రనిశాటోన్మదతత్వసత్వశలభాకారగప్రభన్ జ్ఞానస
ద్ఘనసంకాశవిలాసదీపికసయిం దర్పించి ముట్టానటో!
ప్రణవానందశుభాక్షరంబు నతిసంరంభంబులో వాగ్వికా
రనికృష్టాక్రమవక్రవర్ణ మసురారావప్రభఁ దట్టుటో?
యని ముల్లోకము లెంచి చూచుతఱి, శస్త్రాస్త్రంబులన్ దుష్టసా
ధనసంపత్తిని రామసైన్యములకున్ దైత్యేశు డర్పించనో
ఘున దుష్టుండగుఖడ్గరోము సటుఘోరాకారకోపాగ్నిప
గ్ణనిశాటోగ్రుని సర్వవృశ్చికవిషప్రాబల్యరోమాంగులన్
ఘనులన్ వానరసేనపై వదలె, సంగ్రామోగ్రరంగస్థలం
బును భీభత్సము వారొనర్ప, నపు డేపుంజూపుచున్ ఖడ్గరో
ముని నాశంబొనరించె మారుతి, శిరంబుల్ మొత్తుచున్ వాలినం
దనుఁ డా వృశ్చికసర్పరోములను ముక్తప్రాణులం జేసె, రా
మనృపాలోత్తముఁ డగ్నివస్త్రసిరుచుల్ మాయించె, నీరీతి నా
రణయజ్ఞంబున దుష్టశత్రులను సర్వంబాహుతిం జేసి, రా 1300
వణుఁ డత్యంతమదాతిరేకమున గర్వస్ఫూర్తితో నిట్లు ప
ల్కెను "నేనంపిన క్షుద్రశక్తికుసుమాళిన్ వీరసంహారభా
వనతో దున్మించి హరించు టేఘనతయా? వైకుంఠుడన్ పెద్దపే
రున వేషంబులు వేయుచుంటి,వది కూరొప్పే!మారొప్పె నేరొప్పె!యుగన్
మును నీ బాణబలంబు జీవుల కిదో మోక్షంబుఁ జేసూర్చెసం
చును ముల్లోకములాడుమాటలు మహాస్తోత్రంబులో! మాయలో
కనుకొందున్నిను నీదుబాణమెదురై గర్వించి నస్మించినన్
క్షణమాత్రంబున నిప్పుడే యిచట నా శక్తిప్రభావంబు? నీ
ఘనకోదండవిముక్తబాణమహిమాకార్యప్రభాసంబా ? రమే

దినిజంబో? మరియేదికల్పితమొ? భ్రాంతింబాయుచుర్ నేర్చితీ
రును లోకంబులు! కాచుకొమ్ము సమకూర్తుం దివ్యశస్త్రాస్త్రసా
ధనపుష్పంబులు! దైవపూజయని మోదంబంది నాకుం జయం
బను మోక్షంబును గూర్తువా! విపులవిశ్వానంతిసామ్రాజ్యముల్
దనుజాకారవికారరాక్షసమహాదైత్యప్రజల్, ప్రేతభూ
తనిశాటోగ్రపిశాచసంఘములు మోదంబంద నేలింతువా!
ఘనుఁడా! నా గతి నీవుమార్చఁగలవా! కర్మంబునిర్మించుసృ
ష్టిని మార్పంగల శక్తి నీకుఁ గలదా! సేవింతునైనన్! వ
ట్టినరాకాసుఁడనైన నిం గొలుచువాఁడేమూర్ఖుఁ డేన్మైన కో
ధన గావించెద! నిన్ను నేఁడు రణయంత్రింబందు తంత్రాంగసా
ధనలన్ గాకలదీర్చి లోకులకు నీ తత్త్వంబుఁ జూపించనా? ”
యని పల్కుఁ విని రాముఁడొక్కపరి దైత్యస్వామినిం జూచి, ల
క్ష్మణుతో నిట్లనె " వింటివా! యితఁడులక్ష్యంబెట్లు గంభీరవా
క్పటిమన్ వ్యక్తముజేసెనో! సమరదీక్ష న్నిల్చియున్నట్టి రా
వణురూపంబును దేజముం గనుము! నాపై దృష్టిసారించి నా
డెంబువుంభేదముఁజేయఁజాలు ఘనయోగాస్త్రంబులం దాల్చెనా ”
డని భాషించుచునుండ నిందుృసిరథం, బశ్వాంచితం, బుగ్రభీ
షణశస్త్రాయుధసాధనాంచితము, భాస్వద్దివ్యతేజంబుతో
తనకై యింద్రుఁడుపంప వచ్చెఁ గడుమోదంబంది శ్రీరాముఁడం
దు నధిష్టించె బ్రతిష్టుఁడౌ గతిని, విద్యున్నిష్ఠతో నంత రా
వణుఁ డమ్ముల్ వెదజల్లి పుష్పములతేవన్ రామపాదాబ్జమం
దనసత్కారములాచరించె. పరతత్త్వంబెంచి శ్రీరామమా
ర్గణదివ్యాక్షత లుత్తమాంగముల నూర్పంబూనె, నామీద నా
'జననాథాగ్రసరుండు దైత్యవరుడున్ సవ్యాపసవ్యంబులన్
బోనుపోంచం దగ విల్లుదాల్చి యెలమిం బుంఖానుపుంఖంబుగా
ఘనమార్గంబును దిక్కులున్ బుడమియున్ గప్పంగనిల్లెసి 'రే'
ఫున తూపుల్ తమనూపులన్నులర సంపూర్ణప్రమాణంబులన్

దనుజుండంతట ధూపదీపవిధిసత్కారంబులం గూర్చెనో
యన బంపెఁ ఘనదైవతాస్త్రమును, దివ్యాకాశభాగంబు మం
డెను ధూమంబులునిండె, నందు గనుపట్టెఁ బుణ్యాపాపంబు లే
కని మేషంబున రామునందలి శుభాకారంబులో శాంతిబొం
దెను; గాంధర్వమహాస్త్రముల్ విసరె నుద్రేకంబుతో రాగరం
జనుఁడై రావణుఁ డాపయిఁ గఱగి నాశంబయ్యె శ్రీరామచం
ద్రునిముందయ్యవి; రాక్షసాస్త్రమును దైత్యుండాపయింబంపుచుఁ
దనయజ్ఞానవికారతామసము వ్యక్తంబౌనటుల్ సేయ, దా
నిని శ్రీరాముడు, వైష్ణవాస్త్రరవికాంతిఁ శాంతిఁబొందించె, రా
వణుఁడంం గుండలినీస్వరూపగుణదివ్యవ్యాళఘోరాస్త్రశ
క్తిని మంత్రించి విషాగ్నికీలలనియోగింపంగ, రాముండు త
త్క్షణ మా వ్యాళవిషాగ్నికీలలడపన్ సద్గారుడాస్త్రంబుతో
డను మంత్రించుచు శాంతిగూర్చె,తను వెంటం జేయ రాముండు రా
వణుమీఁదన్ దహనాస్త్రముఁ బదలె, తాపంబౌట దైత్యుండుదా
నిని వారింపగఁ దారుణాస్త్రమును సంధింపన్ సమీరాస్త్రశ
క్తిని దానిన్విరజిమ్మె రాఘవుడు; ప్రీతిఁ వాగణాసత్యాశ
క్తిని దైత్యేశుఁడుపంప, రాముఁడుగుణశక్తి న్నిరసింపాస్త్రమం
పి నివారించెను; తోడనే దనుజుఁ డాఖీలోగ్రశూలంబు రు
ద్రునినోలెన్ ధరియింప. రామవిభుఁ డింద్రుండిచ్చుశక్తిప్రభఁ
దునిమెఁ రావణుఁడెత్తు శూలమును, దైత్యుండంత నేత్రప్రయో
గనిరూఢాధికసాధనక్రమము సాంఖ్యప్రజ్ఞగావింప కీ
ర్త్యను నిందాస్తుతివాక్శరంబు లిడు ప్రజ్ఞావాదనాసంది రీ
తిని, బాణంబులుపంపె, రావణునిచుం దే దృష్టి సాదించు రా
ముని సద్ధర్మవిముక్తవీక్షణశరంబుల్ గాఢమై తాకఁగా
దనుజేశుండొకకొంత మైమరచె, నంతఁ హాసలీలావిలా
సనరేంద్రుండగు రామనంద్రుఁడు దయాసాంద్రుండు నాగస్వర్గం
బును బల్కించినగీతి సద్రసనుధాపూర్ణాక్షరానందసం

జనితోద్బోధన లాచరించె దనుజస్వామిన్ మహాపన్నగం
బును మంత్రించెను సాధువై మెలఁగ; సద్బోగపరిభాపూర్ణరం
జనుఁడౌ రావణుఁ డగ్నిబీజపదభాషాభూషణాస్త్రోత్రిభీ
షణబాణంబులు రాముపైవిసరి తేజస్ఫూర్తి మైవెల్వ, నా
తని ధీరత్వతితిక్షత్వతత్త్వములు వింతంజూచె విశ్వంబు, నా
తని రాజ్యాలయమాశ్రయించుకొని మోదంబందుచున్ భోగవ
ర్తనులై జీవనభాగ్యముల్ గొను దరిద్రక్షుద్రగృధ్రాదులున్
ఘనభేతాళపిశాచభూతములు, నక్కల్ కుక్కలుం, దిక్కులం
దు నెలుంగెత్తుచు శోకభీకరముగా దుఃఖించె "పోషించి ర
క్షణగావించు మహామహుండు, దనుజక్ష్మాభర్త, మాంసంబు క
ల్లును దుమ్ముల్ సమకూర్చుదాత, యిపు డీ లోకంబులం దాటిపో
వు నికెవ్వండగు దిక్కుమాక" నుచు వాపోవన్ తదారావముల్
విని లంకేశుని మృత్యుసూచన లవే విశ్వంబులో నిండె నం
చును, నానాసురసిద్ధసాధ్యఖచరస్తోమంబులున్ వాసవుల్
మునులున్, తాపసులున్ నరుల్ పరమసమ్మోదపరిభోత్సాహరం
జనులై పొంగిరి, పంచభూతములు పంచత్వంబునొందించు నా
తని రాముండని మించుమోదమున దైత్యస్వామి కాహ్వానపీ
క్షణసత్కారములీయ నెంచె, నిటు లుచ్ఛస్థాయిలో విశ్వము
న్నను లంకేశుఁడు ధైర్యమున్ విడువ కానందంబుతో నిశ్చలం
బున నిల్చెన్, రఘురాముఁ డాతనిశిరంబుల్ వెల్గుటల్ గాంచి నే
ర్పున నాదిత్యపవిత్రదివ్యహృదయంబుం దృష్టిలోనుంచి, త
ద్దనుజస్వామి కికేదిముందుగతియో తర్కించి యోచించి, యా
తనిహస్తంబులు కంఠముల్ దునిమె. వింతల్ గొల్ప దైత్యుండు నూ
తనసంజాతశిరంబులం గరములం దర్పంబుతో నిల్చె, రా
వణుఁ డారీతిని జచ్చిపుట్టుమను జీవత్వంబునం దృష్టి తీ
రనివాఁడై, నిజకర్మలేశము, పునర్జన్మానుసంధానసూ
చనలం జేయుచునుండ, కర్మఫలదోషాన్వితుఁడౌచున్ శిరం

బు నశింపఁగ శిరమొండుదాల్చె, రఘురాముం డేమిసేయంగ నే
రనివాఁడై, తుదకావిభీషణుని తంత్రిజ్ఞానమంత్రాంగముల్
విని, తద్రావణరాజయోగమునకుం బీజంబుగా నాభియం
దు, నవోన్మీలనకుండలాకృతిని విద్యుత్కాంతిఁ బొల్చు పా
వనదివ్యామృతభాండరాజమును సద్బ్రహ్మప్రదత్తంబు మా
ర్గణదావాగ్ని హరించి యోగమునకుం గల్పించె విఘ్నంబు, రా
వణుఁ డద్దానవశక్తిమంతుఁడయి దర్పంబెంచుచుఁ బౌరుషం
బున యుద్ధాగ్ని నిజొచ్చి దివ్యరఘురామున్ యోగవిఘ్నాధికా
రిని నిందించెను వాక్శరంబులు మహోద్రేకంబుతోఁ బంపుచుఁ
ఘనకోదండధరుండు రాఘవుఁడు దిక్చక్రింబులల్లాడ మం 1400
త్రినియుక్తంబుగ బ్రహ్మశక్తియుత మస్త్రంబుం బ్రయోగించి త
త్క్షణమావీరు సుధీరు దైత్యవరు యోగభ్రష్టునిం బాపజీ
వనముక్తాత్మునొనర్చె, నంతఁ బలుదుర్వారప్రతాపుండు సా
ధనసంపన్నుఁడు లోకకంటకుఁడు దైత్యస్వామి కాలంబు జే
సినవార్తల్ విని మూడులోకములు శ్వాసించెన్ స్వతంత్రించి శాం
తినిబొందెన్, ఘనదుందుభిస్వనముల దేవాళి శ్రీరాము నెం
తో నుతించెన్, ఘనపుష్పవర్షములతో స్తోత్రాళితో రామచం
ద్రుని భూషించిరి దేవకాంతలు, దిగీంద్రుల్ దివ్యగంధర్వచా
రణనానాసురసిద్ధసాధ్యగరుడవ్రాతంబులున్, దత్సతీ
మణులున్ స్వేచ్ఛ మెలంగి యుత్సవరసోన్మాదప్రభానందులై,
అనుజుండైన విభీషణుం డసురరాజ్యాధీశుతత్వం బెరిం
గిన ధీమంతుఁడు భ్రాతకై విమలభక్తిన్ రామునిం దోడితె
చ్చిన సద్భక్తుఁడు రామదర్శనముతో సిద్ధార్థుఁడౌనగ్రజుం
డని పేరాశలు పెంచుకొన్న ఘనపుణ్యాత్ముండు ధీరుండు వొ
చ్చినశోకంబును లోనడంచుకొని వీక్షించెన్ మహాశోకపూ
రణబాష్పాంజలిపుష్పమాలలిడె, తద్రక్షేశుని బ్లెంచె " హా!
ఘనుఁడయ్యున్ నిజకర్మసంజనితదుష్టామాన్యాంగముం దాల్చి ఘో

రనిశాటుండయి రాజయోగమునుసామ్రాజ్యాధిపత్యంబు బొం
దెను, సూర్యుండుదయించులోపల మహాదీక్షన్ సహస్రాబ్జకాం
చనపుష్పంబులతోడ నీశ్వరుని పూజల్ సల్పె నిత్యంబు పా
వనమౌ తారకరామనామమను దివ్యజ్ఞానమంత్రోపదే
శనిమిత్తంబు మహేశ్వరుం గురుని నిచ్చల్ శిష్యుడై గొల్చె పారి
క్తనదివ్యస్థితికై విలాసగతి దైత్యశ్రేష్ఠుడైమించు రా
వణుడై యోగమెరింగి భ్రష్టుడయి దుష్పాంగిత్యకార్యాంధుడై
రణవార్తాపరణంబులో నిలువనేరంజాల కుదేరికభీ 1425
షణుడై దేహగృహంబుఁబాయుచు పునర్జన్మప్రియత్నంబుతో
జనె నయ్యో! రణభూమిలో శిథిలకాష్ఠంబై మహాప్రేతమై
దనుజస్వామికళేబరంబు పడె, రుద్రక్షుద్రగృధ్రాదులే
తనచుట్టున్ పరివారులాశ్రితులు బాంధవ్యుల్ సఖుల్ పోష్యులై
కనిపెట్టన్ రణభూమినిల్చె" నని తత్కార్యాంగమీక్షించుచుం
డ నిరాశాధికదుఃఖబాష్పములతోడన్ వచ్చె మందోదర
వనితారత్నము రాక్షసాంగనలు తోడ్రవం జూప నచ్చోటికిన్
ఘనశోకానలతప్తదేహమువడంకన్ భర్త్రుదేహంబుమీ
దను చైతన్యముదక్కివాలె, తనుమాత్రంబెట్లో తెల్వొంది పే
రిన దుఃఖంబున పేరెలుంగిడుచుఁ గార్చెన్ శోకపర్జంబు లా
ర్తసినాదంబులఁ బల్కె నీగతిని "నాథా! యెంతఘోరంబు! నీ
వనిలోనంబడినంతమాత్రమున నీయంతఃపురస్త్రీజనం
బును మమ్మున్ రవి నేడుచూడగలిగెన్ మూర్ఖుండు చాంచల్యబు
ద్ధిని మా పైటలనూడదీసె బలిమిన్ ధీరుండు ధూర్తానిలుం
డనలుం డారనిశోకపహ్నులకు తోడై మమ్ము వేధించె చా
రణగంధర్వులు యక్షకిన్నరులు ధైర్యస్థైర్యులై సేనఁజే
యనివారై మము ధిక్కరించిరి సురల్ హవ్యార్థభాగంబులన్
గొనుచున్నారు భయంబువీడుచును, మాకుం దక్షుఁడెవ్వాఁడు లే
డని మమ్మెగతిఁ జూతురందరు, నికృష్టారంభనిర్భాగ్యజీ

వనమందున్ మముడించి పోవుదువె? విశ్వంబెల్లఁ గంపింపఁజే
సిన నీ యోగము, నీ జితేంద్రియబలాక్షీణప్రభాశక్తియున్
క్షణికంబై యిపుడెందుబోయె నది భగ్నంబై మృషాయోగభ్ర
ష్టుని నిన్నింద్రియముల్ జయించె నె! మహేశుండైన నీచిత్తవృ
త్తి నీ బోషింపగ రామనామమహిమాదివ్యామృతంబిచ్చి ర
క్షణగావించెనె! కర్మలేశములు మోక్షంబబ్బగానిచ్చునే? 1450
నను నీతోఁ గానిపోవుయోగమునకై నన్ నోచలేనైతి! దీ
న, ననాథన్, మృతిలేనిదాన" నని వంతంగుందుచుండన్, విభీ
షణుఁ డోదార్చుచు నన్నకుం దహనసంస్కారంబుఁ గావించె రా
మునియాజ్ఞల్గొని; రాముఁ డావిదప తమ్మున్ లక్ష్మణుం బంపి పా
వనభక్తుండగు తద్విభీషణునకుం బట్టాభిషేకోత్సవం
బును గావించెను లంకకున్ సకలజీవుల్ సంతసింపన్ ప్రతి
జ్ఞను పాలించెను దేవతల్ మునులు సత్సంఘంబులున్ రామచం
ద్రునిఁ గీర్తించిరి దేవదేవుఁడని, భక్తుండైన వీరాంజనే
యుని శ్రీరాముఁడు పంపెసీతకడకున్ యుద్ధంబులోఁ దానుగె
ల్చినతీరంతయు జెప్పిరమ్మనియె, తల్లింజూడఁగాఁబోవు పు
త్రుని రీతిన్ హనుమంతుఁ డెంతయును గంతుల్వేచుచుంబోయి,సీ
తను దర్శించుచు, రామరావణులయుద్ధంబెల్ల వర్ణించి రా
వణుఁ డందీల్గుటయున్, విభీషణుఁడు శోభల్మీర లంకాపురం
బున కాపై విభుఁడౌటయుం దెలుప సమ్మోదించి సీతాసతీ
మణి శ్రీరామునిదర్శనార్థ మతిసంరంభంబుఁ జూపించి, త
క్షణ మాత్మేశునిఁజూచుభాగ్యమున కాశల్బెంచి యర్థించె, పా
వని శ్రీరామునిఁ జేరి సర్వమును సద్భక్తిన్ నివేదించె, సీ
తను సన్మంగళమజ్జనాదికృతులందం జేసి, మాణిక్యభూ
షణమాల్యాంబరదివ్యవేషరచనాసంయుక్తగాఁ జేసి తెం
డని రాముండన దెచ్చి, రాసతి సుఖాశ్రానందభాగ్యంబుఁజెం
దినరీతిన్ నయనాశ్రువుల్ జిలికె సద్వీరాధిపీరున్ మహా

త్ముని వీక్షించుచు, దుర్నియోగగత్రికై మఃఖంబుఁ దాపంబు జెం
దిన చిహ్నంబులుజూపె, రామవిభుపై దివ్యానురాగంబు స
ద్వినయంబుం బ్రకటించిని ల్చె, నపు డావీరాధిపతుండు రా
మనృపాలుం డిటులాడె "క్షత్రియుఁడ! ధర్మంబెంచి, పాలించువా
డను ధర్మంబుధరించినాఁడ! దుఃఖీష్టా! నిన్ను నాధర్మప
త్ని నధర్మంబుగ సంగ్రహించిన మదోద్రేకోగ్రదుర్యోగదు
ష్టని శాటుం బరిమార్చినాఁడఁ దగుస్వేచ్ఛన్ నీకుఁ జేకూర్చితిఁ
మును నే జేసిన సత్ప్రతిజ్ఞ నతిసంపూర్ణంబుగాఁ దీర్చితిఁ
చనుమెందో! నిను సంగ్రహించుటకు నే సన్యాసినే! యోగశ
క్తిని నిన్నే లిత్తి, నంత రావణుఁడు శక్తిన్ నిన్ను సాధించి యు
క్తిని తంత్రంబుల సంగ్రహించుకొని బంధించెంగదే! యీపయిన్
నను జేరందగుదానవో? తగవో? చింతల్ సేయు, మెవ్వానిఁ జే
రిన యుక్తంబని యెంచెదో, యతనినే ప్రేమంబుతోఁ జేరుమా"
యని పల్కఁ సతిసీత లక్ష్మణుని శోకావేశబాష్పాక్షులం
గని యెల్లెత్తుచు "జాతవేదముఖసంస్కారక్రియం జూడుఁడీ
నను! సందేహముదీరు!" నంచుఁ బలుకఁ న్యాయప్రభాదృష్టితో
గని రా పూతచరిత్రనెల్లరు పరీక్షాప్రాభవాగ్నిప్రభన్
జననిం గాంచగ బ్రహ్మరుద్రులు సురల్ సత్సంఘముల్ మానులున్
వినయానందపవిత్రభావములతో విజ్ఞానులైవచ్చి రా
ముని వైకుంఠునిగా తదీయసతినిం బూతాంగనఁ లోకమా
తను సీతన్ వరలక్ష్మిగా గనిరి తత్త్వజ్ఞానులై యోగులై
ప్రణవానందవిలాసదంపతులపై వర్షించి రానందనం
దనసౌందర్యవనప్రసూనచయముల్, తత్త్వార్థరామాయణం
బును సంకీర్తనఁ జేసిరందరును, సంపూర్ణప్రభఁ వెల్గు కాం
తను సీతఁ రఘురామచంద్రుఁడు సతీస్థానంబులోనిల్పి పా
వనకారుణ్యకటాక్షవీక్షణరుచుల్ వర్షించె హర్షంబుతో,
జనసంఘంబులు దేవతల్ మునితతుల్ సంతోషముందంగ రా

వణు దుష్టాత్ము ద్రిలోకకంటకు నశింపంజేయు శ్రీరాముగన్
వినుతుల్ జేసి నరేంద్రుఁ డెంతయును సంప్రీతాత్ముఁడై రామచం
ద్రుని కానందముఁ గూర్ప ఘోరరణమందుల్ శౌర్యముల్ జూపిచ
చ్చిన శ్రీరాముని సేనపై నమృతవృష్టిన్నింపి దీవింపఁజే
సె, నయోధ్యాపురికేగుయత్నములఁగా శ్రీరాముడండుగ వెం
టనె తెప్పించె విభీషణుండు వినయానందంబుతో పుష్పకం
బను యానంబు, నమూల్యనూత్నవరవస్త్రాలంకృతుల్ కాన్కలి
చ్చెను సీతారఘురామలక్ష్మణులకున్, శ్రీకాంతతో పుష్పకం
బును బూజించుచుఁ, దద్విభీషణుఁడు నాప్తుల్ జాంబవంతుండు పా
వని సుగ్రీవుఁడు నంగదుండు మొదలౌ వారెల్లరుంగూడఁ దో
డను రా జానకితో, సహోదరునితోడన్ రామచంద్రుండు దా
న నధిష్ఠించెను, మెచ్చిచూపరులు సన్మానించి వీడ్కొల్ప, వీ
డ్కొని సాగించె విమానయానమును శక్తుండైన యోగీశ్వర
ప్రణవానందుఁడు, వాయుయానగమనాభ్యాసుం, డయోధ్యాపురం
బను క్షేత్రంబును జేరఁబోవుగతి నాయానంబు సాగంగ లీ
లను చిత్రాకృతులన్ బొల్చు, విలసల్లంకాపురీశోభలన్
రణయజ్ఞస్థలకార్యరంగముల, ధైర్యస్థైర్యశౌర్యాంచితుల్,
దనుజుల్ రావణకుంభకర్ణులును, దైత్యస్వామిపుత్రుల్, మహా
రణవీరుల్ మకరాక్షుఁడాదిగలవారల్ పడ్డచోటుల్, గనుం
గొన శ్రీరాముఁడు చూపె సీత, కటు లా కోదండరాముండు దా
రినిఁ గన్పట్టు విచిత్రచిత్రములు పేర్మిన్ జూపె వేర్వేరుగా
"రణమందున్ మము నాగపాశముల నిర్బంధించె నిచ్చోట మే
ఘనినాదుండగు మేఘనాథు, డతనిం గాఢంబుగా, గొట్టి ల
క్ష్మణుఁ డిచ్చోట నెచంపె వార్ధియిదె! దీక్షన్ మమునిగ్రించు పా
వనమా సేతువు గాంచుమియ్యదియె భావంబిచ్చి మమ్మెంచి ప్రా
ర్థనగావించె విభీషణుం డిచట దర్భల్ శయ్యగాఁ గొంచు నే
పనధిన్ మార్గము వేఁడు చోటిదె మహావాలిన్ వధింపంగఁ గొ 1525

లనుసంధించితివిచ్చటే విరహకాలంబందు నీమాల్యవం
తనగంబందె నినుండలంచుకొని సంతాపంబుతోనుంటి చ
క్కనికిష్కింధ యదే కపివ్రజము లీగ్రామంబువారే" యనన్
వినయంబొప్పగ వేడె సీత రఘుసద్వీరున్ వనాటాంగనా
మణులంగాంచెడు వేడ్కదీర్పుమని, రామస్వామి సుగ్రీవునం
ప నతం డాకపికాంతలన్ సుగుణసంపత్త్వాభనోద్దీప్తలం
గొని తారాసతితోడవచ్చె, వినయోక్తుల్ బల్కి దివ్యోల్లసత్
ప్రణవానందవిలాసదంపతుల సీతారాములన్ భక్తిభా
వనతో పూజలొనర్చి వానరసతుల్ ప్రార్థింపగా సీత రం
డనియెన్ వారి నయోధ్యకుం బరమభాగ్యంబందుచందాన నా
వనితల్ పుష్పకమెక్కి రంత నదితోడ్రివంబోవుచుండంగఁ బ
ల్కెను రాముం డిటులెంచిచూపుచు "లతాంగీ! ఋష్యమూకంబునా
ఘనశైలంబదె వానరేశుఁడు లసద్భ్రాతృద్రుడు సుగ్రీవుఁ డా
తనిమైత్రిన్ సమకూర్చె మాకిచటనే ధర్మంబుఁజేబూని సా
ధనబాణంబున నేకఘాతమున చిచ్ఛక్తిన్ విభేదించితిన్
గనుమిచ్చోటనె సప్తతాళములు సత్కల్హారపుల్లాబ్జవా
సనలం గ్రాలుచుఁ దేలియాడు కలహంసశ్రేణితో దివ్యజీ
వనమొప్పారఁగ మెప్పులందునదె పంపాసత్సరం బిచ్చటన్
నినుభావించుచు నీవియోగమునకై నేనెంతయో తాపముం
గనుకాలంబునపండితోత్తముఁడు విఖ్యాతాత్మయోగప్రభా
వనిరూఢుం డతిభక్తితత్పరుఁడు దివ్యజ్ఞాని సద్భావయునం
దనుఁ డానందుఁడు గాంచెమమ్మిచట సత్యజ్ఞానయోగంబుతో
మునివృత్తిం బరిపక్వమందుశబరిన్ పూతాత్మ నిచ్చోటఁ గం
టిని, సద్యోగఫలంబులంచు రుచిగొంటిన్ రేగుపండ్లియ్యఁగా
వనసత్త్వంబుల బట్టిమ్రింగు భయదవ్యాపారసత్త్వున్ కబం 1550
ధుని నిచ్చోటవధించితిన్, దనుజనాథుం డభ్రభాగంబునన్
నినుగొంపోవ జటాయువడ్డెనిచటన్, నిండారురోషంబుతో

రణమున్ సల్పెను నాశికోగ్రనఖవీరత్వంబు లేపార, నా
తని ఖండించుచు నేలఁగూల్చెనకటా! దైత్యేశుఁ డిచ్చోట, నీ
వనమందే ఖరదూషణత్రిశిరదర్పం బేను దూలించి మిం
చినశౌర్యంబున వారిఁ జంపితిని, విచ్ఛేదంబుగావించె ల
క్ష్మణుఁ డిచ్చోటనె ముక్కునుం జెవులు కామక్రోధమాత్సర్యరూ
పిణికిన్ శూర్పణఖాఖ్యరాక్షసికి, సంప్రీతాత్మవై నీవు కో
రినమాయామృగరూపమున్ దనుజు మారీచున్ ఖలున్ నే వధిం
చినదిచ్చోటనె, నీవు పుత్రవతుగాఁ జేఁబట్టి కుంభోదకం
బున దత్తక్రియ బ్రేమనిర్భరగతిం బొల్పొందగా నాఁడు పెం
చినమాతంబులనీడ బాగమృగముల్ సేమంబుతోనుండ నిం
డినలచ్చిందనరాదు పంచవటిఁగంటే? లక్ష్మణుండిచ్చటన్
మనకై కట్టిన పర్ణశాలయదె ని న్మాయాసురుండైన రా
వణుఁ డిం దుండియె మింటిదారిఁగొనిపోవం జాలె శాంతాత్మవై
గనుమా! పుణ్యతపోవనంబులను లోకక్షేమమున్ ముక్తి కాం
తను సాధించు మునీంద్రులాశ్రమములన్ స్థాపించినారందు ముం
దు నదే వెల్గు సుతీక్ష్ణునాశ్రమ మగస్త్యుండుండు నా మీఁదితా
వున నా పై శరభంగువాసమదె దివ్యుండత్రి యోగై వసిం
చును దుర్మార్గు విరాధుఁ జంపితినిటన్ శోభాప్రభల్ సంపుపెం
పున భల్లూకవరాహవానరకుజంబుల్ చిత్రకూటంబుగాఁ
దనరం భాసిలుచిత్రకూటమదె మాతమ్ముండు భక్తుండు స
ద్వినయుండౌ భరతుండు వచ్చి నను ప్రార్థింపంగ నాపాదుకల్
మును నేనిచ్చటనిచ్చియుంటినిగదే భూదేవికిన్ వేణియై
తనరారెన్ యమునాస్రవంతియదె సత్యంబేసుధాసారమై 1575
జనసంతానముఁ బ్రోచుతల్లివలె వాత్సల్యప్రవాహంబుతో
జను గంగానదిరూపుతోనదియె సంసారప్రవాహంబుఁ బో
లునదిం జీవులుదాట నిచ్చటనె సల్పున్ నావతో వృత్తి పా
వనజీవుండు గుహుండు, నాతఁడును సంబంధుల్ నిషాదుల్ వసిం

చునివాసంబదె శృంగిబేరమనుచున్ శోభిల్లు నీపరిక్కనే
గనుమిచ్చో సరయూనదిన్ విమలవిఖ్యాతార్యసద్రాజధా
ని నయోధ్యానగరంబుఁ గాంచుమదె సందీపించె" నంచున్ వచిం
ప నమస్కారముఁ జేసె సీత కపిసద్వ్రాతంబు నైత్యోల్ పురం
బును వీక్షించిరి వింతమూడ్కలిడి సంప్రాజ్ఞున్ భరద్వాజు స
న్మునిచంద్రున్ గన వానియాశ్రమమునం బూతాత్ముఁడై పుష్పకం
బును నిల్పెన్ రఘురాముఁ డామునివరుంబూజించి మోదంబుతో
గొనె నాతండిడుసద్వరంబులను భక్తున్ వాయుపుత్రున్ శుభే
క్షణలంజూచుచు రాముఁడాపిదప నీ చందంబునంబల్కె "నీ
వు నరాకారముఁ దాల్చి మాభరతుతావుంజేరి మాతమ్మునిం
గని మారాకనుదెల్పు మెల్లి శుభసత్కాలంబునన్ రాజధా
నినిఁ జేరంగలమంచు జెప్పు" మనఁగా,నిండారుమోదంబుతో
హనుమంతుండు మనోజవంబున గుహుం డా మీదిమార్గంబుఁజూ
ప నరాకారముఁదాల్చి యేగి భరతున్ వైరాగ్యదివ్యాకృతున్
వినయంబొప్పఁగఁజూచి సర్వమును దెల్పెన్ సచ్చిదానందరూ
పునివృత్తాంతము నాలకించగనె సంపూర్ణపరిమోదంబుతో
హనుమంతుం దనకౌగిటన్గొనియె దివ్యాలంకృతుల్ వస్త్రముల్
ధనరాసుల్ గజముల్ తురంగములు కాంతారత్నముల్ గ్రామముల్
మణులున్ దివ్యసహస్రసంఖ్యనిడి, సమ్మానించెఁ గైకేయినం
దనుఁ డా మీదనయోధ్యకంపె పరమోత్సాహంబుతో చిన్నత
మ్ముని శత్రుఘ్నుని రాఘవాగమన మాప్తుల్ తల్లులున్ మంత్రులున్
విన నాతంజెరిఁగించె తోరణరుచుల్ వెల్గందె సద్వీథుల
ఘనసౌధంబుల దివ్యరామవిభుసత్కల్యాణచిత్రంబులున్
వనవాసాదివిచిత్రలీలలు కళాప్రావీణ్యమేపార పా
వనరామప్రభుమందిరాంగణములన్ భాసిల్లె చిత్రంబులై
జననీవర్గము మంత్రులాదిజనముల్ శత్రుఘ్నుఁడున్ వెంటరా
వినయుండై భరతుండు రాముని మహావీరున్ శుభాకారు ల

క్ష్మణసీతాకపిదైత్యసంఘసహితుఁడై సంపూర్ణు బూజింపఁగా
వినువీథిం దిలకించుచున్నిలిచె సద్వేళన్ విమానంబుకై;
వనితల్ వీథుల నూడ్చి నిర్మలములౌ పన్నీరులంజల్లి రా
మునిచారిత్రము రంగవల్లులను సంపూర్ణంబుగా దిద్ది రిం
పున నాహ్వానమొసంగ పూర్ణకలశంబుల్ పుష్పమాల్ హారతుల్
గొని సిద్ధంబుగఁజారువీక్షణపుపంక్తుల్ రామసందర్శనం
బునకై తోలుచు నిల్చియుండి, రవు డింపుంగొల్వు నోంకారపుం
ధ్వనితో పుష్పక మధ్యభాగమున దివ్యంబై గరుత్మంతు రూ
పున దీపించుచు వ్రాలెనేలపయి, రామున్ సద్ఘనశ్యాము ప్రే
మను జూచెన్ భరతుండు మ్రొక్కె పరమాత్మన్ జేసు జీవాత్మయో
యన శ్రీరాముని కౌగిటన్మనిగె బ్రహ్మానందముంజెందె పా
వనుఁడై సీతకు మ్రొక్కి లక్ష్మణు పరిష్వంగంబునం దేల్చి త
క్కినవారిం దగురీతి సాదరవచోక్తిన్ మందహాసంబులన్
గనె వేర్వేరుగ నంత భక్తివిలసద్గాఢానురాగంబుతో
వినయానందవిలాసభావరుచితో వేర్వేరుగా రామల
క్ష్మణులన్ సీతను జేరి మొక్కలిడి పూజల్ సల్పె శత్రుఘ్నుఁడా
తనివారల్ గని చెంతనే వత్సలత నంతన్ రామచంద్రుండు మా
తను కౌశల్యను వృక్షహీనలత నాస్థన్ బుత్రునే నాఁడు గ
న్గానుటోయంచు విచారవీక్షణపుపంక్తుల్ దోలుచున్నిల్చు జీ1625
విని నత్యంతకృశాంగినిం గనుచు వేవేగన్ సుఖాశ్లేషదీ
వనలం బొంది తదంకపీఠముపయిన్ బాల్యస్వభావానువ
ర్తనుఁడై కూర్చొని సర్వముస్మరచి యుత్సాహప్రభోల్లాసుఁడై
జననీదివ్యపవిత్రనేత్రసుఖబాష్పవ్రాతసుస్నాతుఁడై
చిననాఁ డాడినయాటపాటలు శుభశ్రీమోదసౌఖ్యంబులున్
మనమందుం దలపోసె నచ్చటనె ప్రేమల్ జిల్కు కైకేయినిం
గని హస్తంబులుమోడ్చి యిట్లనియె లోకంబందు నిన్నెంచి మె
చ్చనివారుందురె! రామరావణమహాసంగ్రామకార్యంబు నీ

ఘనమంత్రింబున సంభవించెను జగత్కల్యాణభాగ్యంబు నీ
ప్రణయోచ్చాసనరమూలకారణమునంబ్రాప్తించె త్రైలోక్యర
క్షణకార్యంబె మనంబునందలచి తత్సంబంధమేతేనట్టుల్
వనవాసస్థితి మాకు గూర్చితివినిశ్చంధించి యేదో మిషన్
నను నీ భావనిగూఢవర్తనముల న్నేడందరూహించరే!
ననుధన్యాత్ముని జేసినావు జననీ! నాలోననున్నట్టి శ
క్తిని లోకంబెరుగంగ జేసితివి సందీపించు రామాయణం
బున నీ దివ్యవిచిత్రపాత్ర నతిసొంపుల్ మీరఁ జిత్రించి మా
యినవంశంబునఁ బేరు దెచ్చితివికాదే! యంచు సద్భక్తితో
బ్రణమిల్లెన్ దనతమ్ము నంతట సుమిత్రామాతకుంజేర్చి "ఓ
జననీ! సత్క్రియలాచరించు నెడ నుత్సాహంబుతో కార్యసా
ధనుఁడై యుండుటకీవునాకొసగు సత్యజ్ఞానసంపూర్ణ ల
క్ష్మణు సేవాపరు వన్నెగించతిసదే! మాసేవకై మమ్ములన్
క్షణమైనన్విడనాడకిన్నిదినముల్ సంపూర్ణదీక్షావ్రతం
బున నాహారము నిద్ర మాని నిలిచెన్ మున్నెవ్వ రీ రీతిఁజే
సినజీవుల్ గలరే! దురాత్ములనుగూల్చెన్ సూర్యవంశప్రతి
ష్ఠనుబెంచెన్ స్థిరయోగసిద్ధుఁడయి విజ్ఞానాత్ముఁడై మించె నీ
తనిగన్నందున వీరమాతవయి మాతా! ఖ్యాతినార్జించినా"
వనిసంతోషవిలాసభక్తిరుచితో నాయమ్మకున్ సల్పెన
ద్వినతుల్ పిమ్మట ముప్పురత్తలకు సంప్రీతాత్మయై సీత మొ్రి
క్కెను వారామెను జేరదీసి యనురక్తిం గౌగిటం జేర్చి రా
వనితారత్నపవిత్రశీలబలమే వైరిన్ వధింపంగఁజా
లినదై రాముని యందు శక్తియయి నిల్చెం గూల్చె దుర్మార్గ రా
వణునంచుం గణుతించి రా పిదప దివ్యజ్ఞానదృష్టిన్ వశి
ష్ఠుని యోగప్రతిభావిలాసు నతిపూజ్యుం గాంచి వారంద రా
తని పాదాబ్జములంటి పూజలిడి రా తండందరిన్ సామ్యదృ
ష్టిని వీక్షించి శుభంబులందుడని యాశీర్వాదముల్ జేసె ది

వ్యనవీనాద్భుతయానరాజమును రమ్యాకాశమార్గంబులన్
ఘనతేజంబున వాయువేగమున నేగంజాలుతంత్రాంగసా
ధనమున్ పుష్పకనామయంత్రమును సీతారాము లాపైని పూ
జనుగావించి తలంచినంత తమయాజ్ఞల్ బొందరమ్మంచు దా
నినివీడ్కొల్పి కుబేరుఁజేరెనది సందీసించుసద్భక్తితో
వినయుండై భరతుండు రామునకు పృథ్వీభారమర్పించనెం
చినవాఁడై శిరమందుదాల్చికొని తెచ్చెన్ రామునత్పాదుకల్
తనచేతన్ రఘురాముపాదములచెంత న్నిల్పి పూజించి యి
ట్లనె "నీ పాదుకలందె భారమిడి రాజ్యంబున్ విధానంబుతో
ననఘా! నేఁబరికించినాఁడ, భవదీయాజ్ఞానుసారంబుగా
దినభాగంబున రాజ్యకార్యములు నీతిందప్ప కే సల్పుచున్
విషయంబొప్పగ నీదుపాదుకలకున్ విజ్ఞప్తి గావింపకుం
డ నిశ న్నిద్దురజెందు టే నెఱుఁగ పంటల్ పాడియున్ భాగ్యముల్
ధనరాశుల్ నయధర్మముల్ పెరుగుచుండానన్ ప్రజాభీష్టపా
లనమున్సల్పితి నే కృతార్థుఁడ నికేలా జాల మో దేవ! త1675
క్షణమే చేకొనుమయ్య నీ విపులరాజ్యంబంతయున్ భర్తవై
ప్రణయానందవిలాసలీలలలరన్ పట్టాభిషిక్తుండవై
నను నీ దాసునిగాఁగ నేలుకొనుమా నా భారమున్మాన్పుమా"
యని ప్రార్థించుచు పాదుకల్ తొడిగె రామాంఘ్రిద్వయంబందు రా
ముని పూర్ణానుమతిన్ బ్రసాదకజనంబుల్ మంత్రులున్ సోదరుల్
జననీవర్గములున్ పురోహితులు స్వచ్ఛందప్రజాసేవకుల్
మునులున్ దాపసులున్ ప్రయత్నములు సమ్మోదంబుతో సల్పి రా
తనికింబట్టముగట్టనందరొకటై తద్యత్నముల్ పూర్తిగా
నొనరింపన్ సుముహూర్తకాలమున ధీరోదాత్తు డానందపా
వనరూపుం డవతారపూరుషుఁడు దుర్వారప్రతాపుండు స
జ్జనపాలుం డగు రామచంద్రుఁ డతిదీక్షంబూని సీతాసతీ
మణితో దివ్యజలాభిషిక్తుఁడయి రమ్యంబైనవస్త్రంబులున్

మణిహారంబులు కాంచనాభరణముల్ మైపూతలున్ మాలలున్
ఘనతేజంబలరార దాల్చి తనప్రక్కన్ సోదరుల్ ధీయుతై
తనరారన్ పరివారముం గపులు దైత్యశ్రేణులున్ సేవకుల్
జనసంఘంబులు వెంటరా గగనరాజ్యంబెల్ల పాలింపఁ బూ
ర్వనగాకారవిశాలవిశ్రుతపవిత్రప్రాజ్యసింహాసనం
బును జేరన్ రథమెక్కి భానుఁ డభిరాముండౌచు నేతెంచురీ
తిని రాముండు రథంబుపై నగరవీథిన్ సత్యసౌందర్యస
ద్గుణసారంబుల వెల్గుచున్ వెడలె సాధుల్ మునిచంద్రుల్ తపో
ధనులున్ విప్రవరుల్ పురోహితులు విద్వత్సంఘముల్ వేదమం
త్రనియుక్తంబుగ, నాగమక్రమమహారాజోచితాహ్వానదీ
వనలన్ సల్పగ రామచంద్రుఁడు సభాభాగ్యప్రపంచంబుఁ జొ
చ్చెను పూజ్యుండయి సన్మహార్హమున నాశీర్వాదముల్ బొంది స
ద్ఘనరత్నాంచితసింహపీఠమును సీతాదేవితోఁ జేరి దా 1700
ననధిష్ఠించెను సత్యధర్మములె సన్మాణిక్యధర్మంబులై
ప్రణవోంకారవికారదివ్యమకుటప్రాశస్త్యముంబొంది రా
మునిశీర్షంబునలంకరించె, పరమాత్ముండైన శ్రీరామచం
ద్రునిపై పూవులవర్షముల్ గురిసె నింద్రుండాదిదిక్పాలు రా
తనికిన్ గానుకలు భూషణంబులును వస్త్రంబుల్ సమర్పించి, రా
క్షణమందున్ రఘురాముఁ డింపలర భాస్వత్తేజులైనట్టి బ్రా
హ్మణసత్పాత్రల కాశదీరనొసగెన్ మత్తేభముల్ గుఱ్ఱముల్
మణిహాలంబులు నగ్రహారములు గోమాతల్ సువర్ణంబులున్
మన మానందముఁ జెంద నొక్కపరి ప్రేమల్ జిల్కునేత్రంబులన్
గనె రాముండు సభాజనంబులను కానుకల్ వెట్టె నందున్న స
జ్జనవిజ్ఞానుల కగ్రవానరులకున్ సన్మార్గసంచారస
ద్దనుజశ్రేణికి జాంబవంతున కమాత్యశ్రేణి కామోదత
క్కినవారిం గని యుక్తమాగతి నొసంగెన్ కానుకలా పిమ్మటన్
దనయర్ధాంగిని శక్తిభాసురను సత్యజ్ఞానతేజోల్లసత్

ప్రణయానందవిలాసహాసరుచిఁ జో భాసిల్లు సీతాసతిన్
గని ముక్తాఫలహారమున్ శశికళాకాంతిప్రసారంబుఁ గా
న్కనొసంగెన్ గరమందుదాల్చి యనురాగంబొప్ప శ్రీరాముని౦
గని సత్పుత్రినిబోలు వాయుసుతువంకంజూచె భూపుత్రి, త
ద్వనితాసూచితహావభావములచందంబు న్విలోకించినం
త నసుజ్ఞాకరుణాకటాక్షముల సీతంజూచె రాముండు త
త్క్షణమే సీత విశుద్ధసారమగు ముక్తాహారమున్ వాయునం
దను కంఠాననలంకరించె, పరమాత్మన్ శక్తిన్ గాంచఁజా
లిన యోగీంద్రుఁడు వాయునందనుఁడు వెల్గెన్ తారకానర్ఘస
ద్గుణహారాంచితుఁడైనచంద్రుగతి తత్కాల్ జిల్కుచున్ భక్తిభా
వనుఁడై పిమ్మట కంఠహారమును కావ్యంబున్ విమర్శింపనెం 1725
చినవాఁడై మెడనుండి తీసి రుచిచూచెన్ రామనామామృతం
బను తియ్యందన మందు లేదనుచు నాహారంబుపై నాశవీ
డెను సూత్రంబులుద్రించి ముత్యములఁ పట్టెన్ ముక్కునంబెట్టె వా
సనలంజూచెను రామనామసుమభాస్వద్గంధ మందెందు లే
దని ముక్తాఫలకాంక్షమానుకొనె రామానందుఁడై రామపా
వననామాక్షరదీధితుల్, వెలయ దివ్యంబైనముత్యాలపై
తనగోళ్లన్ రచియించెఁ, గూర్చుటకు నాధారంబుగా సత్యసా
ధనమాత్రంబగు రామనామవరసూత్రంబున్ బ్రయోగించి నూ
తనహారంబును గూర్చి రామునిప్రసాదంబంచు దాల్చంగ చి
ద్ఘనరామాక్షరపుష్పసౌరభరుచుల్ గ్రమ్మె సభామందిరం
బున నల్దిక్కుల నంతఁ దద్రుచులచొప్పుల్ గాంచి సీతాసతీ
మణి రామప్రభునాజ్ఞఁ గైకొని మహామాయాప్రభాశక్తి రూ
పిణియై మానసశుద్ధికారకము నాభీలోగ్రసంసారకా
రణబీజప్రతిభావిదారకము సర్వజ్ఞానసారంబు పా
వనసత్తారకనామయోగ మొసఁగెన్ వాత్సల్యమేపార నా
తని కాపై పరమాత్మదివ్యకరుణాతత్వస్వరూపస్వభా

వనిదానంబగు సాంఖ్యయోగమొసఁగెఁ, వైరాగ్యమొప్పార నా
తని కాపై సమనస్కయోగమొసఁగెన్, ధన్యాత్ముఁడౌ వాయునం
దనుఁ డారీతిని రాజయోగవరవిద్యాబోధితుండౌచు మిం
చినవాఁడై సకలార్థసాధకచిరంజీవత్వముంబొందె రా
ముని యాశీర్వచనప్రభావమున, రాముం డంత సామ్రాజ్యపా
లనకార్యంబులు దీక్షతోసలిపి కల్యాణప్రదుండౌచు నొ
ప్పెను, లోకంబున రామరాజ్యమునకున్ వే రెద్దియుఁ సాటిలే
దని నానాదిశలందు శాశ్వతములై వ్యాపించె కీర్తిప్రభల్;
జనవర్గంబులు, దేవసంఘములు,గోసంతానముల్ తాపసుల్ 1750
మునులున్ స్థావరజంగమంబులు జగంబుల్ రామరాజ్యంబులో
ధనధాన్యంబులు సౌమ్యసంపదలు విద్యాబుద్ధులుఁ ధర్మవ
ర్తులముల్ శాంతిశుభంబులుల్ గనుచు మోదంబందుచుండంగ నూ
తనచైతన్యవసంతకాలవిలసత్ సౌందర్యశోభాప్రభల్
జనియింపన్ పరతత్త్వభవ్యరుచు లాశాపూర్ణభావంబులై
తనరారన్ పరిపూర్ణయోగమహిమాధాముండు బ్రహ్మర్షి పా
వనధర్మప్రతిభావిశిష్టగురుదీపంబౌ వశిష్ఠుండు త
జ్జనపాలాగ్రణి సల్పు పాలనముతో సంతుష్టుఁడై రామచం
ద్రుని సందర్శనభాగ్యముల్ గొని శుభోక్తుల్ పల్కె నీ రీతి "ధా
రణిలో నింతకుపూర్వమెందరో మహారాజాధిరాజుల్ స్వతం
త్రనియంతల్ మఱి కార్యసంఘములు సామ్రాజ్యాధిపత్యంబులఁ
గొని పాలించిరి వారిపాలనగతుల్ క్షోభాగ్నులంబెంచి స
జ్జనసంఘంబుల హింసఁబెట్టె సుఖరాజ్యంబన్న దీ నాఁటికిన్
గనినా, మెంతయుఁ దృప్తిఁబొందితిమి లోకజ్ఞాని పద్మాంశసం
జనితుం డీశ్వరభక్తితత్పరుఁడు రాజశ్రేష్ఠుఁడై రాజ్యపా
లనముంజేసిన రామరాజ్యశుభకల్యాణంబులంగూర్చుఁడే;
జనముల్ రాజకులంబులూడ్చుచును స్వేచ్ఛంజూప స్వార్థస్వతం
త్రనియంత్రత్వమొ పక్షపాతిజనకార్యప్రీతిమో రాజ్యమే

లును, స్వార్థత్వమొ పక్షపాతమునో చెల్లుఁగా రాజ్యకార్యంబున
ల్పినదర్పాధములందు దుఃఖములు దుర్భిక్షంబులున్ లంచముల్
పెనుభూతంబులటుల్ సెలంగి జనులం బీడించి బాధించ గా
జనసంఘంబులలోన విప్లవపుబీజవ్రాతముల్ మొల్కలె
త్తును రాజ్యంబున రక్తపాతములు విద్రోహంబులుఁగా సంభవిం
చును నాశంబగుశాంతి సౌఖ్యములు నీచుల్ పెద్దలై రాజ్యశా
సనముల్ సేతురు పెద్దలందరును నీచస్థానమందుందు రో 1775
యనఘా! పాలకులెల్ల దిద్దుకొనున ట్లాదర్శసామ్రాజ్యపా
లనధర్మంబులు జూపినావు కలకాలం బిట్లు రాజ్యంబు లే
లినవారుండిన రామరాజ్యరుచు లీ లీలం బ్రకాశింపవే!
జనులందుం గులవర్ణజాతిమతసంస్కారాదిభేదంబు లు
న్నను పాటింపరువారు విద్యలోకచందానం గ్రహింపంగఁజా
లినవారై కులవృత్తివిద్యలటుపై లీలావిలాసంబులం
గనువారై పటుకర్మయోగజనితజ్ఞానప్రభావంబుతో
మనరాజ్యంబున జీనయాత్రలను ధర్మప్రక్రియః సల్పరే!
జనముల్ సంఘపుకట్టుబాటులను స్వేచ్ఛల్ కల్గి సన్మానులై
మనుచున్నారు స్వధర్మవృత్తులను సామ్రాజ్యంబువర్గిల్లఁ రీ
తిని, నానాపరధర్మవృత్తులను నుద్రేకించువారున్నచో
జనులందుం గలహంబులుప్పతిలు నా చందానఁ బోకుండ వా
రిని మోక్షార్థులఁజేయుచున్న దదిరా శ్రీరామరాజ్యంబు నా
కను లీ భాగ్యముఁగాంచి సంతసిలి సత్కల్యాణవైకుంఠమూ
ర్తిని నీలోఁబరికింపఁజాలినవి తండ్రీ! లోకముల్ నీవె ర
క్షణగావింపఁగఁజాలుదక్షుఁడవు స్వర్గంబయ్యె భూలోక మో
యినవంశోద్భవ! నీ పురోహితుఁడనై యీరాజన్యుతో మోక్షపా
వనభాగ్యంబును గంటి నాతపము పక్వంబాయె సర్వంబు నా
కనుభూతంబగుచుండె దేవుఁడవు నీవై రాజ్యమేలంగ నీ
ఘనరాజ్యంబున సర్వజీవులను సౌఖ్యంబందుచున్ సాధుజీ

వనముల్ సల్పునుగాత భూజనము దివ్యజ్ఞానమై కర్మపా
వనసద్వేదయశాంతిభద్రతలతో వర్ధిల్లుఁగాతన్ మహా
మునిగోబ్రాహ్మణసంతతుల్ సుఖములన్ మోదించెడుంగాత. స
ద్ఘనసంతానము సత్యసారరుచులన్ కాలంబుఁబాటించి యే
పున దివ్యామృతహర్షవర్షములు సింపుఁగాత భూదేవిపై 1800

ఇది

శ్రీ హరిహర పరబ్రహ్మానందకరుణాకటాక్షవీక్షణ
సద్యోగసంవర్ధిత సత్కవిత్వరచనాధురీణ
నానావిధ కావ్యనాటక కల్పనాప్రవీణ
శ్రీమత్కాశ్యపగోత్రసముద్ధరణ
శ్రీమదప్పమాంబా సోమనాథ పుత్రవరేణ్య
శ్రీమదాత్మానందకవి బిరుదాంకధారణ
శ్రీమదుపాక వంశవర్ధన నారాయణ
ప్రణీతంబగు మాలికా రామాయణ
యుద్ధకాండము సర్వము
సంపూర్ణము
ఓం తత్సత్

బాలకాండము

పేజి	చరణము	తప్పు	ఒప్పు
1	5	మిహిర	తిమిర
6	137	ప్రయోనము	ప్రయోజనము
7	150	ఁగేకి	సూక్తి

అయోధ్యాకాండము

పేజి	చరణము	తప్పు	ఒప్పు
17	6	ఆహా!	అక్కా!
20	13	రతా	లతా
21	14	మూఢాత్మక	మూఢాత్మిక
24	9	శిఖు	శిబు
32	15	బాతురీ	చాతురీ
33	20	రాజు	రాజె
34	13	పార్థించి	ప్రార్థించి
35	2	రామంబందు	ధామంబందు
35	8	దోషమాన్యుండ	దోషశూన్యుండ
36	22	మూసంబున	మూలంబున
36	26	సాసుర్ధ్యంబిఁక	సామర్ధ్యంబిఁక
37	13	సీతాన్వితుఁ	దేవీయుతుఁ
37	24	శిశిస్పృగ్శన్	శిశిరస్పర్శన్
38	22	దృష్ణమా	దుష్టమా
38	24	పితరులా	పితృజనుల్
40	4	తండ్రి	తండ్రిఁ

అరణ్యకాండము

పేజి	చరణము	తప్పు	ఒప్పు
43	7	సేయ	ఁజెప్ప
50	9	గైరికాధాతువుల్	గైరికాద్యంబులఁ
52	10	త్రిశిర	దితిజ

అరణ్యకాండము

పేజి	చరణము	తప్పు	ఒప్పు
53	21	యింకొక్కటిం	ఏఁకసేఁసింకొక్కటిం
54	16	దోడుపాటొసఁగునా	దోడొసంగుమనియా
57	4	జంకిపచ్చితినినా	భీతిగ్గాననుచున్
58	28	సుగుణానీకుండు	సుగుణాన్వితుండు
59	10	కీకా	ఘోరా

60వ పేజీ అధోరేఖ దిగువఁగల 'టర్లని' యనుపదముగమనింపఁజనదు

పేజి	చరణము	తప్పు	ఒప్పు
61	13	ప్రేంఖణ	ప్రేంకణ

కిష్కింధాకాండము

పేజి	చరణము	తప్పు	ఒప్పు
64	24	గాంచుడతఁడు	గాంచనతండు
66	74	భస్మముసేతును	భస్మమొనర్తును
68	116	బారివి	బారితి
72	234	మనఃసరసీరుహాళియై	మనస్సరసీరుహాళియై

సుందరకాండము

పేజి	చరణము	తప్పు	ఒప్పు
82	24	దశంఠగృహీతను	విలసద్గుణపూతను
83	42	భయకృత్పరితోనటనో	భయదద్భుతకృన్నటనో
86	119	జూంఘికుండు	జాంఘికుండు
86	129	క్రీతీరము	కీతీరున
86	141	పసియింపనటున్న	పసియింపనటన్న
87	145	అర్హ్మమానో'	అర్హ్మహానో?
87	168	యింక	యిఁక
88	177	కన్నుఁల	కన్నుల
89	212	యఱుంగుద	గమించెద
89	223	చొప్పుగాలిచి	చొప్పునఁగాలిచి

యుద్ధకాండము

పేజి	చరణము	తప్పు	ఒప్పు
92	9	వారాధిని	వారాన్నిధి
92	21	విశ్రాంతింగొనన్నిల్చి, రావణసన్నాహవిశేష వార్తలను	విశ్రమంబునొందంగ, రావణుఁడా వేళఁ బదియువార్తలను
92	23	లంకాపతి	యెంతేనియు
97	139	మాయోధ్య	మాయయోధ్య
98	168	అవధ్యస్థానసంరక్షితుండన	అవధ్యవ్యక్తిఁగా నెంచుమీసవ
115	633	యుద్ధాయుక్తులై	యుద్ధాభ్యుక్తులై
149	1526	నీమాల్యవంతసగంబందునినుందలంచుకొని	నీమాల్యవద్ఘనగోత్రింబుననే నినుందలచి

